తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
24-8-2017 గురువారం సంపుటి :23 సంచిక : 204 పేజీలు :12 వెల : 5.00



వచ్చే 4లోగా మోడీ పరివార్ విస్తరణ!

రైలు ప్రమాదాలకు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాకు సిద్ధపడిన సురేష్ ప్రభు

'రోడ్డు'పై నుంచి రైలెక్కనున్న గడ్కరీ?

కేబినెట్‌లోకి మరికొన్ని కొత్త ముఖాలు!

న్యూఢిల్లీ, అగస్టు 23: కేంద్ర మంత్రిమండలిని విస్తరించే క్రమంలో ప్రధాని మోడీ వరుస పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 4న జరగనున్న మంత్రి వర్గ విస్తరణలో ప్రధాని కేంద్ర మంత్రి మండలిలోకి ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన బిజెపి జాతీయ అధ్యక్షుడు ≫2



సురేష్ ప్రభు | నితిన్ గడ్కరీ



8 లక్షలకు పెరిగిన ఒబిసి సీలింగ్

వర్గీకరణకూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్

ఉపకులాలపై కమిషన్: కేంద్ర ఆర్థిక మంత్రి జైట్లీ

న్యూఢిల్లీ, అగస్టు 23: ఇతర వెనుక వెనుక బడిన వర్గాల (ఒబిసి) క్రిమీలేయర్ పరిమితిని 6 లక్షల రూపాయల నుంచి 8 లక్షల రూపాయలకు పెంచుతున్నట్లు కేంద్ర కేబినెట్ ప్రకటించింది. బుధవారం సమావేశమైన కేంద్ర మంత్రి మండలి ఒబిసిలపై పలు కీలక నిర్ణయాలను తీసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలను కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ మీడియాకు వివరిస్తూ, ఇకపై ఒబిసి కుటుంబాలలో ఏడాదికి ఎనిమిది లక్షల రూపాయలు ఆదాయం ఉన్నవారు అనేక విధాలైన రిజర్వేషన్ ప్రయోజనాలను కూడా పొందుతారని చెప్పారాయన. మరోవైపు దేశంలో ఇతర వెనుక బడిన వర్గాలను (ఒబిసి) ఉపవర్గీకరణ చేయాలనినిర్ణయించింది. ఈ విషయమై పూర్తి స్థాయిలో పరిశీలించేందుకు రాజ్యాంగంలోని 340 ప్రకారం కమిషన్‌ని ఏర్పాటు చేయాలని ≫2

సెప్టెంబరు 15 నుంచి 'భూ' ప్రక్షాళన



బుధవారం ప్రగతిభవన్‌లో నిర్వహించిన సమీక్షలో సిం కెసిఆర్

డిసెంబర్ నెలాఖరు దాకా గ్రామం యూనిట్‌గా ప్రక్షాళన

సిఎం, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల పర్యవేక్షణ

1 నుంచి 9 వరకు రైతు సంఘాల సమన్వయ సమితులు ఏర్పాటు

10 నుంచి 15వ తేదీ వరకు మండల స్థాయిలో సదస్సులు

సమగ్ర భూ సర్వే కార్యాచరణపై కెసిఆర్ ఉన్నత స్థాయి సమీక్ష

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు23: భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా తెలంగాణలో భూ రికార్డులను ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆదేశించారు. భూమి రికార్డుల నిర్వహణ, రిజిస్ట్రేషన్ విధానం అత్యంత పారదర్శకంగా, సరళంగా ఉండాలని సూచించారు. భూ రికార్డుల ప్రక్షాళన, రిజిస్ట్రేషన్ల విధానంలో మార్పులు, భూ రికార్డుల నిర్వహణ, సమగ్ర భూ సర్వే నిర్వహణ తదితర అంశాలపై ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. భూరికార్డుల ప్రక్షాళనకు అవలంభించాల్సిన పద్ధతులపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావు నేతృత్వంలో ఏర్పడిన కమిటీ చేసిన అధ్యయనంపై చర్చ జరిగింది. భూ రికార్డులు సక్రమంగా, సమగ్రంగా ఉంటేనే రైతులకు పెట్టుబడి పథకం విజయవంతం అవుతుందని సిఎం చెప్పారు. రికార్డుల ప్రక్షాళన, రైతు సంఘాల ఏర్పాటు,రైతు సదస్సుల నిర్వహణ తేదీలను ఖరారు చేశారు. సెప్టెంబర్ 1 నుంచి 9 వరకు గ్రామ రైతు సంఘాల సమన్వయ సమితిలు ఏర్పాటు అవుతాయి, గ్రామంలో వ్యవసాయ భూమి కలిగిన రైతులందరూ సభ్యులుగా ఉంటారు 11 మందితో సమ్వయ సమితులు ఏర్పాటు అవుతాయి. సెప్టెంబర్ 10 నుంచి 15 వరకు రైతు సమన్వయ సమితిల సదస్సుల మండల స్థాయిలో నిర్వహిస్తారు. సెప్టెంబర్ 15 నుంచి డిసెంబర్ నెలాఖరు వరకు రెవెన్యూ గ్రామం యూనిట్‌గా భూరికార్డుల ప్రక్షాళన జరుగుతుంది. సెప్టెంబర్ 15న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఒక్కో రెవెన్యూ గ్రామాన్ని ఒక యూనిట్‌గా పరిగణిస్తారు. రాష్ట్రం మొత్తాన్ని 1100 యూనిట్లుగా నిర్ణయించారు.3,600 బృందాలను ఎంపిక చేస్తారు. రెవెన్యూ అధికారి, వ్యవసాయాధికారి,గ్రామ రైతు సభలు నిర్వహించి,రైతులందరి సహకారం,అంగీకారంతో భూ రికార్డులను సరిచేస్తారు. ఒక్కో బృందం ఒక్కో గ్రామంలో నెల రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తుంది. ఇలా ఒక్కో బృందం మూడు నెలల్లో మూడు గ్రామాల్లో రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం నిర్వహిస్తుంది. ముఖ్యమంత్రి కెసిఆర్‌తో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా ఒక్కో యూనిట్‌కు బాధ్యత తీసుకుని భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారు. ఎలాంటి వివాదాలు లేని భూములు దాదాపు 85 నుంచి 95శాతం వరకు ఉంటాయని అంచనా. వివాదాలు లేని భూములకు సంబంధించి రికార్డులన్నింటినీ ముందుగా ప్రక్షాళన చేస్తారు. పేరు మార్పిడీలు, క్రయ విక్రయాలు జరిగిన వివరాలన్నీ తీసుకుంటారు. రికార్డులకు తుది రూపం ఇస్తారు. ఆ రికార్డులను ఆన్‌లైన్‌లో ఉంచుతారు. రెండో దశలో వివాదాస్పద భూములకు సంబంధించిన పరిష్కార మార్గాలు చూస్తారు. కోర్టు వివాదాలుంటే, కోర్టు తీర్పులననుసరించి యాజమాన్య హక్కులను నిర్ణయిస్తారు. డిసెంబర్ నెలాఖరు నాటికి రికార్డులన్నీ సరిచేసి ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారు. దీని ఆధారంగానే రైతులకు పెట్టుబడి పథకం ≫2

పట్టణ పేదల అభివృద్ధికి పలు చర్యలు

త్వరలో మరిన్ని కార్యక్రమాలు: మంత్రి కెటిఆర్

హైదరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త: పట్టణ ప్రాంతాలలో మహిళల పాత్రను మరింత పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని పురపాలక శాఖ మంత్రి కె.తారక రామారావు తెలిపారు. బుధవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఉద్యోగులో మంత్రి సమావేశం అయ్యారు. మెప్మా సంస్థ కింద పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్లు, కమ్యునిటీ ఆఫీసర్ల సమస్యలపై మంత్రి వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెప్మాసంస్థ నుంచి ఎలాంటి సహకారాలు అవసరమో తెలిపాలని కోరారు. మెప్మా కింద పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్లు, ప్రధానంగా మహిళ సోదరీ మణుల సహకారంతో తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా పట్టణాల్లో అమలు చేస్తుందని మంత్రి తెలిపారు. మహిళల సేవలను మరింతగా ఉపయోగించుకునేందుకు త్వరలోనే మరిన్ని కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. రాష్ట్రంలోని పట్టణాల్లో నివసిస్తున్న పేదల అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన పలు కార్యక్రమాలపైన, వారికి అందాల్సిన సహాయ సహకారాలపై మంత్రి ≫2



శశికళకు చుక్కెదురు

రివ్యూ పిటిషన్ తిరస్కరించిన 'సుప్రీం'

న్యూఢిల్లీ, అగస్టు 23: అవినీతి, అక్రమాస్తుల వ్యవహారంపై తనకు జైలు శిక్ష విధిస్తూ, ఇచ్చిన తీర్పును పునర్స్పమీక్షించాలంటూ అన్నాడిఎంకె తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శశికళ చేసుకున్న వినతిని సుప్రీం కోర్టు తిరస్కరించింది. బుధవారం జస్టిస్ ఎస్.ఎ. బాబ్డా, జస్టిస్ అమితావారాయ్‌ల నేతృత్వంలోని ధర్మాసనం శశికళ పిటీషన్‌పై విచారణ జరిపింది. గతంలో అన్ని కోణాలలోనూ సమీక్షించి, విచారణ జరిపిన తదుపరే సుప్రీం కోర్టు ఆదాయానికి మించి ఆస్తుల కేసులో శశికళను దోషిగా నిర్ధారించి, నాలుగేళ్ల జైలు శిక్ష విధించిందని, ఈ తీర్పులో ఏలాంటి దోషం కనిపించనుందున తిరిగి సమీక్షించాల్సిన అవసరమేముందని ధర్మాసనం శశికళను నిలదీసింది. అంతకు మందు శశికళ తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ, శశికళ ఎలాంటి ప్రభుత్వ పదవులు నిర్వహించడంలేదని, ఆస్తులు కష్టార్జితమని, అక్రమార్జన పేరుతో ఆమెకు, ఆమె బంధువులు ఇళవరసి, విఎన్ సుధాకరన్‌లకు విధించిన శిక్షలు రద్దు చేయాలని కోరారు. ఈ ≫2



నంద్యాలలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద బుధవారం బారులు తీరిన ఓటర్లు

నంద్యాలలో పోటెత్తిన ఓట్లు

ఉప ఎన్నిక ప్రశాంతం

80%పైగా పోలింగ్.. 28న ఫలితం

జగన్‌పై కేసులో జాప్యంలేదు: ఎన్నికల ప్రధానాధికారి బన్వర్‌లాల్

హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త: స్వల్ప ఘటనలు మినహా నంద్యాల ఉప ఎన్నిక ప్రశాంతంగా ముగిసిందని ఎన్నికల సంఘం ప్రధానాధికారి భన్వర్‌లాల్ తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సాయంత్రం 5 గంటల వరకు 77.66 శాతం పోలింగ్ నమోదైందని, 6 గంటలకు ఓటింగ్ ముగిసిన తరువాత కూడా క్యూలైన్లలో ఓటర్లు బారులు తీరి ఉన్నారనీ, దీనిని పరిశీలిస్తే మొత్తంగా 82 శాతం చేరుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబుపై వైఎస్సార్సీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై చర్యల విషయంలో ఎలాంటి జాప్యం జరగలేదని స్పష్టం చేశారు. నంద్యాల ఉప ఎన్నికల సరళిపై ఆయన బుధవారం సచివాలయంలో మీడియా ప్రతినిధులకు వివరాలు వెల్లడించారు. నంద్యాల నియోజకవర్గవ్యాప్తంగా భారీ స్థాయిలో పోలింగ్ నమోదైందనీ, సాయంత్రం ఆరు గంటలకు క్యూలైన్లలో ఉన్న వారిని కూడా ఓటింగ్‌కు అనుమతించినట్లు చెప్పారు. నంద్యాలలో 2014లో 71 శాతం, 2008లో 76 శాతం పోలింగ్ నమోదు కాగా, గడచిన రెండు దశాబ్దాల కాలంలో ఇది రికార్డు పోలింగ్ అని తెలిపారు. ఓటింగ్ గడువు ముగిసే 6 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న ఓటర్లు ఎన్ని గంటల వరకైనా ఓటు వేసేందుకు అనుమతించినట్లు చెప్పారు. మొత్తం 225 పోలింగ్ స్టేషన్లకు గాను కేవలం 23 కంట్రోలింగ్ యూనిట్లు, 14 వోటర్ వెరిఫికేషన్ మిషన్లలో ఇబ్బందులు తలెత్తగా వెంటనే వాటిని సవరించినట్లు చెప్పారు. నంద్యాల ఉప ఎన్నికలకు సంబంధించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామనీ, భద్రతా చర్యలలో ≫2

ప్రజా చర్చలో చిచ్చు

కాళేశ్వరం ప్రాజెక్టుపై పెద్దపెల్లి సభలో భిన్నాభిప్రాయాలు

నిర్వాసితుల గగ్గోలు

లాఠీచార్జి జరిపిన పోలీసులు

మాజీ మంత్రి శ్రీధర్‌బాబు అరెస్టు



బుధవారం పెద్దపెల్లిలో ఆందోళనకారులపై లాఠీచార్జి చేస్తున్న పోలీసులు

ప్రభాతవార్త ప్రతినిధి-కరీంనగర్: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై పర్యావరణ ప్రజాఅభిప్రాయ సేకరణ కార్యక్రమం కాస్తా రసాబాసగా మారింది. బుధవారం రాఘవాపూర్ సమీపంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. నిర్వాసితులు గగ్గోలు పెట్టడంతో పోలీసులు అదుపులోకి తెచ్చేందుకు లాఠీచార్జి జరిపారు. మాజీ మంత్రి శ్రీధర్‌బాబు సభాప్రాంగణం ముందు ఆందోళన చేపట్టడంతో అయనను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మద్దతుదారులను లాఠీలకు పనిచెప్పి దారిలోకి తెచ్చారు. ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. పలుచోట్ల కాంగ్రెస్ శ్రేణులు కెసిఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కాగా టిఆర్‌ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు నిర్వాసితులకు మెరుగైన సహాయం అందించాలని త్వరితగతిన ప్రాజెక్టులు పూర్తిచేయాలని కమిటీకి పలుసూచనలు చేసారు. లిఖితపూర్వక అభ్యర్థనలు సైతం అందచేసారు. 23మంది టిఆర్‌ఎస్ నాయకులు ఒకరు సిపిఐ మరొకరు నిర్వాసితుల సంఘం తరపున స్పష్టమైన అభిప్రాయాలను వివరించారు. 82 మందికి మాట్లాడే అవకాశం కల్పించినప్పటికి పలువురు సద్వినియోగం చేసుకోలేక పోయారు. ఈ సందర్భంగా ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడించిన అభిప్రాయలు యదాతథంగా ఇస్తున్నాం.. జిల్లాలో నిర్మిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టుపై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సానుకూలంగా జరిగిందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ యస్.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ప్రజల అభిప్రాయాలు తెలుసుకోవడానికి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరిగిందన్నారు. సుందిళ్ల బ్యారేజీ పనులలో భాగంగా 1326 మీ.ల పొడవు మరియు 68 మెంట్స్‌తో బ్యారేజ్ నిర్మిస్తున్నామని బ్యారేజికి ఇరువైపులా గైడ్ బండ్స్ నిర్మిస్తున్నామని దీనికి సంబంధించి ≫2



మెడికల్ సీట్ల కేటాయింపుల్లో తీవ్ర జాప్యం

ఎపి చకచక... టిఎస్‌లో నత్తనడక!

అయోమయంలో అభ్యర్థులు

హైదరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ అభ్యర్థులను తల్లి దండ్రులను,అ భ్యర్థులను తీవ్ర అయోమయానికి గురిచేస్తోంది. ఆగస్టులో ప్రవేశాల ప్రక్రియ పూర్తయి..సెప్టెంబర్ 1 నుంచి పూర్తి స్థాయి తరగతులు ప్రారంభం కావాలి. పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో మూడో విడత ప్రవేశాలు ముగిసి..రెండు రోజులైనా..తెలంగాణలో ఇప్పటికీ ఈ దశ పూర్తి కాలేదు. రెండోవిడత ప్రవేశాల తుది గడువు ఈనెల 19వ తేదీనేముగియగా..ఇప్పటి వరకు మూడో విడత కౌన్సిలింగ్ గురించి కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇప్పటి ≫2



బుధవారం రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో భేటీ అయిన రాష్ట్ర అఖిలపక్ష నేతలు ఉత్తమ్‌కుమార్‌రడ్డి, ఎల్.రమణ, కోదండరామ్, చాడ, రాజా తదితరులు. నేరెళ్ల ఉదంతంలో న్యాయం జరపాలని రాష్ట్రపతిని కోరిన నేతలు.

పట్టణ పేదల అభివృద్ధికి పలు చర్యలు

వివిధ పట్టణాల నుంచి వచ్చిన రిసోర్స్ పర్సన్లను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కెసిఆర్ కిట్లు, హరితహారం, బహిరంగ మలమూత్ర విసర్జన రహితంగా పట్టణాలను ప్రకటించే కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు జరుగుతున్న తీరుపై రిసోర్స్ పర్సన్ల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు పురపాలికలు చేపట్టిన తడి-పొడి చెత్త కార్యక్రమాన్ని అమలు చేయడంలో, అక్కడి పట్టణ ప్రజలను చైతన్యవంతం చేయడంలో మెప్మా కీలక పాత్ర పోషించాలని సూచించారు. మెప్మా పథకం కింద మహిళా సోదరిమణులు చేస్తున్న సేవల గురించి ముఖ్యమంత్రికి పూర్తిస్థాయిలో అవగాహన ఉందని, త్వరలో మెప్మా ఉద్యోగులతో సమావేశం అవుతారని తెలిపారు. దశాబ్దకాలం పాటు అన్ని ప్రభుత్వ కార్యక్రమాల అమలులో క్షేత్రస్థాయిలో కీలకంగా పనిచేస్తున్నా, తమకు అతి తక్కువగా వేతనాలు ఉన్నాయని, వీటిని పెంచాలని రిసోర్స్ పర్సన్లు మంత్రికి విన్నవించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి సానుకూల నిర్ణయం తీసుకుంటారని, మంత్రి మెప్మా ఉద్యోగులకు హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధి కార్యక్రమాల అమలులో మరింత చురుకుగా పాల్గొనాలని మంత్రి వారిని కోరారు.



బుధవారం గాంధీ ఆసుపత్రికి వచ్చిన గవర్నర్ నరసింహన్

గాంధీలో వైద్యం చేయించుకున్న గవర్నర్

హైదరాబాద్, ఆగస్టు23 ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల గవర్నర్ నరసింహన్ ఓ సామాన్యుడిలా సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలోని ఓపీ విభాగానికి వెళ్లి వైద్యం చేయించుకున్నారు. కొన్ని రోజుల క్రితం గవర్నర్ నరసింహన్ కాలికి గాయం అవ్వడంతో ఆయన వైద్యం కోసమని గాంధీకి వచ్చారు. గాయమైన విషయాన్ని గవర్నర్ వైద్యులకు తెలిపారు. ఆయనకు వైద్యపరీక్షలు నిర్వహించిన గాంధీ ఆస్పత్రి వైద్యులు స్వల్ప శస్త్ర చికిత్స చేయాలని చెప్పారు. వైద్యం చేయించుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ ఆస్పత్రి వాతావరణం పరిశుభ్రంగా ఉందని, దీనిని ఇలాగే కొనసాగించాలని చెప్పారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్య సేవలను అందించాలని ఆయన వైద్యులకు సూచించినట్లు వైద్యులు తెలిపారు.

గాంధీలో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందిస్తున్నారని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించినట్లు ఆస్పత్రి వైద్యులు పేర్కొన్నారు. తాను ఏదైనా వైద్యం చేయించుకోవాలనుకుంటే గాంధీ ఆస్పత్రికి వస్తానని నరసింహన్ గతంలో వ్యాఖ్యానించారు. వైద్యం కోసమని గతంలో కూడా నరసింహన్ ఒక సారి గాంధీ ఆస్పత్రికి వచ్చారు. గాంధీ ఆస్పత్రికి ఆయన వచ్చిన నేపథ్యంలో సదరు ఆస్పత్రి వైద్యులందరూ గవర్నర్‌తో ముచ్చటించారు.

శశికళకు చుక్కెదురు

కేసులో ప్రధాన నిందితురాలుగా ఉన్న దివంగత తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత చనిపోయినందున కేసును కొట్టివేయటంతో పాటు శశికళ, ఆమె బంధువులను తక్షణం విడుదల చేయాలని విజ్ఞప్తి చేసారు. అయితే ఈ వాదనలతో సుప్రీం ధర్మాసనం ఏకీభవించలేదు. గత ధర్మాసనం అన్నింటిని పరిగణలోకి తీసుకున్న తరువాతే తీర్పు చెప్పిందని, ఇందులో ఎలాంటి లోపాలు కనిపించడంలేదని, ప్రధాన ముద్దాయి మరణించినంత మాత్రాన అక్రమాస్తుల కేసులోని మిగిలిన వారిని శిక్షించకూడదన్న వాదన సహేతుకంగా లేదని న్యాయమూర్తులు చెప్పారు. గత ధర్మాసన నిర్ణయం సహేతుకమేనని, శశికళ విడుదల చేయాలన్న అభ్యర్థనని తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఫిబ్రవరిలో బెంగళూరు జైల్లో శిక్ష అనుభవిస్తున్న శశికళ, ఆమె కుటుంబ సభ్యులు నాలుగేళ్లపాటు జైలు జీవితాన్ని అనుభవించాల్సిందే.

నంద్యాలలో పోటెత్తిన ఓట్లు

భాగంగా 72 ఫ్లయింగ్ స్క్వాడ్స్, 63 చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల విధులకు వచ్చిన చనిపోయిన కానిస్టేబుల్‌కు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు చెప్పారు. ఎన్నికల ప్రచార సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబుపై జగన్ అనుచిత వ్యాఖ్యలు చేశారని టీడీపీ నేతలు ఈనెల 21న తమకు ఫిర్యాదు చేశారని, దానిని కేంద్ర ఎన్నికల సంఘానికి పంపామని చెప్పారు. ఫిర్యాదును పరిశీలించిన సీఈసీ జగన్‌పై కేసు నమోదు చేయాలని ఆదేశించిందని, ఆయనపై చర్యలు తీసుకునే విషయంపై తనపై ఎవరి ఒత్తిడీ లేదని స్పష్టం చేశారు. ఈనెల 28న ఉదయం 8 గంటలకు నంద్యాల ఉప ఎన్నిక కౌంటింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

మోడీ పరివార్ విస్తరణ

అమిత్‌షాకి రక్షణ శాఖ ఇవ్వడంతో పాటు కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీకి రైల్వే మంత్రిత్వ శాఖను అదనంగా అప్పగించే అవకాశాలున్నట్లు కథనాలు వినిపిస్తున్నాయి. బుధవారం ఉత్తర ప్రదేశ్‌లో జరిగిన మరో రైలు ప్రమాదంతో తన పదవికి రాజీనామా చేయాలని భావించిన కేంద్ర రైల్వే మంత్రి సురేష్ ప్రభును ఈ మేరకే వేచి ఉండాలని సూచించారని బీజెపి వర్గాలలో వినవస్తోంది. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో రైల్వే బోర్డు ఛైర్మన్ అశోక్ మిట్టల్ రాజీనామా చేయటంతో ఆ స్థానంలో ఎయిరిండియా సిఎండి అశ్వనిలోహానీని నియమించిన విషయం విదితమే. ఈ క్రమంలోనే త్వరలో జరగనున్న మంత్రి వర్గ విస్తరణలో సురేష్ ప్రభు శాఖను మార్చాలని ప్రధాని మోదీ నిర్ణయించి నట్టు కనిపిస్తోంది. ఇప్పటికే రవాణా వ్యవస్థలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకురావాలని భావిస్తున్న ప్రధాని రోడ్డు రవాణా, రైల్వేలను కలిపి ఉంచేలా నితిన్ గడ్కరీకి అదుపు బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నట్లు ఢిల్లీ వర్గాల కథనం. అలాగే కేంద్ర మంత్రి వర్గంలోకి బీహార్ సిఎం నితీష్ కుమార్ నేతృత్వంలోని జనతాదళ్-యు, ప్రధాని సూచనలతో ఒకటైన తమిళనాడులోని పళని, పన్నీర్ వర్గాల అన్నాడిఎంకెకి ఈ సారి మంత్రి వర్గ విస్తరణలో ప్రాధాన్యత లభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు విశ్లేషణ.

ప్రజా చర్చలో చిచ్చు

ప్రభుత్వం 282 ఎకరాల 36 గుంటల భూమి సేకరణకై ప్రతిపాదనలు పంపిందన్నారు. అందులో ఇప్పటివరకు 115 ఎకరాల 36.25 గుంటల భూమిని సేకరించామని ఇంకా 166 ఎకరాల 39.75 గుంటల భూమిని సేకరించాలని తెలిపారు. అన్నారం బ్యారేజి పనులకు దాదాపు 1213 మీ.ల పొడవు మరియు 66 మెంట్స్‌తో నిర్మిస్తున్నామని బ్యారేజికి ఇరువైపులా గైడ్‌బండ్స్ నిర్మిస్తున్నామని ఇందులో బాగంగా 7.5 మీ.ల క్లియర్ క్యారేజి వే రోడ్డు వేస్తున్నామని కుడి ఎడమ కాలువల వైపుల బండ్స్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టులోని ప్యాకేజి 6 కింద శ్రీపాద ఎల్లంపల్లి రిజర్వాయర్ నుండి 624 క్యూసెక్కుల నీటిని అప్రోచ్ కాలువ గ్రావిటీ కాలువ సొరంగము మరియు ఎత్తిపోత ద్వారా మేడారం రిజర్వాయర్‌లోనికి చేరవేస్తామని దీన పరిధి వేమునూరు నుండి మేడారం చెరువు వరకు ఉంటుందని దీనికి సంబంధించిన భూసేకరణ పనులు పూర్తిచేసామని ప్యాకేజి 7 కింద పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మేడారం రిజర్వాయర్ నుండి 624 క్యూసెక్కుల నీటిని చొప్పదండి మండలంలోని కాకతీయ కాలువ లోనికి చేరవేస్తామని దీని ద్వారా మేడారం చెరువు అభివృద్ధి చేస్తామని తెలిపారు. దీనికి అవసరమైన 680 ఎకరాల 10 గుంటల భూమిలో 677 ఎకరాల 34 గుంటల బూమిని సేకరించామని మిగిలిన 2 ఎకరాల 16 గుంటలు సేకరించాలని మేడారం చెరువకు 661 ఎకరాల 31 గుంటల భూమి అవసరం కాగా 483 ఎకరాల 20 గుంటల భూమి సేకరించామని మిగిలిన భూమిని త్వరగా సేకరించాలని తెలిపారు.

అనంతరం ఐడిసి ఛైర్మన్ ఈద శంకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులకు అధికప్రాధాన్యం ఇస్తుందని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఉత్తర తెలంగాణలోని 13 జిల్లాలోని 18.26 లక్షల ఎకరాల భూమికి కొత్త ఆయకట్టుకు మరియు 18.82 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించుట లక్ష్యంగా ప్రాజెక్టు రూపకల్పన చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా సుందిళ్ల బ్యారేజి, అన్నారం బ్యారేజి నిర్మిస్తున్నారని భూసేకరణ పనులు త్వరగా పూర్తిచేసి ప్రాజెక్టును వచ్చే ఖరీఫ్‌నాటికి పూర్తిచేస్తామన్నారు. అనంతరం ఎంపి బాల్క సుమన్ మాట్లాడుతూ కోటి ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా తెలంగణ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ వానాకాలం రాష్ట్రంలో జూన్ నుండి ఆగస్టు వరకు 220 టిఎంసిల నీరు వృదాగా మేడిగడ్డ వద్ద సముద్రంలో కలిసిందని అందుకే అదే ప్రాంతంలో రిజర్వాయర్ నిర్మించి లిఫ్ట్‌ల ద్వారా నీటిని ఎత్తిపోసి రైతులకు సాగునీరందించేందుకు కృషి చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించడం, ప్రజలకు తాగునీరు అందించడం జరుగుతుందని ఈ ప్రాజెక్టు వల్ల చిన్న పడవ నావికులు జీవనోపాధి పొందుతారన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకే తలమానికం అని ప్రాజెక్టు పూర్తిచేయడానికి భూనిర్వాసితులను ఒప్పించి భూమిని సేకరించాలని వారి అపోహలను దూరం చేయాలని నష్టపరిహారం త్వరగా ఇప్పించాలని భూసేకరణ ప్రశాంత వాతావరణంలో పూర్తిచేయాలని అన్నారు. ఆఅనంతరం మంథని శాసనసభ్యులు పుట్ట మధు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరే విధంగా తెలంగాణ సస్యశ్యామలం చేసేందుకు ఈ ప్రాజెక్టును తక్కువ ముంపుతో నిర్మిస్తున్నామని ముంపుకు గురైన వారికి తగినంత ప్యాకేజీ ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రఘువీర్‌సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం ప్రాజెక్టులు నిర్మిస్తుందని ప్రజలు సహకరించాలని అన్నారు. అనంతరం రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడానికి ప్రభుత్వం 24 గంటలు శ్రమిస్తుందని త్వరగా పూర్తి చేసి వాటి ఫలాలను రైతులకు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ అశోక్‌కుమార్, ఆర్‌డిఓ పద్మయ్య, కాలుష్య నియంత్రణ మండలి అధికారి రవిదాస్, చీఫ్ ఇంజనీర్ కాళేశ్వరం ప్రాజెక్టు ఎన్.వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, భూనిర్వాసితులు, ప్రజలు పాల్గొన్నారు.

పెరిగిన ఓబిసి సీలింగ్

నిర్ణయించింది. ఓబిసిలో వర్గీకరణ, ప్రమాణాలు, నియమాలపైనా ఈ కమిటీ కసరత్తులు చేస్తుంది. కేబినెట్ ఆమోదం మేరకు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన కులాలు, ఉపకులాలను వర్గాలుగా విభజించేందుకు వీలుగా కమిషన్ తగిన సిఫార్సులు చేస్తుంది. ఈ కమిషన్‌కు ఛైర్మన్ నియామకాన్ని త్వరలో జరుపుతామని, ఈ నియామకం జరిగిన నాటి నుంచి 12 నెలల్లోగా నివేదికను అందించాల్సి ఉంటుందని కేబినెట్ స్పష్టం చేసింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి, హర్యానా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, బీహార్, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక తదితర 10 రాష్ట్రాలు ఓబిసిలలో ఉప కుల వర్గీకరణని చేపట్టిన విషయం తెలిసిందే. అలాగే ఈ ఏడాది చివరలో, వచ్చే ఏడాది ప్రారంభంలో గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్ తదితర 10 రాష్ట్రాలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలోనూ ఓబిసిల వర్గీకరణ తమకు లాభిస్తుందని ఎన్‌డిఏ సర్కారు భావిస్తోంది.

ఇటీవల కొంత కాలంగా ఓబిసి కోటను పెంచాలంటూ వివిధ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వస్తున్న డిమాండ్‌కు తోడుగా ఓబిసిలను విడదీయటం ద్వారా రాజకీయ పరంగానూ తనకు లబ్ది కలుగుతుందని బిజెపి భావిస్తోంది. ముఖ్యంగా రాజస్థాన్‌లో గుజ్జర్ల ప్రత్యేక రిజర్వేషన్లు కోరుతూ, అక్కడి జనజీవాన్ని అస్తవ్యస్తం చేయటంతో వసుంధర ప్రభుత్వం రిజర్వేషన్ల పెంపుకు సిద్దపడింది. దీంతో 50% పరిమితి మించిపోవటంతో న్యాయనిపుణులతో చర్చలు జరుపుతోంది. గుజ్జార్లలో అల్పాదాయ వర్గాలను గుర్తించి వారిని ఓబిసిలో చేర్చాలని, తద్వారా గుజ్జార్ అధినేతకు అడ్డుకట్టు వేయాలని కేంద్రం భావిస్తున్నట్లు సమాచారం. అలాగే ఉత్తరప్రదేశ్, బీహార్‌లలోనూ 40%గా ఉన్న యాదవ్‌లను విభజించటం ద్వారా రాజకీయంగా పూర్తి లబ్ది కలగటం ఖాయమని, తద్వారా, ఆర్జేడీ, సమాజ్‌వాది పార్టీల అధినేతలు లాలూ ప్రసాద్‌యాదవ్, అఖిలేష్ యాదవ్‌ల ఆదిపత్యానికి చెక్ చెప్పే వీలుంటుందని బిజెపి అధినాయకత్వం భావిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే ఉన్నత విద్యా సంస్థలలో ఎస్సీ,ఎస్టీలకు 22.5%కు తోడుగా ఓబిసిలకు కూడా రాజ్యాంగంలోని 93వ చట్ట సవరణ క్రింద రిజర్వేషన్లు 49.5% మించకుండా కల్పించవచ్చని సుప్రీం కోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఆసరాగా తీసుకుని కేంద్రం ముందుకు సాగాలని భావిస్తున్నట్లు సమాచారం. కాగా తెలుగురాష్ట్రాలలోని ఆంధ్రాలో 109, తెలంగాణాలో 87 కులాలు వాటి ఉపశాఖలను ఓబిసిలుగా ఇటీవల జాతీయ బిసి కమిషన్ గుర్తించిన విషయం విదితమే. తాజాగా ఓబిసి రిజర్వేషన్లపై కసరత్తు చేస్తూనే కులాల విభజన ప్రక్రియ ప్రారంభించడం ద్వారా తెలుగురాష్ట్రాలలో సంఖ్యాపరంగా బాగున్నా రాజకీయ అధిపత్యంతో అభివృద్ధి సాధించలేకపోతున్నామన్న వారిని అక్కున చేర్చుకోవాలని భావిస్తోంది బిజెపి. ఇరు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా ఓబిసిలలో నిర్లక్ష్యానికి గురైన విభాగాలను పార్టీవైపుకు తిప్పుకుని మరింత విస్తరించాలన్నది బిజెపి రాజకీయ వ్యూహంగా కనిపిస్తోందన్నది సుస్పష్టం.

మెడికల్ సీట్ల కేటాయింపుల్లో తీవ్ర జాప్యం

వరకు జరిగిన రెండు విడతల్లో సీట్లు పొందినవారు కళాశాలల్లో చేరుటకు గడువు ముగిసిన రోజునే సాయంత్రమే చేరిన వారి జాబితా ప్రకటించి తదుపర కౌన్సిలింగ్ నోటిఫికేషన్‌ను జారీ చేశారు. మూడో విడతకు అలాగే జరుగుతుందని ఎదురు చూస్తున్న అభ్యర్థులకు దీని విషయంలో స్పష్టత లేక తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. రెండో విడత ప్రవేశాలకు ఈనెల 19న సాయంత్రం 4గంటలతో గడువు ముగిసింది. అన్నీ కళాశాలల ప్రిన్సిపాళ్లకు అదేరోజు సాయంత్రం 5గంటల్లోపు చేరని వారిజాబితా ఆన్‌లైన్‌లో పంపాలని కాళోజీ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆదేశాలు కూడా జారీచేశారు. అయినప్పటికీ మూడు రోజులు గడిచినా ఇప్పటికీ మూడో విడతపై సందిగ్ధత వీడలేదు. దేశవ్యాప్తంగా ఈసారి దాదాపు 28 మెడికల్ కళాశాలలకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రవేశాలను నిరాకరించిది. వీటిలో ఏపికి చెందిన 4, తెలంగాణకు చెందిన 3కళాశాలలు ఉన్నాయి. గత ఏడాదికూడా ఇలాగే జరిగింది. అయితే కౌన్సిలింగ్ జరుగుతోన్న క్రమంలో వాటికి అనుమతులు వచ్చాయి. ఈసారి ఏపిలో అనుమతులు లేని నాలుగు వైద్య కళాశాలల్లో, రెండు కళాశాలలకు మూడు రోజుల క్రితమే అనుమతి రాగా..ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం మూడో విడత కౌన్సిలింగ్‌లో ఈసీట్లను భర్తీ చేసింది. తెలంగాణలో ప్రవేశాలు ఆపిన 3మెడికల్ కాలేజీలపై ఇప్పటికీ స్పష్టత రాలేదు. వీటిలో మల్లారెడ్డి ఉమెన్స్ మెడికల్ కాలేజీ, మహావీర్, ఆర్‌విఎం మెడికల్ కాలేజీలు ఉన్నాయి. ఈ కళాశాల అనుమతి కోసం నిరీక్షణలో భాగంగానే తెలంగాణ మూడోవిడత కౌన్సిలింగ్ జాప్యంజరుగుతోందని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈవిషయమై ఆయా కళాశాల యజమాన్యాలను ప్రశ్నిస్తే గురువారం సాయంత్రం వరకు సీట్లభర్తీపై స్పష్టత వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



బుధవారం ప్రగతిభవన్‌లో జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్. చిత్రంలో మంత్రులు మహమూద్ అలీ, పోచారం, జోగు తదితరులు

సెప్టెంబరు 15 నుంచి 'భూ' ప్రక్షాళన

అమలు చేస్తారు. కాగా, ఈ సమీక్షలో సమగ్ర భూ సర్వే నిర్వహించాలనే నిర్ణయానికి నేపథ్యాన్ని ముఖ్యమంత్రి వివరించారు. 'వ్యవసాయాన్ని మాత్రమే నమ్ముకున్న రైతులు అప్పులలో కూరుకుపోతున్నారు. ఏ మాత్రం గిట్టుబాటు ఉండటం లేదు. బతకడమే కష్టంగా ఉంది. భార్యకు కనీసం చీర కూడా కొనలేడు. పిల్లలకు స్కూల్ ఫీజ్ కూడా కట్టలేడు. ఇతర పనులేమీ లేకుండా కేవలం వ్యవసాయాన్ని మాత్రమే నమ్ముకున్న రైతులది ఈ దురవస్థ, పరువు కోసం తెల్లబట్టలేసుకుని తిరుగుతారు కానీ పరిస్థితి ఏమీ బాగుండదు, పంట సీజన్ వస్తే అప్పుల కోసం తిరగని చోటుండదు. బ్యాంకుల చుట్టూ,మిత్తీ వ్యాపారుల చుట్టూ తిరిగి అప్పు పుట్టించుకొంటారు. తీరా అనేక కారణాల వల్ల పంట నష్టపోతే పెట్టిన పెట్టుబడి పోయి అప్పు మిగులుతుంది. అప్పుడకు వడ్డీ పెరుగుతుంది. బతుకు భారమవుతుంది. ఈ పరిస్థితి నుంచి రైతును గట్టెక్కియ్యాలని ఎప్పటి నుంచి ఆలోచిస్తున్నా, రైతుల కోసం ఏమి చేయాలని చాలా మందితో మాట్లాడాను, చివరికి వ్యవసాయానికి పెట్టుబడి ప్రభుత్వమే సమకూరిస్తే రైతులకు అప్పుల తిప్పలు తప్పుతాయని నిర్ణయించాము, కాలం కలిసి రాక పంటలు పండకపోయి రైతులు పెట్టుబడి కోల్పోయే ప్రమాదం ఉండదు. ఫలితంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోరు, అందుకోసమే ప్రభుత్వం ఎంత వ్యయమైనా భరించి ప్రతీ ఎకరాకు ఏడాదికి రూ.8వేల పెట్టుబడి ఇవ్వాలని నిర్ణయించుకుంది' అని ముఖ్యమంత్రి కెసిఆర్ వివరించారు.

సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభమయ్యే భూ రికార్డుల ప్రక్షాళన సందర్భంగా రైతుల ఆదీనంలో ఉన్న వ్యవసాయ భూములతో పాటు గ్రామంలో అటవీ భూమి, ప్రభుత్వ భూమి, దేవాదాయ భూమి, ప్రజోపయోగ కార్యక్రమాల కోసం వినియోగిస్తున్న భూమి, ప్రభుత్వ భవనాల కింద ఉన్న భూమి, చెరువులు, కుంటల కింద ఉన్న భూమి తదితర అన్ని వివరాలు సేకరించాలని సిఎం ఆదేశించారు. వ్యవసాయ భూములు వ్యవసాయేతర అవసరాల కోసం బదలాయింపు జరిగితే ఆ వివరాలు, ప్రభుత్వం సేకరించిన భూ వివరాలు, ప్రభుత్వం అసైన్ చేసిన భూ వివరాలు కూడా నమోదు చేయాలన్నారు. ఆసైన్డ్ భూముల్లో వ్యవసాయం చేసుకునే పేదలకు కూడా పెట్టుబడి పథకం అందివ్వనున్నట్లు సిఎం ప్రకటించారు. గ్రామ కంఠాన్ని కూడా నిర్ధారించాలన్నారు. మొదటి దశలో వివాదాలు లేని భూముల రికార్డులను సరి చేయాలని, రెవెన్యూ గ్రామం పరిధిలోని ప్రతీ భూమి వివరాలను నమోదు చేయాలని చెప్పారు. రెండో దశలో మొత్తం తెలంగాణ భూభాగాన్ని సర్వే చేయించి కొత్త మ్యాపులు రూపొందిస్తామన్నారు. ఎప్పటికప్పుడు తెలంగాణ భూభాగంలో జరిగే మార్పులు కూడా వెంటనే నమోదయ్యేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు.

'1932-36 మధ్య నిజాం రాజ్యంలో భూ సర్వే జరిగింది, తిరిగి మళ్లీ భూ సర్వే జరగలేదు. ఈ ఎనిమిది దశాబ్దాల కాలంలో అనేక మార్పులు సంభవించాయి. కానీ అవన్నీ సరిగ్గా నమోదు కాలేదు. అందుకే భూ రికార్డుల నిర్వహణలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. వివాదాలకు కూడా కారణమవుతుంది. వ్యవసాయ శాఖ వద్ద వివరాలకు, రెవెన్యూ శాఖ వద్ద ఉన్న వివరాలకు పొంతన లేదు. దీంతో ప్రభుత్వం అందించాలనుకునే పెట్టుబడి ఏ ప్రాతిపదికన అందించాలో తెలియని పరిస్థితి నెలకొంది, పొరపాట్లు జరిగితే వేల కోట్ల రూపాయల కుంభకోణం అయ్యే అవకాశం ఉంది. మంచి చేయబోతే చెడు అవుతుంది. అందుకే ఏ భూమి ఎవరికి ఆధీనంలో ఉందో, పెట్టుబడి ఎవరికి అందాలో ఖచ్చితంగా తెలియాలి. అందుకే భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం తీసుకుంటున్నాం' అని ముఖ్యమంత్రి వివరించారు. 'భూ రికార్డులన్నింటినీ సరిచేసిన తర్వాత ఆ వివరాలన్నీ ఆన్‌లైన్‌లో పెట్టాలి,. మళ్లీ భూ రికార్డులకు సంబంధించి ఏ చిన్న మార్పు జరిగినా అంతా ఆన్‌లైన్‌లో తెలిసిపోవాలి. బ్యాంకులు అవలంభిస్తున్న కోర్ బ్యాంకింగ్ విధానం లాంటిది భూ రికార్డుల నిర్వహణలో అనుసరించాలి. ఎటిఎం ద్వారా ఏ బ్యాంకులో, ఏ ప్రదేశంలో డబ్బులు విత్ డ్రా చేసుకున్నా వెంటనే ఆన్‌లైన్‌లో తెలిసిపోతుంది. వినియోగదారుడికి మెస్సేజ్ వస్తుంది. అలాగే భూ రికార్డులు కూడా ఉండాలి. పాస్ పుస్తకాల్లో ఎక్కడ మార్పు జరిగినా అంతటా తెలిసిపోవాలి. ప్రతీదీ పారదర్శకంగా జరగాలి. భూ రికార్డులను సరిచేయడానికి, ఆ తర్వాత వాటిని నిర్వహించడానికి కోర్ బ్యాంకింగ్ లాంటి వ్యవస్థను నడపడానికి ప్రతీ రెవెన్యూ కార్యాలయంలో ఒక ఐటీ అధికారిని నియమించాలి. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా రెవెన్యూ శాఖలో వెయ్యిమందిని నియమించాలి. ఎక్కువ సామర్థ్యం కలిగిన కంప్యూటర్లు, ఎక్కువ బ్రాండ్ విడ్త్ కలిగిన నెట్ కనెక్షన్ కల్పిస్తాం. రెవెన్యూ కార్యాలయాలన్నీ ఒకదానికొకటి అనుసంధానం అవుతాయి' అని కెసిఆర్ చెప్పారు.

'రిజిస్ట్రేషన్లు కూడా పారదర్శకంగా జరగాలి. క్రయ విక్రయాలు జరిపే రైతులిద్దరూ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లాలి. రిజిస్ట్రార్ వద్ద ఇద్దరి పాస్ పుస్తకాలు ఇవ్వాలి. రిజిస్ట్రార్ రెండు పాస్ పుస్తకాలను తీసుకుని అమ్మే వారి పాస్ పుస్తకం నుంచి భూమిని తొలగించాలి. కొన్నవారి పాస్ పుస్తకాలను ఎంటర్ చేయాలి. రిజిస్ట్రారే ఈ రెండు పాస్ పుస్తకాలను కొరియర్ ద్వారా ఎమ్మార్వోకు పంపాలి. నాలుగు పనిదినాల్లో ఎమ్మార్వో క్రయ విక్రయాలకు సంబంధించిన వివరాలను తన కార్యాలయంలో నమోదు చేసుకోవాలి. పాస్ పుస్తకాలపై అటెస్ట్ చేయాలి. పేరు మార్పిడి చేయాలి. తిరిగి రిజిస్ట్రార్‌కు పంపాలి. రిజిస్ట్రార్ తన రికార్డుల్లో నమోదు చేసుకుని కొరియర్ ద్వారా రైతులకు పంపాలి. అమ్మేవారు,కొనేవారు కేవలం ఒక్కసారి మాత్రమే రిజిస్ట్రార్ ఆఫీస్‌కు రావాలి. మళ్లీ మళ్లీ తిరగడం, పైరవీలు చేయడం ఇక ముందు ఉండకూడదు, పాస్ పుస్తకాలు, పహాణీల నిర్వహణకు కూడా మరింత సరళం చేయాలి,. అవసరం లేని కాలమ్స్ తీసేయాలి. పాస్ పుస్తకాలు కూడా కొత్తవి ఇవ్వాలి, ప్రత్యేకమైన పెన్నులు మాత్రమే పడే విధంగా పాస్ పుస్తకాలు తయారు కావాలి. నీటిలో పడినా తడవకుండా,పాడవకుండా ఉండే విధంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలి. పాస్ పుస్తకాల సైజు కూడా తగ్గించాలి, స్టాంపుల చట్టాలను, రిజిస్ట్రేషన్ చట్టాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అవసరమైన మార్పులు చేయాలి, భవిష్యత్తులో ప్రతీ మండలానికి ఒక రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటు చేసుకోవాలి. వీలైతే ఎమ్మార్వోకో రిజిస్ట్రేషన్ కూడా చేసే అధికారం ఇచ్చే అవకాశాలు పరిశీలించాలి. రెవెన్యూ కోర్డులు కూడా ఇన్ని ఉండాలా? కేవలం కలెక్టర్ వద్ద ఒక్క కోరు మాత్రమే నిర్వహించాలా? అనే విషయంలో కూడా నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయకుండా నిషేధిత జాబితా కూడా తయారు చేయాలి, ఆ భూముల రిజిస్ట్రేషన్‌ను అంగీకరించని విధంగా సాఫ్ట్‌వేర్ అభివృద్ధి చేయాలి,. అని సిఎం కెసిఆర్ ఆదేశించారు.

'భూ రికార్డులను ప్రక్షాళన చేయడం వల్ల ఎన్నో సమస్యలు పరిష్కారమవుతాయి. ఏ భూమి పరిస్థితి ఏమిటో తెలియడం వల్ల వివాదాలు, ఘర్షణలకు తావుండదు. ఇది నిజానికి పెద్ద సవాల్. చాలా పీటముళ్లుంటాయి. కానీ చిత్తశుద్ధి ఉంటే చేయడం అసాధ్యం కాదు, అధికారులకు సముద్రం అంత ఓపిక ఉండాలి.' అని సిఎం అభిప్రాయపడ్డారు.

'భూ రికార్డులను సరిచేసే కార్యక్రమం సెప్టెంబర్ 15న పెద్ద ఎత్తున ప్రారంభం కావాలి. అన్ని మండలాల్లో ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలి. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కూడా తలా మూడు గ్రామాలను తీసుకుని ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొనాలి. నేను కూడా మూడు గ్రామాలు ఎంపిక చేసుకుంటూ వ్యవసాయశాఖ రెవెన్యూ శాఖ ఉద్యోగులు, రైతు సంఘాలు చురుకైన పాత్ర నిర్వహించాలి,. సర్పంచ్‌లు,ఇతర ప్రజాప్రతినిధులు కూడా క్రియాశీల పాత్ర పోషించాలి. భూ రికార్డుల ప్రక్షాళనకు సంబంధించి కొంత మంది ఉద్యోగులను కూడా తాత్కాలిక పద్ధతిపై తీసుకుంటాం' అని ముఖ్యమంత్రి చెప్పారు. సిఎం వద్ద జరిగిన సమావేశంలో డిప్యూటీ సిఎం మహమూద్ అలీ, మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, జోగు రామన్న, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత,కార్పొరేషన్ చైర్మన్లు భూమ్ రెడ్డి, కిషన్‌రావు, సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యేల్యేలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, మంద్రి జనార్ధన్‌రెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి,బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్‌శర్మ, రమణాచారి,సీనియర్ అధికారులు బిఆర్ మీనా, బిపి ఆచార్య, పార్థసారథి, జగన్ మోహన్, ఎస్. నర్సింగ్‌రావు, శాంతికుమారి, వెంకట్రామిరెడ్డి, స్మితా సభర్వాల్, వాకాటి కరుణ, ప్రియదర్శిని, నదీమ్ అహ్మద్, భూపాల్‌రెడ్డి, కలెక్టర్లు రఘునందన్, శ్రీధర్, లోకేశ్ కుమార్, పిసిసిఎఫ్ ఝా, జయేశ్ రంజన్, దేవదాస్, జాయింట్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

వారం - వర్జ్యం
24-8-2017 గురువారం
హేవళంబి నామ సంవత్సరం
దక్షిణాయనం, భాద్రపదమాసం శుక్లపక్షం
తదియ రా. 8.51
ఉత్తర సా. 4.07
రా. మ. 1.30-3.00
వ. రా, 12.43-2.21

SINGAM KUIL RED WEDNESDAY
Draw No:115 DrawDate on:23/08/17

SINGAM SERIES
1st Prize Rs.10.000/- S 586178
2nd Prize Rs.7.000/- 95178
3rd Prize Rs.3.500/-
24277 32914 34997 49602 53957
54536 58167 70841 88271 90399
4th Prize Rs.200/-
0330 1859 4354 5428 5524 6821 6935
9056 9784 9996
5th Prize Rs.100/-
0533 2535 2564 3388 3825 5559 7448
7647 8995 9091
6th Prize Rs.50/-
0092 1645 3140 4379 5856 7487 9054
0165 1794 3202 4420 6086 7566 9073
0282 1806 3214 4442 6126 7728 9084
0362 2296 3340 4570 6254 7744 9182
0479 2343 3344 4655 6336 8022 9283
0502 2395 3345 4735 6450 8231 9353
0532 2401 3467 4984 6496 8311 9408
0622 2432 3502 5086 6616 8404 9445
0673 2746 3560 5143 6674 8650 9690
0697 2977 3601 5266 6678 8659 9967
0924 2981 3733 5281 6867 8796
1018 3048 3805 5625 7003 8811
1263 3060 3974 5641 7200 8835
1477 3070 4033 5696 7425 8930
1613 3087 4312 5832 7476 8973

KUIL SERIES
1st Prize Rs.10.000/- K 685383
2nd Prize Rs.7.000/- 31270
3rd Prize Rs.3.500/-
10010 12432 20114 26362 43531
49701 51857 53105 75514 83505
4th Prize Rs.200/-
0393 1234 3085 4785 4825 5371 5766
6920 7474 9448
5th Prize Rs.100/-
0023 1953 3640 4353 4565 4644 4981
5126 7527 9877
6th Prize Rs.50/-
0038 1674 3501 4950 6664 7458 9181
0075 1691 3559 4954 6708 7488 9210
0076 1735 3814 4979 6723 7556 9258
0210 1894 3882 4983 6765 7573 9322
0217 1925 3963 5070 6851 7869 9410
0372 2031 4011 5242 6916 7943 9421
0529 2096 4018 5327 6955 7997 9486
0569 2200 4126 5530 6981 8101 9670
0979 2406 4131 5534 7065 8108 9679
1154 2675 4134 5546 7098 8598 9957
1215 2797 4257 5960 7254 8876
1224 3023 4275 6188 7276 8907
1336 3049 4347 6302 7288 9120
1366 3074 4396 6523 7297 9148
1602 3254 4887 6650 7439 9168

ROSA DEER PEARL WEDNESDAY
Draw No:115 DrawDate on:23/08/17

ROSA SERIES
1st Prize Rs.10.000/- R 294721
2nd Prize Rs.7.000/- 65636
3rd Prize Rs.3.500/-
10194 17478 21978 38176 39953
58016 61596 63663 78232 81784
4th Prize Rs.200/-
2152 2644 2989 3090 4628 7711 8352
8615 9077 9783
5th Prize Rs.100/-
0605 2411 3317 3621 3678 3783 4535
5285 6037 8462
6th Prize Rs.50/-
0016 2014 3607 5310 6492 8313 9153
0025 2089 3661 5501 6573 8388 9329
0153 2133 3821 5535 6679 8428 9341
0232 2327 3839 5779 6740 8489 9356
0427 2427 4047 5906 6779 8573 9557
0668 2648 4477 5971 7238 8655 9647
0854 2664 4482 6023 7401 8719 9685
0913 2742 4705 6121 7415 8720 9776
0945 2865 4860 6306 7479 8739 9925
1070 2933 4884 6382 7545 8798 9992
1112 2957 4951 6388 7634 8816
1756 3242 4960 6413 7760 8892
1781 3246 5054 6438 8017 8910
1788 3289 5078 6449 8135 8955
1903 3485 5191 6460 8166 8991

DEER SERIES
1st Prize Rs.10.000/- D 912614
2nd Prize Rs.7.000/- 98445
3rd Prize Rs.3.500/-
01105 13206 14372 20830 23302
48377 61007 81360 87342 99625
4th Prize Rs.200/-
0493 0708 2108 4807 6521 6605 7259
7543 7870 9529
5th Prize Rs.100/-
0709 1598 2665 2898 5607 6340 7603
7909 7948 8553
6th Prize Rs.50/-
0067 1628 3835 5439 6588 7946 8899
0071 1941 3968 5445 6902 7970 8911
0117 2207 4025 5502 7030 7991 8914
0678 2256 4081 5561 7115 8074 8937
0679 2319 4138 5630 7240 8226 9034
0680 2355 4207 5674 7405 8233 9179
0700 2544 4243 5688 7431 8284 9425
0840 2618 4364 5691 7504 8391 9586
0844 2716 4418 5760 7555 8436 9721
0884 2745 4455 5905 7676 8446 9883
0903 2799 4519 6003 7689 8456
1175 2844 4930 6203 7758 8623
1204 3248 5302 6207 7796 8674
1302 3286 5325 6230 7873 8833
1618 3600 5333 6370 7912 8893

THANGAM NALLANERAM FORTUNE WEDNESDAY
Draw No:115 DrawDate on:23/08/17

THANGAM SERIES
1st Prize Rs.10.000/- T 794520
2nd Prize Rs.7.000/- 72798
3rd Prize Rs.3.500/-
14031 28617 29504 44899 46302
49904 52130 73423 91925 96452
4th Prize Rs.200/-
0085 1237 1669 3743 3813 4091 4114
6172 6410 7283
5th Prize Rs.100/-
0264 2389 4234 5558 6115 6461 6582
6785 8779 9686
6th Prize Rs.50/-
0206 1454 3055 4778 5935 7145 8575
0249 1503 3120 4810 5987 7214 8619
0358 1616 3334 4861 6163 7273 9044
0359 1685 3341 5007 6216 7377 9115
0539 1770 3430 5107 6423 7412 9287
0644 1787 3606 5113 6552 7446 9363
0758 1840 3764 5180 6575 7607 9566
0943 2092 3834 5199 6597 7699 9613
1040 2239 3928 5349 6845 7755 9891
1095 2294 3931 5350 6880 7795 9961
1098 2324 4251 5386 6882 7835
1239 2339 4262 5408 6915 7921
1269 2376 4265 5709 7013 8257
1305 2392 4694 5762 7044 8267
1361 2891 4739 5882 7122 8385

NALLANERAM SERIES
1st prize Rs.10.000/- N 452887
2nd Prize Rs.7.000/- 39405
3rd Prize Rs.3.500/-
11158 12333 31946 39072 43785
57121 66427 68767 92895 99066
4th Prize Rs.200/-
0703 0862 3329 3475 3636 3861 8324
9531 9596 9749
5th Prize Rs.100/-
0006 0370 1898 2920 3103 3111 3976
5533 8502 8901
6th Prize Rs.50/-
0251 2035 3525 4586 6061 8182 9229
0253 2073 3646 4737 6077 8277 9235
0261 2191 3654 4761 6471 8411 9248
0361 2566 3660 4797 6703 8447 9262
0851 2823 3748 5019 6706 8461 9339
1210 2836 3803 5059 6804 8640 9510
1558 2934 3890 5139 6857 8868 9693
1576 2959 4089 5197 7325 8886 9708
1609 3022 4185 5214 7429 9011 9728
1762 3076 4205 5218 7883 9093 9876
1809 3187 4232 5528 7942 9097
1917 3198 4235 5572 7968 9121
1921 3200 4289 5889 8063 9137
1982 3480 4384 5892 8118 9188
1985 3483 4525 5991 8125 9202

KUMARAN VISHNU STAR WEDNESDAY
Draw No:115 DrawDate on:23/08/17

KUMARAN SERIES
1st prize Rs.10.000/- K 823735
2nd Prize Rs.7.000/- 43986
3rd Prize Rs.3.500/-
02623 07903 11466 15216 23117
42808 47698 70887 72522 93705
4th Prize Rs.200/-
0449 3003 3716 4656 4671 6445 8178
8478 8484 9131
5th Prize Rs.100/-
0015 0306 0574 1439 2429 3622 5819
6550 7714 8958
6th Prize Rs.50/-
0179 1531 2997 4538 5894 7248 8268
0196 1569 3099 4562 5972 7285 8367
0521 1661 3482 4720 6192 7294 8724
0537 1831 3492 4804 6316 7452 8784
0592 1881 3565 4876 6404 7469 8917
0737 1940 3586 5110 6422 7482 9154
0782 2021 3781 5125 6516 7547 9239
0878 2167 3815 5133 6594 7630 9738
0914 2181 3914 5140 6622 7644 9802
1085 2195 3946 5396 6717 7674 9897
1091 2221 4095 5441 6720 7734
1120 2321 4182 5580 6769 7752
1199 2491 4307 5667 6811 7926
1310 2834 4349 5704 6948 8091
1358 2951 4369 5761 6992 8192

VISHNU SERIES
1st prize Rs.10.000/- V 295513
2nd Prize Rs.7.000/- 90854
3rd Prize Rs.3.500/-
02666 07247 12856 19117 28016
45677 65943 86802 89444 92903
4th Prize Rs.200/-
0735 2950 4221 5164 5175 5271 5714
8057 8161 8740
5th Prize Rs.100/-
0554 0846 1100 1216 3102 4118 8030
8703 8841 9027
6th Prize Rs.50/-
0052 1667 2749 4104 6094 7414 8632
0150 1728 2757 4115 6152 7436 9065
0171 1896 3009 4152 6162 7506 9172
0275 2017 3093 4321 6181 7643 9209
0589 2071 3283 4822 6284 7683 9217
0609 2123 3599 4886 6298 7978 9276
0766 2211 3672 4945 6331 8023 9465
0839 2225 3759 4963 6994 8114 9714
0895 2315 3776 5319 7008 8149 9867
1359 2420 3786 5341 7037 8291 9987
1373 2443 3863 5358 7209 8314
1401 2510 3939 5416 7339 8332
1510 2578 3953 5424 7345 8349
1579 2714 4030 5968 7376 8534
1615 2718 4097 5973 7403 8594

టిఎస్‌పిఎస్సీని ముట్టడించిన వందలాది నిరుద్యోగులు



బుధవారం టిఎస్‌పిఎస్సీ కార్యాలయాన్ని ముట్టడిస్తున్న ఆర్.కృష్ణయ్య, నిరుద్యోగ జెఎసి నాయకులను, అరెస్టు చేస్తున్న పోలీసులు

ఉద్రిక్తత, అరెస్టులు

హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను తెలంగాణ నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో వందలాది మంది నిరుద్యోగులు బుధవారం ముట్టడించారు. ప్రధానంగా గ్రూపు 1, 3, 4 సర్వీస్ నోటిఫికేషన్ ఎప్పుడు ప్రకటిస్తారని నిరుద్యోగులు అధికారులను ప్రశ్నిస్తూ నిర్వహించిన ఈ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు పలువురు నిరుద్యోగ జెఎసి నాయకులను అరెస్ట్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లులేక 4,689 పాఠశాలలు మూతపడుతున్నాయని, కానీ రాష్ట్ర ప్రభుత్వం టీచర్ల పోస్టులు భర్తీచేయకుండా ఒకవైపు నిరుద్యోగుల జీవితాలతో, ఇంకోవైపు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని నిరుద్యోగ సంఘాలు మండిపడ్డాయి. జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆర్.కృష్ణయ్య ప్రసంగిస్తూ గ్రూపు-1లో 1,200 ఖాళీలు, గ్రూపు-3లో 8 వేలు, గ్రూపు-4లో 36 వేల జూనియర్ అసిస్టెంట్‌స్థాయి పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వీటి భర్తీకై వెంటనే నోటిఫికేషన్ జారీచేయాలని కృష్ణయ్య కోరారు. 10 జిల్లాలను 31 జిల్లాలకు పెంచారని, కానీ కొత్త పోస్టులు సృష్టించ లేదన్నారు. దీనితో కొత్త ఆఫీసుల్లో ఖాళీకుర్చీలు కన్పిస్తున్నాయన్నారు. ప్రజల వద్దకు పాలన ఆశయం ఉద్యోగాలు భర్తీచేయకపోతే ఎలా చేరుతుందని ఆయన ప్రశ్నించారు. కొత్త ఆఫీసులకు అదనంగా 30 వేల ఉద్యోగాలు సృష్టించి భర్తీ చేయాలని కోరారు. అలాగే జూనియర్ కాలేజీల్లో 4,500 జూనియర్ లెక్చరర్ పోస్టులు, డిగ్రీ కాలేజీల్లో 2,400 లెక్చరర్ పోస్టులు, 13 యూనివర్సిటీల్లో 1,800 అసిస్టెంట్ ప్రొఫెసర్ తదితర పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ, వీటి భర్తీకై వెంటనే నోటిఫికేషన్ జారీచేయాలని కృష్ణయ్య కోరారు. తెలంగాణవస్తే.. నిరుద్యోగులకు ఇంటికొక ఉద్యోగం వస్తుందని నిరుద్యోగులంతా ప్రాణాలకు తెగించి పోరాడారని, కానీ తెలంగాణ వచ్చిన తర్వాత మూడేళ్లు దాటినా ఉద్యోగాలు రాక ఆత్మహత్యలకు పాల్పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్‌ఎస్ ఎన్నికల వాగ్దానం ఇంటికొక ఉద్యోగం, కానీ కనీసం ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలు భర్తీచేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో 40 వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే భర్తీచేయకుండా 4,689 పాఠశాలలు మూసివేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. టీచర్లను భర్తీచేయకపోతే.. విద్యార్థులు రారని, విద్యార్థులు లేరనే సాకుతో పాఠశాలలు మూసివేయాలనే కుట్ర ఇందులో దాగివుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 30 వేలు, ఎయిడెడ్ పాఠశాలల్లో 4,500, ఆదర్శ పాఠశాలల్లో 2,200, కస్తూర్బా పాఠశాలలో 1,500 పోస్టులు ఇలా పెద్దఎత్తున ఖాళీగా ఉన్నాయన్నారు. వీటితోపాటుగా పిఇటి, క్రాఫ్ట్, డ్రాయింగ్ టీచర్లు, లైబ్రేరియన్ పోస్టులు, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు కూడా భర్తీచేయాలని ఆయన కోరారు. కెజి టు పిజి ఉచిత విద్య ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల తర్వాత కొనసాగుతున్న పాఠశాలల్లో టీచర్లనుకూడా భర్తీచేయడం లేదని విమర్శించారు. పెరుగుతున్న జనాభాకు తగ్గట్లు పాఠశాలలు పెంచేదిపోయి రద్దుచేయడం తగదన్నారు. రాష్ట్రంలో రిటైర్‌తో ఏర్పడ్డ 2 లక్షల ఉద్యోగాల భర్తీకై అదనపు బడ్జెట్ అవసరం లేదన్నారు. వీటికి కేటాయించిన బడ్జెట్ ఉందని, ఈ పోస్టులు భర్తీ చేయకుండా బడ్జెట్ మిగుల్చుకుని ప్రాజెక్టుల పేరుమీద కాంట్రాక్టర్ల పాలుచేస్తున్నారని కృష్ణయ్య విమర్శించారు. ఈ ముట్టడి కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణతోపాటు, సి.రాజేందర్, నిరుద్యోగ జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్, గొరిగే మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీ విజయాన్ని ఎవరూ ఆపలేరు: పద్మ

హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త: నంద్యాల ఉప ఎన్నికల్లో వైఎస్సార్సీ విజయాన్ని ఎవరూ ఆపలేరని వైఎస్సార్సీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ అన్నారు. బుధవారం వైఎస్సార్సీ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నిక పోలింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబే ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడం దారుణమన్నారు. సిఎం నుంచే ఆధికారులకు ఆదేశాలు వెళ్లడంపై ఎన్నికల సంఘం విచారణ జరపాలని ఆమె డిమాండ్ చేశారు. మంత్రులు కంట్రోల్ రూమ్‌లో ఉండి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు నంద్యాలలో ఎందుకు తీరుగుతున్నారన్నారు. సిఎం కనుసన్నలలోనే వ్యవహారం సాగుతుందన్నారు. ఎవరూ ఎన్నికలు కుట్రలు చేసినా వైఎస్సార్సీ విజయాన్ని ఆపలేరన్నారు. ఓటర్లు మరింత భారీగా పోలింగ్ పాల్గొన్నారన్నారు. పోలీసులు అధికారపక్షానికి తొత్తులుగా వ్యవహరించడం సరికాదన్నారు. గత రాత్రి శిల్పా మోహన్‌రెడ్డి ఏజెంట్ల విషయంలో దుర్మార్గంగా వ్యవహరించారన్నారు. ఆధార్ కార్డు చూపించినా చక్రపాణిరెడ్డిని నంద్యాల నుంచి పంపాలని చూశారన్నారు. ఎన్నికల సమయంలో సిఎం మీడియా సమావేశం నిర్వహించడం ఏమిటని, ఎన్నికల నియమావళి తెలియదా? అంటూ ప్రశ్నించారు. ప్రజలు అన్ని విషయాలూ గమనిస్తున్నారన్నారు.

బోర్డు తిప్పేసిన కన్సల్టెన్సీ కంపెనీ

రూ. 3 కోట్లకు పైగా నిరుద్యోగులకు కుచ్చుటోపీ



బోర్డు తిప్పేయడంతో సన్‌రైస్ టూర్స్ అండ్ కన్సల్టెన్సీ కార్యాలయం వద్దకు బుధవారం పెద్ద సంఖ్యలో చేరుకున్న బాధితులు

సనత్‌నగర్, ఆగస్టు 23, ప్రభాతవార్త: విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మబలికి నిరుద్యోగుల నుంచి కోట్లాది రూపాయల దండుకుని రాత్రికి రాత్రి బోర్డు తిప్పేసి నిరుద్యోగులకు కుచ్చుటోపీ పెట్టింది ఓ కన్సల్టెన్సీ. ఇది తెలుసుకున్న బాధితులు లబోదిబోమంటూ కన్సల్టెన్సీ కార్యాలయం వద్దకు చేరుకుని ఆందోళనకు ఉపక్రమించారు. ఈ ఘటన సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి బాధితుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. సనత్‌నగర్ జెక్ కాలనీలోని ఎస్‌వీఎస్‌ఎస్ నివాస్‌లోని 301 ఫ్లాట్‌లో ఈ ఏడాది కడప జిల్లా వల్లూరు మండలం యూ గణేష్‌పురానికి చెందిన శశిధరరెడ్డి అనే వ్యక్తి స్థానిక నివాసం ఎల్లారెడ్డి గూడా అని చెప్పుకుని ఇక్కడ సనరైస్ టూర్స్ అండ్ కన్సల్టెన్సీ పేరిట కార్యాలయాన్ని ప్రారంభించాడు. ఈ కార్యాలయంలో ఒక రిసెప్షన్ ఏర్పాటు చేసుకుని జార్జియా, కెనడా తోపాటు తదితర దేశాల్లో ఉద్యోగాలిప్పిస్తానంటూ ఒక దినపత్రికలో గత నెలలో ప్రకటనలిచ్చాడన్నారు. ఆ ప్రకటనలో జార్జియా, కెనడా తదితర దేశాల్లో హోటళ్లు, షాపింగ్ మాల్స్, మెకానిక్ షెడ్డులు, కార్యాలయాలు, సాఫ్ట్‌వేర్ సంస్థల్లో పనిచేయడానికి అభ్యర్థులు కావాలని, ఎటువంటి నైపుణ్యం లేకపోయినా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నాడు. ప్రతిరోజూ 8 గంటలు డ్యూటీ ఉంటుందని, నెలకు 1.5 లక్షల నుంచి రూ 3 లక్షల వరకు వేతనం ఉంటుందంటూ నిరుద్యోగులకు ఆశచూపాడు. పాస్‌పోర్ట్ ఉన్నవారు మాత్రమే తగిన విద్యార్హతపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నాడు. ఈ ప్రకటనను చూసిన ఎంతో మంది నిరుద్యోగులు ఉద్యోగాలకోసం సన్‌రైస్ కన్సల్టెన్సీని ఆశ్రయించారన్నారు. కొందరు అప్పటికప్పుడే పాస్‌పోర్ట్‌లకోసం ధరఖాస్తు చేసుకుని పాస్‌పోర్ట్‌లతో కన్సల్టెన్సీకి వచ్చారన్నారు. ఉద్యోగాలకోసం వచ్చిన వారికి తన పేరు శశిధరరెడ్డిగా, కొందరికి శ్రీనివాస్‌గా మరికొందరికి సంతోష్‌గా చెప్పాడన్నారు. మొదట ఐదు వేల రూపాయల తోపాటు దరఖాస్తులు తీసుకున్నాడని, ఆ తరువాత ఒక్కొక్కరి నుంచి రూ. 50 వేల నుంచి రూ. 1,50ల వరకు వసూలు చేసాడని బాధితులు ఆరోపించారు. కొందరికి జార్జియా, కెనడాలకు టూరిస్ట్ వీసాలను ఇచ్చాడని, అవి తీసుకుని బయలుదేరిన నిరుద్యోగులకు ఢిల్లీలో చేదుఅనుభవం ఎదురైంది. ఢిల్లీలోని ఆయా దేశాల రాయభార కార్యాలయాల్లో సంప్రదిస్తే.. ఉద్యోగాలకు చెల్లుబాటుకాని వీసాలని చెప్పి తిప్పిపంపారని, బాధితులు ఆరోపించారు. దీంతో వెనక్కి వచ్చిన బాధితులు జెక్ కాలనీలోని కార్యాలయానికి చేరుకుని చూసేసరికి కన్సల్టెన్సీ కార్యాలయానికి తాళం కనిపించింది. నిర్వాహకుడు శశిధరరెడ్డి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉండటంతో బాధితులు తాము మోసపోయామని గ్రహించి సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఈమేరకు కూకట్‌పల్లికి చెందిన బాధితుడు భానుప్రకాష్ ఫిర్యాదు మేరకు పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. సన్‌రైస్ టూర్స్ అండ్ కన్సల్టెన్సీ బారినపడి మోసపోయిన బాధితులు 200 మంది పైచిలుకు ఉంటారని సమాచారం. మొత్తం సుమారు 3 కోట్ల రూపాయల పైచిలుకు బాధితుల నుంచి సన్‌రైస్ టూర్స్ అండ్ కన్సల్టెన్సీ నిర్వాహకుడు వసూలు చేసినట్లు సమాచారం.

మట్టి గణపతులనే పూజించాలి: సత్యనారాయణరెడ్డి

హైదరాబాద్,ఆగస్టు 23, ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకు గాను మట్టి గణపతులను మాత్రమే పూజించాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. సచివాలయంలో బుధవారం చిన్నారులు, అధికారులు, ఉద్యోగులకు టిఎస్‌పిసిబి ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాలుష్యాన్ని అరికట్టేందుకు మట్టి గణపతులనే పూజించాలన్నారు. కాలుష్యం పెరిగిపోవడానికి మానవ తప్పిదాలు కూడా ఒక కారణమన్నారు. రసాయనాలతో కూడిన గణపతుల వల్ల కాలుష్యం పెద్ద ఎత్తున పెరిగిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఉప ఎన్నికను అత్యంత ఖరీదైన వ్యవహారంగా మార్చేశారు:

వైఎస్సార్సీ అధికార ప్రతినిధి అంబటి

హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త: ప్రజాస్వామ్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అపహాస్యం చేశారని, నంద్యాల ఉపఎన్నికలను అత్యంత ఖరీదైన వ్యవహారంగా మార్చేశారని వైఎస్సార్సీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు మండిపడ్డారు. బుధవారం వైఎస్సార్సీ కార్యాలయంలో మాట్లాడుతూ నంద్యాల ప్రజలు ధర్మం, న్యాయంవైపు నిలబడతారని ధర్మాని గెలిపిస్తారన్నారు. అధికార టిడిపి నాయకులు ఎన్ని దౌర్జన్యాలు చేసినా ఓటర్లు ప్రశాంతంగా ఓటేశారన్నారు. ప్రజల అభిప్రాయం ప్రపంచానికి తెలుస్తుందన్న భయంతోనే నంద్యాల ఉప ఎన్నికలను సిఎం ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేశారన్నారు. ఓడిపోతామన్న భయంతో చంద్రబాబు గుండెల్లో రైలు పరిగెడుతున్నాయని ఎద్దేవా చేశారు. డబ్బు విచ్చలవిడిగా పంచడం, ఇన్ని ప్రలోభాలకు గురి చేయడం ఎప్పుడూ చూడలేదని వాపోయారు. వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టే స్థాయికి సిఎం ఎదిగారో, దిగజారారో ప్రజలే చెప్పాలన్నారు. అమరావతిలో ఉన్నా, మనసంతా నంద్యాలలో ఉందన్నారు. కమాండ్ కంట్రోల్ రూం నుంచి ఆదేశాలు ఇస్తున్నారన్నారు. ఎక్కడ డబ్బులు పంచాలో, ఎవరిని ప్రలోభ పెట్టాలో స్వయంగా సిఎం చెప్పడం దారుణమన్నారు. చివరి నిమిషంలో దొంగ ఓట్లు వేయించే ప్రయత్నం చేయగా, ఎన్నికల పరిశీలకులు పట్టుకున్నాన్నారు. క్యూలో ఉన్న వారికి డబ్బులు పంచుతున్నారని, పోలీసులు చంద్రబాబు నాయుడి చెప్పుచేతల్లో ఉండే ప్రయత్నం జరుగుతుందని ఆరోపించారు. వైఎస్సార్సీ నాయకులపై టిడిపి నేతలు దాడులు చేస్తున్నా పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. అరాచకం సృష్టించి గెలవాలని ప్రయత్నిస్తున్నారని, ఓటమి భయంతో దాడులకు దిగుతున్నారని విమర్శించారు. దుర్మార్గమైన రాజకీయానికి విత్తు నాటిన వ్యక్తి చంద్రబాబని, డబ్బులుంటేచాలు గెలవవచ్చునన్నట్లుగా ఆయన వ్యవహరిస్తున్నారన్నారు. సిఎం నీతివ్యాఖ్యలు బ్రహ్మాండంగా చెబుతున్నారని, ఎన్నికలు వచ్చినప్పుడు దుర్మార్గమైన పద్ధతులు అవలంభిస్తున్నారన్నారు. చంద్రబాబు విధానాలపై ప్రజాస్వామ్యవాదులు ఖండించాలన్నారు.

తెలంగాణ ఎస్సీ ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్ రూ.21.63 కోట్లు విడుదల

హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త: ఎస్సీ ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌కు రూ.21.63 కోట్లను తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ అభివృద్ధిశాఖ మంజూరుచేసింది. ఈమేరకు బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. 2015-16 ఆర్థిక సంవత్సరం వరకు ఖర్చుచేయకుండా ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్న ఈ నిధులను 2017-18 ఆర్థిక సంవత్సరంలో విడుదల చేయడం జరిగింది. ఈ నిధులతో 9, 10 తరగతుల్లో చదువుతున్న ఎస్సీ విద్యార్థుల స్కాలర్‌షిప్ బకాయిలను క్లియర్ చేయడం జరుగుతుంది.

వార్త

స్వార్థం ఒక పుష్పక విమానం.
ఎన్ని కోర్కెలు తీరినా
ఇంకా ఒక కోర్కెకు స్థానం ఉంటుంది.
-బెర్నార్డ్ షా

చరిత్రాత్మక తీర్పు

సుదీర్ఘకాలంగా చర్చోపచర్చలకు వివాదాలకు తావిస్తున్న త్రిపుల్ తలాక్ చెప్పే విధానం చెల్లబోదని దేశఅత్యున్నత న్యాయస్థానం మంగళవారం చరిత్రాత్మకమైన తీర్పు వెలువరించింది. ఏ కోణంలో చూసినా ఈ పద్ధతి సరికాదని సుస్పష్టంగా తేల్చిచెప్పింది. ఇది రాజ్యాంగ విరుద్ధమే కాదు ఖురాన్ మూలసూత్రాలకు విరుద్ధమని రాజ్యాంగ ధర్మాసనం ఆ తీర్పులో పేర్కొన్నది. ప్రధాన న్యాయమూర్తితోసహాఐదుగురు న్యాయమూర్తులతో కూడిన అత్యున్నత ధర్మాసనం మూడు, రెండు మెజారిటీతో ఈ తీర్పు వెలువరించింది. దాదాపు పద్నాలుగు శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ ఆచారానికి ఈ తీర్పుతో తెరదించినట్లయింది. తీర్పును భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీతో సహా పలువురు కేంద్ర, రాష్ట్రాధినేతలు స్వాగతించారు. రాజకీయ పార్టీలు కూడా మద్దతుపలికాయి. మహిళలకు సమానహక్కు కోసం పోరాడుతున్న అనేక మహిళాసంఘాలు స్వచ్ఛందసంస్థలకు ఈతీర్పు ఎంతోబలాన్ని ఇచ్చింది. ప్రధానంగా బాధిత మహిళలకు ఇది గొప్ప ఊరట కల్పించిందనే చెప్పొచ్చు.


వాస్తవానికి మూడుసార్లు తలాక్ చెప్పి భార్య ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా వైవాహిక బంధం నుంచి తొలగిపోయే ఈవిధానానికి స్వస్తిపలికిన దేశాల్లో భారత్ మొదటిదికాదు. ఇప్పటికే పంతొమ్మిది దేశాలు ఈ విధానాన్ని రద్దు చేశాయి. దాదాపు తొంభైఐదు శాతంపైగా ముస్లిం జనాభా ఉన్న పాకిస్థాన్1961లోనే ముమ్మారు తలాక్ విధానాన్ని నిషేధించింది. భార్యకు విడాకులు ఇవ్వాలంటే భర్త ముందుగా న్యాయమండలి ఛైర్మన్‌కు, తన భార్యకు లీగల్ నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది. ఆ తర్వాత తొంభై రోజుల సమయం ఇస్తారు. ఈలోగా కౌన్సిలింగ్ ద్వారా కలిపే ప్రయత్నాలు కూడా చేస్తారు. అలాగే తొంభైశాతం ముస్లిం జనాభా ఉన్న ఇండోనేషియాలో తలాక్ ద్వారా విడాకులు తీసుకోవడం వీలుపడదు. ఇండోనేషియా వివాహ నిబంధనలలో ఆర్టికల్ 19 ప్రకారం విడాకులు కోరుకునే వ్యక్తి న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసుకోవాల్సి ఉంటుంది. ఇక దాదాపు తొంభైతొమ్మిది శాతం ముస్లిం జనాభా కలిగిన టర్కీలో కూడా ఇది ఏనాడో రద్దు అయిపోయింది. 1926లో స్విస్ పౌర సంస్కృతికి ఆదేశం ఆమోదముద్ర వేసింది. కుటుంబ వ్యక్తిగత వ్యవహారాల్లో మతచట్టాల ప్రమేయాన్ని ఇది నిషేధిస్తుంది. దీనిప్రకారమే తలాక్ విధానం రద్దు అయిపోయింది. తలాక్ విధానానికి సవరణలు చేసిన తొలిదేశం ఈజిప్టుగా చెప్పొచ్చు. 1929లోనే ఈ దేశంలో తలాక్ తలాక్ మధ్య తొంభైరోజుల వ్యవధి ఉండాలని నిబంధనలను విధించారు. అలాగే దాదాపు తొంభై శాతం ముస్లిం జనాభా కలిగిన బంగ్లాదేశ్‌లోనూ మూడుసార్లు తలాక్ చెప్పే విధానం చెల్లదు. ఇక శ్రీలంకలో కూడా అనేక సవరణలు చేశారు. భర్తముందుగా బంధువులు, స్థానికుల సమక్షంలో ఖాజీకి సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఆ జంట కలిసి ఉండేలా వారంతా ప్రయత్నం చేస్తారు. అది కుదరని పక్షంలో ముప్పై రోజుల తర్వాత విడాకులు ఇచ్చేందుకు అవకాశం ఇస్తారు. ఖాజీ ఇద్దరు సాక్షుల సమక్షంలో ఈ ప్రక్రియను చేపడతారు. అల్జీరియాలో తలాక్ చెప్పడం ద్వారా విడాకులు ఇచ్చే పద్ధతికి ఎప్పుడో స్వస్తి చెప్పారు. రాజీ ప్రయత్నాలు చేసిన తర్వాత కోర్టు మాత్రమే విడాకులు మంజూరు చేస్తుంది. ఇలా ఎన్నో దేశాలు ఆరేడు దశాబ్దాల క్రితమే ఈ విధానాన్ని రద్దు చేయడమో, సవరణలు చేయడమో జరిగి ఆయా దేశాల ముస్లిం మహిళలకు ఎంతో చేయూత నిస్తుంటే భారత్‌లో మాత్రం కేవలం మూడుసార్లు తలాక్, తలాక్, తలాక్ అంటూ చెప్పి ఒక్కక్షణం పాటులో వైవాహిక బంధాలను తెగతెంపులు చేసుకొనే విధానం కొనసాగుతుండడం అత్యంత దురదృష్టకరం, బాధాకరం. సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో పరిస్థితి ఎంతవరకు వచ్చిందంటే వాట్సప్‌లోనో, సెల్‌ఫోన్‌లో మెసేజ్ ద్వారానో ఈ మూడుసార్లు తలాక్ చెప్పే విధానాన్ని పాటించి భార్యలకు విడాకులు ఇచ్చేస్తున్నారు. వాట్సప్, స్పీడ్‌పోస్టు ద్వారా తమకు తలాక్ చెప్పేసి చేతులు దులిపేసుకుంటున్న భర్తల తీరుకు తొలుత కృంగిపోయిన ఆ ఐదుగురు మహిళలు అనేక ఇబ్బందులు ఎదుర్కొని చివరకు న్యాయస్థానం తలుపు తట్టారు. తమ జీవితాల్లో అల్లకల్లోలం రేపిన తలాక్‌కు వ్యతిరేకంగా వారు సర్వోన్నతన్యాయస్థానం మెట్లెక్కారు. న్యాయం జరుగుతుందన్న అపార విశ్వాసం, సంకల్పం వారిని ముందుకు నడిపించింది. చివరకు సాటి మహిళలందరిని 'కరదీపిక'కు కారకులై చరిత్ర సృష్టించారు. ఆ అద్భుత విజయాన్ని సాధించారు.

కేవలం ఒక లేఖ ద్వారా తలాక్ పంపడంతో ఉత్తరాఖండ్‌లోని కాశీపూర్‌కు చెందిన సాయిరాభాను మొట్టమొదట సర్వోన్నతన్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఆ తర్వాత నలుగురు ఆమెతో కలిసి ఈ న్యాయపోరాటం కొనసాగించారు. ఈ అన్యాయంపై ఐదుగురు మహిళలు జరిపిన సుదీర్ఘన్యాయపోరాటానికి అంతిమ విజయం లభించింది. ఐదుగురు విభిన్నమతాలకు చెందిన న్యాయమూర్తుల ధర్మాసనం ఈ విషయంలో వాదనలు, ప్రతివాదనలు ఎన్నో విని తమతమ అభిప్రాయాలను సుస్పష్టంగా పేర్కొన్నారు. ఈ వాదనలు కూడా అటు ప్రభుత్వపక్షాన, ఇటు కక్షిదారుల తరపున వాదించడానికి న్యాయకోవిదులు అత్యున్నతస్థాయి న్యాయాధికారులు రంగంలోకి దిగి ఎవరి వాదనలు వారు వినిపించారు. అయితే సుప్రీం తీర్పు ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఉన్న చట్టాలతోనైనా, అవసరం అయితే మరింత పకడ్బందీగా కొత్తచట్టం తీసుకొచ్చి అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేస్తేనే పొరుగు దేశాల్లోలాగా ఈ దురాచారం అంతం కాదు.

> "ప్రతి పౌరుడు దేశం తనదని అనుకుని పనిచేయాలి. అందరూ వృద్ధిలో భాగం పంచుకుంటేనే దేశం అభివృద్ధి చెందుతుంది."
>
> ■ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ



> "విశాల జనహితాన్ని కాంక్షించడమేతప్ప అమెరికాలో పక్షపాతం, దురభిమానం, ద్వేషాలకు తావులేదు."
>
> ■ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



ప్రజావాక్కు



హాయిగా నవ్వండి

మానవులకు దేవుడిచ్చిన అపురూపమైన గొప్పవరం 'నవ్వు'. ఈ భాగ్యం మానవాళికి మాత్రమే దక్కింది. హాయిగా నవ్వడం వల్ల లెక్కలేనన్ని ప్రయోజనాలున్నాయి. మనసారా నవ్వితే ఆయువు పెరిగి శారీరక ఆరోగ్యం చేకూరి చలాకీగా ఉండటంతో ఒత్తిడిలు దరి చేరవు. ప్రతిరోజు కనీసం 20 నిమిషాలు నవ్వగలిగితే మనలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. మానసిక ఆందోళనను మటుమాయం చేసి మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది. అంతేకాదు శత్రువులను కూడా మిత్రులుగా మార్చే గుణం ఈ నవ్వుకి ఉందంటే అతిశయోక్తికాదు. అవకాశం వచ్చినప్పుడల్లా హాయిగా నవ్వి చూడండి. మీకు తెలియకుండానే అధిక రక్తపోటు అదుపులోకి వచ్చి ఒత్తిడి హార్మోన్లు తగ్గుతాయి. దాంతో గుండెజబ్బులు దూరం అవుతాయి. మనిషికి నవ్వు అద్భుతమైన టానిక్. నవ్వడం వల్ల శరీరానికి, మనసుకు ఎంతో మేలు కలుగుతుంది. శరీరంలో పేరుకుపోయిన మలినాలన్ని తొలగిపోతాయి. హాయిగా నవ్వగలిగే వారి ముఖం ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటుంది. అంతేకాదు నవ్వుకు రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరిచే గుణం ఉంది.

● కాయల నాగేంద్ర, హైదరాబాద్

ఉత్తములనే గుర్తించాలి

అత్యుత్తమ ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణన జన్మదిన సందర్భంగా ఏటా జాతీయ స్థాయిలోను, రాష్ట్రస్థాయిలోను, జిల్లా, మండల స్థాయిలలోనూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను టీచర్లకు ఇవ్వడం పరిపాటి. అయితే ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక విధానం వివాదాలకు తావులేకుండా, పారదర్శకంగా ఉండాలి. ఎవరైతే నిత్యం అంకితభావంతో పనిచేస్తూ కుటుంబం కంటే మిన్నగా విద్యార్థుల సేవలోనే ఉంటూ, విద్యార్థులను చదువులోను, నైతికంగాను గొప్పగా చేయడానికి ప్రయత్నించే వారినే ఎంపిక చేయాలి. కాని అవార్డువచ్చిన వారినిచూసి, వీరా ఉత్తమ ఉపాధ్యాయులు అని విద్యార్థులు ఆశ్చర్యపోయేలా ఉండరాదు.

● సరికొండ శ్రీనివాసరాజు, హైదరాబాద్

వృధాకానున్న నిధులు

రాష్ట్ర ప్రభుత్వం చేతికి ఎముకలేనట్లుగా అన్ని కులాలకు, మతాలకు భూ కేటాయింపులు చేస్తూ అధికంగా నిధులు కేటాయిస్తూ తమ ఉదారతను చాటింపు చేసుకుంటూ అనేక నిర్ణయాలు చేస్తోంది. ఈ కేటాయింపుల వల్ల సమాజానికి ఒనగూడే ఉమ్మడి ప్రయోజనం అంటూ ఏమీ ఉండదు. సరికదా కులాలు, మతాలు బలంపుంజుకొని వారి వారి ఆధిక్యత కోసం వ్యర్థమైన ప్రయత్నాలు సాగిస్తూ సఖ్యతలేని, ఐక్యత లేని సమాజానికి బాటలు వేసుకుంటూ బలపడేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు సాగించేందుకు అవకాశాలు కల్పించడంఅవుతుంది. ఇది ఆరోగ్యకరమైన పరిణామం కాదనే చెప్పొచ్చు. ప్రభుత్వం ఈ కేటాయింపుల విషయంలో సమగ్రమైన పరిశీలనలను గావించి ఉద్యోగ కల్పనకై దృష్టిసారిస్తూ, పేదరిక నిర్మూలనకు ప్రణాళికలు చేస్తూ అందుకు ఈనిధుల్ని వినియోగించాలి.

● బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

డిటెన్షన్ విధానం వద్దు

కేంద్ర ప్రభుత్వం పాఠశాలల్లో డిటెన్షన్ విధానాన్ని వర్తింపచేయడానికి రంగం సిద్ధం చేస్తోంది. దీని వల్ల 5,8 తరగతుల పిల్లలు సామర్థ్యాలు సాధించకపోతే తిరిగి అదే తరగతి చదవాల్సి ఉంటుంది. దీనివల్ల డ్రాప్‌అవుట్స్ పెరిగి, విద్యార్థులు బాలకార్మికులుగా తయారయ్యే అవకాశముంది. కేంద్ర మంత్రివర్యులు జవదేకర్ ఇట్లాంటి విషయాలను గమనంలో ఉంచుకొని చట్టంలో కొన్ని వెసులుబాట్లు ఉంచాలి. డిటెన్షన్ విధానంతో అందరికీ విద్య అందించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం వైదొలగుతున్నట్లు అన్పిస్తోంది. దీన్నినిజంగా అమలు చేస్తే నైపుణ్యం లేని బాలకార్మికులు విపరీతంగా తయారవుతారు. ఇప్పటికే రకరకాల కారణాల వలన బడి వయసు పిల్లలు బడిలో కాకుండా పనిలో ఉంటున్నారు. టీ కొట్లలో, ఇటుక బట్టీల్లో బాలకార్మికులుగా కొలువు దీరుతున్నారు. దీనికి కారణంప్రభుత్వ అస్తవ్యస్థ విధానాలే. ఇలాంటి పరిస్థితుల్లో బోడిగుండుపై తాటికాయపడ్డ సామెత చందంగా డిటెన్షన్ విధానాన్ని ప్రవేశపెడతామంటున్నారు.

● జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

కరెన్సీ నోట్లను పంచండి

వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా భక్తులు, నిర్వాహకులు వినాయకునికి కరెన్సీ నోట్లతో అలంకరిస్తారు. గతంలో ఇలాంటిది లేదు. రెండు, మూడేళ్ల నుంచి ఇలాంటి సంప్రదాయం కనిపిస్తోంది. సమాజంలో సంపద పెరిగిపోవడంతో ఇలాంటి కొత్త పోకడలు వస్తున్నాయి. లక్షల కరెన్సీతో వినాయక మండపాలను తయారు చేసి తమ పెద్దరికాన్ని చాటుకుంటున్నారు. ఇది వారి గొప్పతనమని,ప్రిస్టేజ్ అని మురిసిపోతున్నారు. వినాయక విగ్రహాలకు, మంటపాలకు అలంకరణగా ఉంచిన కరెన్సీ నోట్లను నిమజ్జనం అనంతరం పేదవారికి, అనాధలకు వయోవృద్ధులకు దానం చేస్తే హుందాగా ఉంటుంది. మొత్తంగా కాకున్నా కనీసం అందులో సగభాగమైనా దానధర్మాలు చేస్తే వారికి ముక్తి, మోక్షం లభిస్తాయని హిందూ పురాణాలు తెలియచేస్తున్నాయి. అలా చేస్తే మన పండగల్లోని అంతరార్థం నెరవేరినట్లవుతుంది.

● పి.శ్రీనివాస్, నల్గొండ

ప్రజాధనం వృధాచేయకండి

విశాఖపట్నంలో ఒకసారి ప్రజలకు పట్టాలు పంపిణీ చేసే సభకు సుమారు రెండు కోట్ల డెబ్బై లక్షలు ఖర్చు పెట్టారంటా. తూతూ మంత్రంగా వందిమాగదులతో అద్దె విమానాలు, హెలికాప్టర్లతో ఇతర దేశాలకు, రాష్ట్రంలో తిరగడానికి ఐదేళ్లల్లో ప్రజాధనం ఎంత వృధా చేశారోఈ సభను చూస్తే అర్థమవుతుంది. ఇలాంటి విచ్చలవిడి ఖర్చులు చూసి అధికారులే ఆశ్చర్య పోతున్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో కూడా కమిషన్లు గిట్టుబాటు అవుతున్నట్లు నాయకుల కార్యకర్తలు అంటున్నారు. ఇలా ప్రతి సభకు, సమావేశానికి కోట్లరూపాయలు ఖర్చుచేస్తూ ప్రజాధనాన్ని వృధాచేసే నాయకులు మాకు అవసరం లేదని ప్రజలు త్వరలోనే చెప్పే పరిస్థితి వస్తుంది. ఇలాంటి పరిస్థితి రాకుండా నాయకులు జాగ్రత్త పడాలి.

● ఎల్. రాజేంద్ర భూపతి, విశాఖజిల్లా

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

పసిపిల్లలను బలిగొంటున్న క్షయ మహమ్మారి

మోహన్‌రావు

క్షయరోగం వల్ల భారతదేశంలో అనేక వేల మంది పసిపిల్లలు మృతి చెందుతున్నారు. 2015లో 55వేల మంది కిపైగా పిల్లలు చనిపోయారని లాన్సెట్ అధ్యయనం వెల్లడించింది. 2015లోనే ప్రపంచవ్యాప్తంగా 15ఏళ్ల లోపు పిల్లలు దాదాపు ఒక మిలియన్‌కుపైగా మృతిచెందారు. పిల్లల్లో క్షయవ్యాధి లక్షణాలను గుర్తించడం ఒకసమస్యగా తయారైంది. పసిపిల్లలు ఎక్కువగా ఈ వ్యాధికి గురయ్యే ప్రమాదం ఉన్నప్పటికీ అయిదేళ్లలోపు పిల్లలు ఎంతమంది మృత్యువాత పడుతున్నారో అంచనాలకు అందడం లేదు. 2015లో మొత్తం 217 దేశాల్లో 14 ఏళ్లలోపు బాలలు 2,39,000 మంది మృతిచెందారని అంచనాగా తెలుస్తోంది. వీరిలో 80 శాతం మంది అయిదేళ్లలోపు వయస్సు వారే. దీన్నిబట్టి చిన్నపిల్లల మరణానికి దారితీసే 10 కారణాల్లో క్షయవ్యాధి ఒకటని బ్రిటన్‌లోని షెఫీల్డు యూనివర్సిటీకి చెందిన పెటెడాడ్ చెప్పారు. ఈ మరణాల్లో 96 శాతం క్షయపీడితులయిన పిల్లలకు సరైన వైద్య చికిత్స అందకపోవడమేనని ఆయన వివరించారు. వైద్యచికిత్స సౌకర్యాలు బాగా అభివృద్ధి చేస్తే ఈ మరణాల సంఖ్య బాగా తగ్గుతుందని అన్నారు. ఎక్కువశాతం మరణాలు ఆఫ్రికా, ఆగ్నేయాసియాలకు చెందినవే. ఐదేళ్ల నుంచి 15 ఏళ్ల లోపు వారే మరణిస్తున్నారు. భారత్, నైజీరియా, చైనా, ఇండోనేషియా, కాంగో దేశాలలోనే ఈ మరణాలు ఎక్కువ సంఖ్యలో సంభవిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రస్తుతం రూపొందించిన జాబితాలో 30 దేశాలలో క్షయ రోగులు అధిక సంఖ్యలో ఉన్నారని వెల్లడయింది.

2025నాటికి క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించాలన్న సంకల్పంతో కొన్ని రోజుల్లో కేంద్ర ప్రభుత్వం సమగ్రప్రణాళికను రూపొందించనున్నది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2030 నాటికి క్షయవ్యాధిని నిర్మూలించాలన్న ఆశయంతో ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ పెట్టుకున్న లక్ష్యంకన్నా అయిదేళ్ల ముందుగానే ఈ లక్ష్యాన్ని నెరవేర్చాలన్న పట్టుదలతో కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. అయితే క్షయ రోగులకు వైద్యచికిత్స పూర్తిగా అందించేందుకు కావలసిన మౌలిక సౌకర్యాలు ప్రస్తుతం లోపించాయి. క్షయ బాగా ముదిరిన రోగులు కుటుంబాల ఉదాసీనతకు గురవుతున్నారు. ఈ పరిస్థితిని తట్టుకోలేక ఆఖరిదశలో ఉన్న క్షయరోగులు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. ఈ దశలో మల్టీడ్రగ్ రెసిస్టెంట్(ఎండిఆర్), డ్రగ్‌రెసిస్టెంట్(ఎక్స్‌డిఆర్) స్థాయిలో ఉన్న రోగులు అంటే ఎలాంటి మందులకు చికిత్సకు లొంగనిదుర్భరస్థితిని ఎదుర్కొంటున్న క్షయరోగులకు ఆరోగ్యభద్రత కల్పించడం ఆస్పత్రులకు తీరని సమస్యగా వెంటాడుతోంది. దేశంలో ఛాతీ ఆస్పత్రుల్లో పెద్దదైన ఛాతీ ఆస్పత్రి హైదరాబాద్‌లో ఉన్నప్పటికీ చరమాంకంలో ఉన్న క్షయరోగులకు ప్రత్యేకమైన సౌకర్యాలు ఏవీ లేకపోవడం గమనార్హం. వీరికి ఆర్థికపరంగా, పోషకాహార సౌకర్యాలపరంగా తగిన సహకారం లేకుంటే కేంద్ర ప్రభుత్వం ఆశించిన లక్ష్యం నెరవేరడం కష్టం అన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ రోగుల ఆరోగ్య భద్రత విషయంలో అత్యంత శ్రద్ధ అవసరం. అదే విధంగా వ్యాధిని నియంత్రించే సమగ్ర యంత్రాంగం కూడా అవసరం. దురదృష్టవశాత్తు ఇలాంటివేవీ హైదరాబాద్ వంటి నగరాల్లో ఎక్కడా కనిపించడంలేదు. నివారించలేని రోగకారక బ్యాక్టీరియా ప్రభావంతోక్షయ రోగులుకుమిలిపోతున్నారు.

భారత్‌తోపాటు స్వల్ప, మధ్యతరహా ఆదాయాలు గల దేశాల్లో ఎక్కువమందినయంచేయలేని 'ఎక్స్‌డిఆర్'క్షయతో పీడితులవుతున్నా సరైన వైద్యం అందక ఆస్పత్రుల నుంచి వెంటనే ఇళ్లకు పంపించివేయడమవుతోందని జెనీవా కేంద్రంగా ఉన్న ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన డాక్టర్ ఎరిక్ ఎల్‌క్రేకొర్ ఆవేదన వెలిబుచ్చారు. ఈ రోగులు ఇళ్లకువెళ్లిన కొద్దికాలంలోనే చనిపోవడం జరుగుతోంది. అంతేకాక వీరివ్యాధి మరి కొందరికి సోకే ప్రమాదం ఏర్పడుతోంది. ఈ కారణంగా ఎక్స్‌డిఆర్ క్షయ పీడితులకు వైద్య చికిత్స పూర్తిగా చేయడం అవసరం. 'ఎండిఆర్‌టిబి' ప్రపంచ మానవాళికి ముప్పు తెచ్చే వ్యాధిగా ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది. అయితే జాతీయస్థాయిలో క్షయ నిర్మూలనకు ప్రణాళికలో కొన్ని సవరణలు చేయాల్సిన అవసరంపై భారతదేశం ఉదాసీనతగా వ్యవహరిస్తోందన్న విమర్శలు వస్తున్నాయి. మందులకు ఏ మాత్రం లొంగని మొండిక్షయవ్యాధి చాలా వేగంగా విస్తరించే ప్రమాదం ఉంది. క్షయ రోగులకు కొత్తమందులు అందించడం ప్రయాణానికి, వారిపోషణకు తగిన ఆర్థికసాయం, వ్యాధి నియంత్రణకు అవసరమైన వైద్యచికిత్స, ఇతర సామాగ్రి సమకూర్చకపోతే ఈ వ్యాధి మిగతా వారికి కూడా వేగంగా విస్తరిస్తుందని ఉన్నతస్థాయి అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయాలన్నీ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు రాష్ట్ర క్షయ విభాగం అధికారులకు వివరించామని వారు పేర్కొన్నారు. అమెరికాకు చెందిన ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డిఎ) బెడక్విలిన్, డిలామనిక్ మందులను అంగీకరించింది. ఆ మందులు క్షయరోగు లందరికీ అందుబాటులో ఉంచాలి. కానీ కేవలం చాలా తక్కువ మందికే ఈ మందులు లభిస్తున్నాయి. తెలంగాణ లో ఏటా 45,160 టిబి కొత్త కేసులు నమోదవుతున్నాయి. వీటిలో 1722 నయంకాని కేసులు, చాలా కేసులు ఎండిఆర్‌టిబి కిందకు వస్తాయి. ఈ తరహా క్షయ రోగులను కుటుంబీకులు దూరంగా ఉంచుతున్నారు. 2013లో భారతదేశంలో దాదాపు 2.7మిలియన్ క్షయరోగులు ఉండేవారు. ప్రపంచస్థాయిలో ఇది 23శాతం. ప్రపంచంలో రోగుల్లో 27శాతం మంది అంటే 7,60వేల మంది ప్రయివేట్ రంగంలోనైనా క్షయవ్యాధి నివారణకు నోచనివారుగా తేలింది. 2.7మిలియన్ క్షయ రోగుల్లో 72శాతంమంది మాత్రమే రివైజ్‌డ్ నేషనల్ ట్యూబర్క్యులోసిస్ కంట్రోలు ప్రోగ్రాం పరిధి కిందచికిత్స పొందగలుగుతున్నారు. 60 శాతానికి పైగా క్షయరోగులుగా గుర్తించబడ్డారు. 53శాతం మంది చికిత్సకు నమోదుఅయ్యారు. 45శాతం మందిచికిత్స పూర్తిగా తీసుకోగలిగారు. ఈ మొత్తం 2.7 మిలియన్ క్షయ రోగుల్లో 39 శాతం బాగా కోలుకోగలిగారు. ఈఅధ్యయన వివరాలు అక్టోబర్ 25న పిఎల్ఓఎస్ మెడిసిన్ మేగజీన్‌లో ప్రచురణ అయ్యాయి. ఈ చికిత్స పరిధి నుంచి తప్పించుకున్న 27శాతం మంది ప్రయివేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందడంకానీ లేదా పొందుతుండడంకానీ జరుగుతోంది. ఈ విధంగా చికిత్సపొందని క్షయరోగులు జనాభా ఎంత మందో తెలుసుకోడానికి ప్రపంచ ఆరోగ్యసంస్థ అధ్యయనం జరిగింది. ఒక అంచనాకన్నా ఎక్కువ సంఖ్యలో వీరున్నారని తేలింది. ప్రభుత్వ ఆస్పత్రులకువచ్చిన దాదాపు ఐదులక్షలమంది రోగులు ప్రభుత్వ ఆస్పత్రుల కువచ్చినా సరిగ్గాపరీక్షించుకోకపోవడం కానీలేదా చికిత్స ప్రారంభించక ముందేవారు తప్పుకోవడం జరిగినట్టు అంచనాగా తెలుస్తోంది. ❐

బహుముఖ ప్రజ్ఞాశాలి దేవులపల్లి

అంపశయ్య నవీన్

కవిగా, రచయితగా, పాత్రికేయుడుగా, పరిపాలనాదక్షుడుగా ప్రసిద్ధి గాంచిన దేవులపల్లి రామానుజరావు వరంగల్‌లో ఆగస్టు 25, 1917లో జన్మించారు. ఈ సంవత్సరం అంటే 2017లో మనం ఆయన శతజయంతి ఉత్సవాలను జరుపుకుంటున్న సందర్భంగా తెలంగాణాలో ఆయన సాహిత్య, సాంస్కృతిక రంగాలకు చేసిన సేవల్ని గుర్తుచేసుకోవడం సముచితంగాఉంటుంది. ఎన్నో సాహిత్య సాంస్కృతిక ఉద్యమాల రథసారధిగా, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, ఆంధ్ర సారస్వత పరిషత్తు లాంటి విశిష్ట సాహిత్య సంస్థల నిర్వాహకుడుగా, జీవితాంతం సేవామయ జీవితం గడిపిన బహుముఖ ప్రజ్ఞాశాలి దేవులపల్లి రామానుజరావు. రామానుజరావు మద్రాసు విశ్వవిద్యాలయం నుండి, బి.ఏ నాగపూర్ విశ్వవిద్యాలయం నుండి ఎల్.ఎల్.బి డిగ్రీలను పొందారు. వీరు 1937 నుండి రచనా వ్యాసంగంలో మునిగిపోయారు. ఆరోజుల్లో తెలుగుభాష పరిస్థితి చాలా దయనీయంగా ఉండేది. ఆసఫ్‌జాహీలు హైదరాబాద్ సంస్థానాన్ని పరిపాలిస్తున్న కాలంలో ఉర్దూ రాజభాషగా ఉండటంతో తెలుగు భాష తీవ్రమైన నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురైంది. పాఠశాలల్లోను, కాలేజీల్లోనూ ఉర్దూయే బోధనా భాషగా ఉండేది. పరిపాలనంతా ఉర్దూ భాషలోనే జరుగుతుండేది. సమాజంలోని ఉన్నత వర్గాల వారందరూ ఉర్దూలోనే మాట్లాడుతుండేవాళ్లు. ముస్లిం నవాబుల పద్ధతిలోనే దుస్తులు ధరించేవారు.

ఉన్నతవర్గాల వారందరూ తెలుగులో మాట్లాడటాన్ని అవమానంగా భావించేవారు. కింది వర్గాల వారు, శ్రమజీవులు మాత్రమే మాట్లాడే భాషతెలుగు అనేఅభిప్రాయం అటుముస్లిం పరిపాలకులలోనూ, ఇటు హిందూ ఉన్నత వర్గాల వారిలోనూ ఉండేది. అలాంటి పరిస్థితుల్లో దేవులపల్లి రామానుజరావులాంటి తెలుగు భాషాభిమానులు 'నిజాం రాష్ట్రంలో తెలుగు సాహిత్యదీపం ఆరిపోకూడదు అనే ఉద్దేశ్యంతో 1945-46లో వరంగల్‌లో కొందరు మిత్రుల సహకారంతో 'శోభ' అనే పత్రికను స్థాపించారు. మొదట వరంగల్ నుండి, ఆ తర్వాత హైదరాబాద్ నుండి 'శోభ' కొంతకాలం వెలువడింది. 1946-47 సంవత్సరాల్లో 'గోలకొండ' పత్రిక దినపత్రికగా మారిన తర్వాత ఆ పత్రికకు సంపాదకుడిగా పనిచేసిన సురవరం ప్రతాపరెడ్డి అనారోగ్యం కారణంగా తన స్వగ్రామానికి వెళ్లిపోయాక దేవులపల్లి రామానుజరావు ఆ పత్రిక సంపాదకత్వ బాధ్యతను స్వీకరించారు. ఈ విషయంలో ఆయనకు నూకల నరోత్తమరెడ్డి సహసంపాదకుడిగా ఉంటూ వీరిద్దరి నేతృత్వంలో గోలకొండ పత్రిక తెలంగాణా ప్రాంతంలో తెలుగు భాషను రక్షించడంలోనూ, యేడో నిజాంరాజు నిరంకుశత్వాన్ని ఎదిరించడంలోనూ ఒక ప్రబలమైన శక్తిగానిలిచింది. మొదట 'గోలకొండ' పత్రిక వారపత్రికగా ప్రారంభమై ఆ తర్వాత దినపత్రికగా మారాక దాదాపు రెండు దశాబ్దాలపాటు ఆ పత్రికలో రామానుజరావు రాసిన సంపాదకీయాలు పాఠకలోకాన్ని ఎంతగానో ఉత్తేజితుల్ని చేశాయి.

హైదరాబాద్ నగరంలో తెలుగుభాష పరిరక్షణ కోసం స్థాపించబడిన 'ఆంధ్ర సారస్వత పరిషత్తు'ను పెంచి పోషించింది రామానుజరావుగారే. ఆంధ్ర సారస్వత పరిషత్తు ద్వారా ఎందరో తెలంగాణ రచయితలు రచించిన పుస్తకాల ప్రచురణ జరిగింది. అలాగే ఎన్నో సాహిత్య సమావేశాలు, కవి సమ్మేళనాలు జరుగుతుండేవి. హైదరాబాద్ బొగ్గులకుంటలోని ఆంధ్రసారస్వత పరిషత్తు(ఇప్పుడది తెలంగాణ సారస్వత పరిషత్తు'గా మారిన విషయం తెలిసిందే) ఈ నాటికి కూడా తెలంగాణ రచయితలందరికి ఒక కూడలిగా పనిచేస్తున్నదంటే అందుకు రామానుజరావు లాంటి తెలంగాణ వైతాళికులు ఆనాడు చేసిన కృషి కారణం. ఇరవయ్యో శతాబ్దపు ప్రారంభంలోనే తెలంగాణలో రావిచెట్టు రంగారావు, గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, కాళోజీ నారాయణరావు, వట్టికోట ఆళ్వారుస్వామి లాంటి మహామహులతో ప్రారంభమైన గ్రంథాలయోద్యమంలో రామానుజరావు ఉత్సాహంగా పాల్గొన్నారు. వరంగల్‌లో 'శబ్దాను శాసన ఆంధ్ర భాషానిలయం' అనే గ్రంథాలయాన్ని రామానుజరావే స్థాపించారు.



నేడు రామానుజరావు శతజయంతి ఉత్సవం

రామానుజరావును ఆనాటిప్రభుత్వం రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ చేసింది. రెండు సంవత్సరాలపాటు ఆయన రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి కొద్ది రోజులు ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్‌గా కూడా ఆయన పనిచేశారు. 1962లో రవీంద్రనాథ్ టాగోర్ శతజయంతి ఉత్సవాలుజరిగినప్పుడు ఆ ఉత్సవాలు జరిపే కమిటీకి రామానుజరావు సెక్రటరీగా నియమితులయ్యారు. అప్పుడు టాగోర్ రచనలపై ప్రచురించబడిన సావనీర్‌కు వారు సంపాదకుడిగా పనిచేశారు. రామానుజరావు చేసిన ఈ సేవలన్నీ ఒక ఎత్తైతే ఆయన సాహిత్యకారునిగా చేసిన సేవ ఒక ఎత్తవుతుంది. సాహిత్యకారుడిగా ఆయన అనేక గ్రంథాలు రచించారు. ఆయన రచనలన్నీ సరళ గ్రాంధికంలోనే రచించబడినాయి. ఆయన రచించిన గ్రంథాల్లో ముఖ్యమైనవి సారస్వత నవనీతము (సాహిత్య విమర్శ), హైదరాబాద్‌లో స్వాతంత్ర్యోద్యమము (సమకాలీన రాజకీయాలు) తెలుగుసీమలో సాంస్కృతిక పునరుజ్జీవనం(సంస్కృతి) ఉర్దూ సాహిత్యచరిత్ర (తెలుగులో) పచ్చతోరణం -కవితా సంకలనం, తెలంగాణ జాతీయోద్యమాలు (సమకాలీన సంఘటనలు), నారేడియో ప్రసంగాలు, సాహిత్యోపన్యాసాలు (సాహిత్యవిమర్శ). బాలల కోసం సృష్టించబడిన బాలసాహిత్యం మనదేశం, తెలుగుదేశం, గౌతమబుద్ధుడు, జవహర్లాల్ నెహ్రూ. సాహిత్య విమర్శకుడిగా ఆయన ప్రతిపాదించిన కొన్ని ప్రతిపాదనలు చాలా ముఖ్యమైనవి. ఆంధ్ర మహాభాగవతాన్ని రచించిన పోతన్నను విమర్శకులందరూ భక్తకవిగానే చూశారు. కానీ రామానుజరావు పోతన్నను శృంగార కవిగా నిరూపించే ప్రయత్నం చేశారు. సాధారణంగా శ్రీనాథున్ని శృంగారకవి అనీ, పోతన్నను భక్తకవి అని చెబుతుంటారు. కానీ పోతన్న శ్రీనాథునికంటే ఎక్కువ శృంగార రసాన్ని తన రచనల్లో చిత్రించాడనీ, ఆంధ్ర కవులలో పోతన్నే శృంగార కవుల్లో అగ్రగణ్యుడని రామానుజరావు తను రచించిన విమర్శనావ్యాసాల్లో నిరూపించారు. పోతనఅరవై తీరుల శృంగారాన్ని చిత్రించాడనీ, రుక్మిణీ-కృష్ణుల కేళీ విలాసములలో గోపికల విహార ఘట్టాలలో పోతన చిత్రించిన శృంగారరసాన్ని గమనిస్తే ఈ విషయం తేటతెల్లమవుతుందని అంటాడు రామానుజరావు. విశ్వనాథ వారి కిన్నెరసాని పాటల్ని గురించి రాస్తూ 'కిన్నెరసాని(ప్రవాహం) ఆవు పొదుగున పాలధార కట్టినట్లుంటుం'దంటాడు. పద్యరచనల మీదనే కాకుండా కొత్తగా వచన సాహిత్యంలో చేరిన నవలా సాహిత్యాన్ని గూర్చి కూడా రామానుజరావుకు చక్కని అవగాహన ఉందని ఆయన దాశరథి రంగాచార్య నవల 'చిల్లర దేవుళ్ళు'కు రాసిన ముందుమాట స్పష్టం చేస్తుంది. 'దాశరథి రంగాచార్యుల వారు కొందరు వ్యక్తుల జీవితాలను కాక అప్పటి సమాజానికి ప్రతిబింబమైన సంపూర్ణ గ్రామ జీవితమునే కథా వస్తువుగా స్వీకరించడంతో వీరికి రచనా ప్రాంగణం విస్తృతమై సమగ్రమైన విషయ నివేదనకు ఉపకరించింది. ఉదాహరణకు ఒక గ్రామానికి రెడ్డి, కరణం, రైతు, కోమటి, చాకలి, మంగలి, మాల మాదిగలు ముఖ్యులు. గ్రామ జీవితానికి సప్తాంగముల వంటివారు. వీరు ఆలంబనగా నడుచు గ్రామ వ్యవస్థను ప్రదర్శించు శ్రీ రంగాచార్యులు ఈ వ్యవస్థకు పడికట్టురాళ్ల వలె ఉన్నకొన్ని అమానుషములైన ఆచారాలను, దారుణములైన అధికార లాంఛనాలను మిక్కిలి మెలకువతో ప్రదర్శించగలిగారు. ఉదాహరణకు వెట్టి, బేగారి మొదలైన కట్టుబాట్లే కాక ఆడబాపను కూడా ప్రవేశపెట్టి క్రూరమైన ఆ దాస్యమును ప్రదర్శించినారు. ఎంతటి ఉద్రేకపూరితమైన విషయమైనను సరే, దాని భయంకర స్వరూపాన్ని చిత్రించుటలో వీరు మంచి నేర్పును చూపారు' అంటాడు రామానుజరావు 'చిల్లరదేవుళ్లు' నవలకు రాసిన ముందుమాటలో. ఆయన అన్నట్టు 'నిన్నటి యథార్థం నేటి చరిత్ర. ఈ చరిత్రను ఈ నవలలో శ్రీ రంగాచార్యులవారు రసవంతముగా చెప్పినారు'. 'చిల్లర దేవుళ్లు'కు వీరు రాసిన ఈ ముందుమాట ఎంతో అర్థవంతంగా ఉన్నది. ఆ నవల ప్రాశస్త్యాన్ని ఈ ముందుమాట గొప్ప అవగాహనతో విశ్లేషించింది. దేవులపల్లి రామానుజరావు తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న రోజుల్లో తెలంగాణ మేధావులందరికీ తెలుగు మాట్లాడే వారందరూ కలిసి ఒక రాష్ట్రంగా ఏర్పడాలన్న కోరిక బలంగా ఉండేది. అందువల్లనే 1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు రామానుజరావు 'తెలంగాణము లేని ఆంధ్రరాష్ట్రము అసమగ్రము'. ఆంధ్ర జాతి సర్వతోముఖాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఆంధ్ర నాయకులు, యే ప్రాంతం వారైనానూ బద్ధకంకణులై కృషి చేసి ఆంధ్రరాష్ట్రమును సమగ్రము గావించ విశాలాంధ్ర సాధనకు దీక్ష వహించవలసి ఉంటుంది' అన్నారు.

'నాకు ప్రాచీన సాహిత్యంలో భారతం, భాగవతం ఇష్టమైనవి. నవీనులలో గురజాడ, రాయప్రోలు, విశ్వనాథ, అబ్బూరి, దువ్వూరి, జాషువ, దాశరథి చాలా ఇష్టమైనవారు' అని అంటుండేవారు రామానుజరావు. వీరిని గురించి విశ్వనాథ 'వీరు సుప్రసిద్ధ కవులు. వీరి కవిత్వం మృదుమధురంగాను, లలితంగానూ ఉంటుంది. తేలిక పదాలతో సుగ్రాహ్యంగా ఉంటుంది'అన్నారు. 'కవివై, చక్కని వ్యాసకర్తవై, ఆంగ్లంబాది భాషాళియందు విదగ్ధుండవైన ధీనిధివి. నీతో స్నేహమే గొప్ప గౌరవమంచెంతు సుహృన్మణీ' అంటాడు మహాకవి దాశరథి. 'వీరు మనకు మిగిలిన విమర్శకులు. ఔచిత్యమెరిగిన సమీక్షకులు. సాహితీ సంస్థా నిర్వహణదక్షులు. సమదృష్టి సాధించిన వివేకచక్షువులు' అన్నారుమహాకవి సి.నారాయణరెడ్డి. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి, గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, వట్టికోట ఆళ్వారుస్వామి, కాళోజీ నారాయణరావు లాంటి తెలంగాణ వైతాళికుల సరసన కూర్చోబెట్టవలసిన మరో తెలంగాణ వైతాళికుడు దేవులపల్లి రామానుజరావు. ఆయన శతజయంతి సందర్భంగా ఆయన స్మృతికి నా జోహార్లు. ❐

బెయిలు రాని ఖైదీల నరకయాతన

పి.వి.ఆర్ మూర్తి

దేశంలోని మొత్తం 1401 జైళ్లలో ఉన్న 4,19,623 నిందితుల్లో శిక్ష ఖరారైన వారు, నిర్బంధితులు, విచారణలో ఉన్నవారు కలిసి కిక్కిరిసి ఉంటున్నారు. ఇన్ని లక్షల మంది భద్రతను 53,009 మంది జైలు అధికారులు, సిబ్బంది, పర్యవేక్షించ వలసి ఉంటుంది. అంటే ఎనిమిది మందికి ఒక అధికారి వంతున భద్రత కల్పించవలసి ఉంటుంది. హత్యకేసులు 250 శాతం, అత్యాచారం 813 శాతం, కిడ్నాప్‌లు, బలవంతంగా ఎత్తుకుపోవడం 749 శాతం వంతున 1953నుంచి కేసులు పెరిగాయి. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం బెయిల్ వ్యవస్థలో సవరణలపై దృష్టి కేంద్రీకరించకపోతే ఆధునిక సమాజానికి తగినట్టు తీర్చిదిద్దకపోతే అసలు నేరగాళ్లకు నేరం చేయకుండా బందీలుగా ఇరుక్కున్న వాళ్లకు తేడా లేకుండా పోతుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. వివిధ నేరాల కింద దేశంలో విచారణ ఎదుర్కొంటున్న 2,31,340 మంది నిందితుల్లో మాదకద్రవ్యాలు, ఉగ్రవాదం, ఎక్సయిజ్ వంటి నేరాల విచారణలో 50,457 మంది వరకు ఉన్నారు. 2015లో 12,92,357 మంది విచారణలో ఉన్నవారు విడుదలయ్యారు. వీరిలో 11,57,581 మంది బెయిల్‌పై విడుదలయ్యారు. ఖైదీలసంఖ్య రోజురోజుకీ పెరుగుతుండడంతీరని సమస్యగా తయారైంది. జాతీయస్థాయిలో ఖైదీల శాతం 114 శాతంగా, తీహార్ జైలులో అది 226 శాతంగా ఉంది. వీరిలో మూడింట రెండొంతుల మంది విచారణలో ఉన్నఖైదీలే. ఈవిధంగా అత్యధిక ఖైదీల సమస్యతో అనేక రాష్ట్రాలు సతమతమవుతున్నాయి. మధ్యప్రదేశ్‌నుపరిశీలిస్తే పరిమితికి మించిఖైదీలుఉండడంతో ఇంత మందిని అదుపు చేయడం సిబ్బందికి అగ్నిపరీక్షగా మారింది. మొత్తం వివిధ జైళ్లలో 80వేల మంది సిబ్బంది అవసరం కాగా, 27వేలకు పైగా పోస్టులు భర్తీకాకుండా ఖాళీగానే ఉంటున్నాయి.

2015లో వివిధ జైళ్ల నుంచి 200 మంది ఖైదీలు పరారయ్యారంటే దీనికి సిబ్బంది తగినంతగా లేకపోవడమే ప్రధానకారణం. అలాగే 2015లో జైళ్లలో 1584 మంది ఖైదీలు మరణించారు. అంటే సగటున రోజుకు నలుగురు చనిపోతున్నారని గ్రహించవచ్చు. ఈ మరణాల్లో 1469 సహజ మరణాలుగా జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) నివేదికలో పేర్కొంది. మరణాలకు దారితీసిన కారణాలు చాలా ఉంటున్నాయి. సరైన ఆహారం లేక, సరైన వైద్యం అందక, మరణించిన వారి సంఖ్య కూడా ఈ జాబితాలో ఉంది. మిగిలిన 115 అసహజమరణాల్లో 77 ఆత్మహత్యలు కాగా ఇంకా మిగిలినవి హత్యలుగా తేలడం శోచనీయం. జైళ్లలో జరుగుతున్న ఆత్మహత్యలపై జాతీయ మానవహక్కుల సంఘంఆందోళన వెలిబుచ్చుతోంది. వీటిని నివారించడానికి ముందస్తు చర్యలు తప్పనిసరి అని సూచించింది. కానీ అరకొర సిబ్బందితో నెట్టుకొస్తున్న జైళ్లలో ఖైదీల మానసిక స్థితిని, ప్రవర్తనను అంచనా వేయడం సాధ్యం కాదు. ఎందుకంటే దేశంలోని మొత్తం ఖైదీలందరికీ 18 మంది మాత్రమే సైకియాట్రిస్టులు అందుబాటులో ఉంటున్నారు. అంటే ప్రతి 23వేల మంది ఖైదీలకు ఒక్క సైకియాట్రిస్టు మాత్రమే అందుబాటులో ఉన్నారు. జైళ్లలో సాధారణంగా ఖైదీల్లో అట్టడుగువర్గాలకు చెందిన, నిరక్షరాస్యులైన, నిరుపేదలైన వారే ఎక్కువ సంఖ్యలో ఉంటున్నారని నివేదికలు చెబుతున్నాయి. ప్రతిముగ్గురు ఖైదీల్లో ఇద్దరు దళితులని వెల్లడైంది. అంతంతమాత్రం చదువుకున్నవారు 57,610 మందికాగా, అసలు అక్షరజ్ఞానం లేనివారు 36,406 మంది వరకు ఉన్నారు. సిబ్బంది కొరత కారణంగా అధికారులు పర్యవేక్షణ కోసం శిక్షపడిన ఖైదీలసాయం తీసుకొంటున్నఉదంతాలు కూడా ఉంటున్నాయి. ఖైదీల్లో ఎవరిప్రవర్తన ఎలా ఉందో గమనించడంతోపాటు ఎవరికిఆహారం, మందులు ఏవిధంగా అందించాలో సరిగ్గా ప్రవర్తించని వారికిఎలా బుద్ధిచెప్పాలో కూడా వారే చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలా చేయడం సమస్యలను కొని తెచ్చుకోవడమే తప్ప సమస్యలు పరిష్కారంకావు. సిబ్బందిని తగినంతగా నియమించడంతోపాటు సంస్కరణలు చేపట్టడంకూడా అవసరమవుతోంది. ఇలాంటి జైళ్లలో చిన్నచిన్న కేసుల్లో ఇరుక్కుని బెయిల్ లభించక అవసరమైన ఆర్థికస్తోమత లేక ఎందరో జైళ్లలో మగ్గిపోతున్నారు. ఈ నేపథ్యంలో యావజ్జీవ శిక్షపడి హైకోర్టులో అప్పీలుకు వెళ్లిన వారు బెయిల్ కోసందరఖాస్తు చేసుకోవచ్చని గత ఏడాది ఉమ్మడి హైకోర్టు తీర్పుఇవ్వడంఖైదీలకు ఉపశమనం కలిగించింది. అంతేకాక జైళ్లపైఒత్తిడిని తగ్గించడానికి వెసులుబాటు కల్పించింది. ఏదేమైనా ప్రస్తుతం బెయిల్ విధానంలో కొన్ని సవరణలు చేయడం అవసరమని లా కమిషన్ సూచించడం ఖైదీలకు ఆసరా కలిగించినట్టవుతుంది. ❐

తెలంగాణ జిఓతో ఎపిలో ఉద్యోగాలు

బోగస్‌గా తేల్చిన సిఎం కార్యాలయం

హైదరాబాద్, అగస్టు 22, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వును అడ్డం పెట్టుకుని ఆంధ్రప్రదేశ్‌లో కొందరు అక్రమార్జనపరులు భారీమోసానికి తెర తీశారు. తెలంగాణ ప్రభుత్వ జీఓలో మార్పులు, చేర్పులుచేసి దాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసినట్లు సృష్టించి ఆ ఉద్యోగాలను ఇప్పిస్తామంటూ లక్షలాది రూపాయలు వసూలు చేశారు. చివరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయం ఆ ఉత్తర్వులు బోగస్‌గా తేల్చడంతో పలువురు నిరుద్యోగులు మోసపోయినట్లు వెలుగులోకి వచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీఓలను మార్చి ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగులను బురిడీ కొట్టించే ప్రయత్నాలు చేయడంతో దానికి ముఖ్యమంత్రి కార్యాలయం అడ్డుకట్ట వేసింది. గత నెల 7న తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ ఒక జీఓను విడుదల చేసింది. అందులో 1,506 డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ తాహసీల్దార్ల పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌ద్వారా భర్తీచేసుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్.శివశంకర్ పేరుతో సంబంధిత సెక్షన్ అధికారి సంతకంతో ఈ జీఓ జారీ అయ్యింది. ఈ ఉత్తర్వులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కొందరు అక్రమార్జనపరులు తెలంగాణ వెబ్‌సైట్ నుండి ఈ జీఓను డౌన్‌లోడ్ చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనే పదాన్ని తొలగించి దాని స్థానంలో ఆంధ్రప్రదేశ్‌గా మార్పు చేశారు. ఆ జీఓలో ఎక్కడైతే తెలంగాణ అని ఉందో అక్కడ ఆంధ్రప్రదేశ్ అని, హైదరాబాద్ స్థానంలో విజయవాడ అని మార్చుతూ ఆ జీఓను నకిలీగా చేశారు. జీఓ విడుదల చేసిన తేదీని యథావిధిగా ఉంచారు. అలాగే ఆర్థికశాఖ కార్యదర్శి పేరు, సంబంధిత సెక్షన్ అధికారి సంతకాన్ని మార్చకుండా ఆవిధంగానే ఉంచారు. ఈ జీఓను చూపించి ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగులకు వల వేశారు. ఒక్కో డిప్యూటీ కలెక్టరు పోస్టుకు 10 లక్షల రూపాయలు, డిప్యూటీ తాహసీల్దార్ పోస్టుకు 5 లక్షల రూపాయలుగా రేట్లు నిర్ణయించి వసూళ్లకు పాల్పడ్డారు. సోషల్ మీడియాద్వారా కూడా ఈ నకిలీ జీఓతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీచేస్తున్నట్లుగా పెద్దఎత్తున ప్రచారం చేశారు. అయితే ఈ జీఓను పరిశీలించిన నిరుద్యోగులకు అనుమానం వచ్చింది. ఈ జీఓ కాపీని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించి వాస్తవాలు తెలపాల్సిందిగా కోరారు. దీంతో ముఖ్యమంత్రి కార్యాలయం ఆ జీఓను పరిశీలించి ఉద్యోగాల భర్తీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ఉత్తర్వులూ విడుదల చేయలేదని స్పష్టం చేసింది. ఆర్థికశాఖ కార్యదర్శిగా ఎన్.శివశంకర్ అనే పేరు గలిగిన అధికారులు ఎవరూలేరని వెల్లడించింది. అంతేకాకుండా ఈ జీఓ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిందని నిర్ధారించి, దాన్ని మార్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేరున నకిలీని తయారు చేసినట్లు బయటపెట్టింది. ఈ ఉత్తర్వులను చూపించి పలువురు నిరుద్యోగుల వద్ద కోట్లాది రూపాయలను వసూలు చేసినట్లు ఎపి ముఖ్యమంత్రి కార్యాలయ అధికారవర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. అయితే వీటిపై తమకు ఎటువంటి ఫిర్యాదులూ అందలేదని చెబుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేస్తున్న ఉత్తర్వులను మార్ఫింగ్ చేసి నకిలీలను సృష్టిస్తున్నారని, వీటిపై అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచించింది. నకిలీ జీఓలను గుర్తించడంకోసం సంబంధిత ప్రభుత్వ వెబ్‌సైట్లలో సరిచూసుకోవాలని ఎపి సిఎం కార్యాలయం నిరుద్యోగులకు విజ్ఞప్తి చేసింది.

వెలగపూడి ప్రాంగణానికి వెంకయ్యనాయుడు రాక

- 26న ఉప రాష్ట్రపతికి పౌరసన్మానం
- గృహ నిర్మాణ పథకం పైలాన్ ఆవిష్కరణ
- జీవితాంతం బిజెపిలోనే ఉంటా: మంత్రి కామినేని

విజయవాడ, ఆగస్టు 23, ప్రభాతవార్త: తాను తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్టు వస్తున్న వార్తలను రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ఖండించారు. తనకు పార్టీ మారే యోచనలేదని, చివరి వరకు బీజేపీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రి స్థాయికి ఎదడగానికి భాజపాతో వెంకయ్యనాయుడు కూడా ప్రోత్సహించారని పేర్కొన్నారు. తన గెలుపు కోసం తెదేపాతో పాటు పవన్‌కల్యాణ్ కూడా కృషి చేశారని మంత్రి కామినేని తెలిపారు. నాకు ప్రజలు అందించిన 5సంవత్సరాల అధికార కాలంలో ప్రజలకు సేవ చేస్తానని..నేను ఎవరికీ శత్రువుని కాను..అందరితో కలిసిమెలిసి ఉంటానని మంత్రి స్పష్టం చేశారు. బుధవారం వెలగపూడి సచివాలయంలోని 4వ బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 26న వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు ఘనంగా పౌరసన్మానం చేస్తున్నట్లు చెప్పారు. 26 ఉదయం 9.10గంటలకు ఉప రాష్ట్రపతి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారని చెప్పారు. గవర్నర్ నరశింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు ఆయనకు స్వాగతం పలుకుతారని తెలిపారు. వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా మొదటిసారి రాష్ట్రానికి వస్తున్నందున ఓపెన్ టాప్‌జీపులో వెలగపూడిలోని శాసనసభ, సచివాలయం భవనాల వద్దకు 10.40గంటలకు చేరుకుంటారన్నారు. ఆయన వెంట గవర్నర్, సీఎం ఉంటారని చెప్పారు. వెంకయ్యనాయుడు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మన రాష్ట్రానికి ప్రధాన మంత్రి ఆవాస్ యోజన(పీఎంఏవై) పథకం కింద 2.25లక్షల ఇళ్లు మంజూరు చేస్తూ చివరి సంతకం చేశారని తెలిపారు. సచివాలయం వద్ద ఇళ్ల పథకం పైలాన్‌ను ఆయన ఆవిష్కరిస్తారని చెప్పారు. ఆ తరువాత 11గంటకు ఉప రాష్ట్రపతిని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సన్మానిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వ్యాపారవేత్తలు, ఇతర ప్రముఖులను ఆహ్వానించినట్లు తెలిపారు. వెలగపూడిలో తన పర్యటన ముగించుకుని తిరిగి సాయంత్రం 3.30గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి ఉప రాష్ట్రపతి తెనాలి వెళతారని చెప్పారు. అక్కడ ఆలపాటి వెంకట్రామయ్య శతజయంతి ఉత్సవాల్లో పాల్గొని వెంకట్రామయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. తెనాలిలో తల్లి, బిడ్డల ఆస్పత్రి భవనాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమాలకు ఉప రాష్ట్రపతి వెంట మంత్రి నక్కా ఆనందబాబు ఉంటారని తెలిపారు. సాయంత్రం 4.30గంటలకు ఉప రాష్ట్రపతి తెనాలి పర్యటన ముగించుకుని గన్నవరం వద్ద ఆత్కూరులో



బుధవారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రులు కామినేని, ఆనందబాబు

స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ఆ వైద్య శిబిరంలో హైదరాబాద్, మణిపాల్ ఆస్పత్రి నుంచి డాక్టర్లు వైద్య సేవలు అందిస్తారని చెప్పారు. తిరిగి రాత్రి 7.30గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీ వెళతారని మంత్రి కామినేని చెప్పారు.

ఫాతిమా కాలేజీ విద్యార్థులకు న్యాయం చేస్తాం

కడప ఫాతిమా మెడికల్ కాలేజీ విద్యార్థులకు న్యాయం చేస్తామని మంత్రి కామినేని చెప్పారు. ప్రభుత్వం తరపున కోర్టులో గౌరవ బెనర్జీ అనే న్యాయవాది వాదిస్తున్నట్లు తెలిపారు. ఆ విద్యార్థులను ప్రభుత్వ కాలేజీలలో సర్దుబాలు చేయమని కోర్టు చెబితే ఆ విధంగా చేస్తామన్నారు. 108సేవలకు సంబందించి కోర్టు తీర్పు ప్రభుత్వానికి అనూకూలంగా వచ్చినట్లు తెలిపారు. త్వరలో టెండర్లు పిలుస్తామన్నారు. 108వాహనంలో రోగిని ఆస్పత్రికి తీసుకువెళ్లే లోపు సంబందిత డాక్టర్, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా నూతన యాప్‌ను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఎంఆర్ వ్యాక్సిన్ 9రోజుల్లో 90 లక్షల మందికి వేసినట్లు తెలిపారు. మిగిలినవారికి కూడా వ్యాక్సిన్ వేస్తామన్నారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు చట్టపరమైన హక్కులు కల్పిస్తూ మంగళవారం ప్రభుత్వం జీవో జారీ చేసినట్లు తెలిపారు. ఎయిమ్స్ తరగతులు వచ్చే సంవత్సరం ప్రారంభమవుతాయని చెప్పారు. మంగళగిరి వద్ద భవన నిర్మానం పూర్తి అయ్యేలోపు విజయవాడలో క్లాసులు నిర్వహిస్తారని మంత్రి కామినేని తెలిపారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమాశాఖ మంత్రి నక్కా ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

ఉపాధి హామీ నిధులు ఇతర అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు

లేబర్ కాంపొనెంట్ రూ.253కోట్లు, మెటీరియల్ కింద రే.15 కోట్లు విడుదల



బుధవారం సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న సిఎస్ దినేష్‌కుమార్

విజయవాడ, ఆగస్టు 23, ప్రభాతవార్త: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన నిధులను అడ్వాన్సులుగాను లేద ఇతర అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ కలెక్టర్లకు స్పష్టం చేశారు. బుధవారం వెలగపూడి సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాది హామీ పథకం అమలుకు లేబర్ కాంపొనెంట్ కింద రూ.253కోట్లు, మెటీరియల్ కాంపొనెంట్ కింద మరో రూ.150కోట్లును విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నిధులను ఇతర అవసరాలకు ఎంతమాత్రం వినియోగించవద్దని ఇప్పటికే ఏమైనా అడ్వాన్సులు ఇచ్చి ఉంటే వెంటనే ఆ మొత్తాన్ని వెనకకు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామాల వారీగా చేపట్టిన పనులపై ఇంటర్నల్ ఆడిట్ నిర్వహించి వచ్చే నెల 10వ తేదీ లోగా నివేదిక సమర్పించాలని కలెక్టర్లను ఆయన ఆదేశించారు.అలాగే ఉపాధిహామీ పనులలో అవకతవకులు, నిధులు దుర్వినియోగంపై నిర్వహించే సోషల్ ఆడిట్ నివేదికల్లో అక్రమాలు జరిగినట్టు ఋజువయ్యే కేసుల్లో బాధ్యులపై తక్షణం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో బెల్టుషాపులను నిర్మూలిస్తున్నట్టుగానే ఇసుక మాఫియాను పూర్తిగా అదుపు చేసేందుకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సిఎస్ ఆదేశించారు. గుర్తించిన ప్రతి ఇసుక రీచ్‌కు ఒక డిసిగ్నేటెడ్ అధికారిని నియమించి ఇసుక అక్రమంగా తరలిపోకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇందుకు సంబంధించి వచ్చే ఫిర్యాదులపై సకాలంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ ఏడాది 24కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా కాగా ఇప్పటికే 6కోట్ల మొక్కలు నాటడం జరిగిందని ఇంకా 19కోట్లు మొక్కలు నాటాల్సి ఉందని ప్రస్తు వర్షాకాలం పూర్తయ్యేలోగా లక్ష్యాన్ని సాధించాలని సీఎస్ దినేష్‌కుమార్ కలెక్టర్లతో పాటు సంబంధిత శాకల అధికారులను ఆదేశించారు. నాటిన మొక్కల్లో కనీసం 80నుండి 90శాతం బ్రతికే విధంగా అవసరమైన సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. మలేరియా, డెంగ్యూ ఇతర అంటు వ్యాధులు ప్రభలకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతోపాటు ఆయా వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సెప్టెంబరు 15లోగా ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ లబ్దిదారుల జాబితా సిద్ధం చేయండి

రాష్ట్రంలో సెప్టెంబరు 15నాటికి ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం లబ్దిదారులు జాబితాను సిద్ధం చేయాలని ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ కలెక్టర్లను ఆదేశించారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకాల కింద మంజూరు చేసిన ఇళ్లు అన్నిటినీ త్వరితగతిన మొదటు పెట్టి పూర్తి చేసేలా కృషి చేయాలని చెప్పారు. ఆదే విధంగా ఐఎవై ఇళ్లను అక్టోబర్ నెలాఖరుకు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇఎవై ఇళ్లను అక్టోబర్ నెలాఖరుకు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెలాఖరులోగా ప్రజా సాధికార సర్వేను పూర్తి చేసి వాలిడేషన్ నివేదికను సమర్పించాలని అన్నారు. ఎన్టీఆర్ జలసిరి 2కింద 17వేల బోర్లను మంజూరు చేయడం జరిగిందని వాటిని విద్యుత్ కనెక్షన్లను ఇంచేందుకు అవసరమైన నిధులను కూడా మంజూరు చేశామని సిఎస్ తెలిపారు. ఉద్యానవన తోటలు, ఎవెన్యూ ప్లాంటేషన్లపై కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సిఎస్ చెప్పారు. వర్షాభావ పరిస్థితుల వల్ల తాగునీటికి ఇబ్బంది ఏర్పడిన చిత్తూరు, ప్రకాశం, కడప తదితర జిల్లాల్లోని 2వేల 180ఆవాసాలకు ట్యాంకరుల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని అందుకు సంబంధించి నిధులు వినియోగంపై యుసిలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంపై మాట్లాడుతూ 3వేల 700గ్రామాలను ఈ ఏడాది ఓడిఎఫ్ గ్రామాలుగా ప్రకటించడం జరుగుతోందని అన్నారు. ఐటిడిఏ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు వంటి మౌలిక సదుపాయాలకు సంబంధించి 700పనులు మంజూరు చేశామని అవన్నీ త్వరితంగా పూర్తి చేసేందుకు కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు డి. సాంబశివరావు, ముఖ్య కార్యదర్శులు అనంతరాము, సుమితా దావ్రా, కెఎస్ జవహర్‌రెడ్డి, గనులశాఖ కార్యదర్శి శ్రీదర్, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఎక్సైజ్, ఆరోగ్యకుటుంబ సంక్షేమశాఖల కిమషనర్లు రామాజంనేయులు, లక్ష్మీనర్సింహ, సుజాతాశర్మ, ఇంకా వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అటవీశాఖలో అవినీతిని సహించం: మంత్రిశిద్దా

ఒంగోలు, ఆగస్టు 23, ప్రభాతవార్త ప్రతినిధి: అటవీశాఖలో అవినీతిని సహించేదిలేదని అటవీశాఖ అధికారులు ఎటువంటి అవినీతికి పాల్బడకుండా అటవీ సంపదను కాపాడాలని అట్లా కాకుండా స్మగ్లర్లులతో చేతులు కలిపి అటవీసంపదకు హానితలపెడితే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర అటవీశాఖామాత్యులు శిద్దా రాఘవరావు హెచ్చరించారు.ఒంగోలు కలెక్టర్ కాన్ఫరెన్స్‌హాలులో బుధవారం అటవీశాఖ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.అటవీశాఖ అధికారులు ,సిబ్బంది పాల్గొన్న సమీక్షా సమావేశాన్ని ఉద్దేశించి మంత్రి శిద్దా రాఘవరావు మాట్లాడుతూ అటవీ సంపదను ఎటువంటి అవినీతి జరగకుండా బహిరంగవేలం ద్వారా అమ్మకాలు జరిపి ప్రభుత్వ ఖజానాకు జమచేయాలని కోరారు. ఎర్రచందనంను స్మగ్లర్ల భారినపడకుండా కాపాడాలని కోరారు.అటవీశాఖ అధికారులు కోరిన విధంగా త్వరలోనే అధికారులకు ఆయుధాలు సరఫరా చేయనున్నామన్నారు. స్మగ్లర్లు అడవుల్లో అడుగుపెట్టకుండా నిరంతరం నిఘా వ్యవస్థను ఏర్పాటుచేసుకోవడం ద్వారా స్మగ్లర్ల కదిలికలను గుర్తించాలని ఒక్క ఎర్రచందను దుంగ స్మగ్లర్లపాలుకాకుండా కాపాడాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వనం-మనం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని అన్నారు. 25 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నందున ముఖ్యమంత్రి చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా జిల్లాలో వనం-మనం కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. జిల్లా అటవీశాఖ అధికారుల పనితీరును పరిశీలించడం కోసం మొదటి సారి సమావేశాన్ని ఏర్పాటు చేశారని మరొకసారి సమావేశం ఏర్పాటుచేసే సమయానికి అధికారులు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని కోరారు. అటవీ భూములు ఆక్రమణలకు గురైతే సంబంధిత డిఎఫ్ఓలు,రేంజర్లు క్షేత్రస్థాయి సిబ్బందిపై చర్యలు తప్పవన్నారు. అటవీ భూములు అక్రమణలపై పత్రికల్లో కథనాలు వస్తే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని ఆక్రమణలకు గురికాకుండా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి అటవీభూములను ఆక్రమణదారుల బారి నుండి కాపాడాలని కోరారు. వన్యప్రాణుల నుండి రైతులకు నష్టం జరిగితే వారికి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జింకలు, పులులు , ఏనుగుల ద్వారా పంట పొలాలకు నష్టం జరిగితే సంబంధిత రైతులకు ప్రభుత్వం తరపున పరిహారం అందించాలన్నారు. ఎకో టూరిజంను అభివృద్ధి చేయాలని టూరిజం అభివృద్ధిపరచడం ద్వారా పర్యాటకులను ఆకర్షించి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చవచ్చున్నారు. జిల్లాపరిధిలోని నల్లమలలో 42 పులులు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నందున పులుల సంఖ్య తగ్గకుండా చర్యలు తీసుకోవాలని వన్యప్రాణులను రక్షించడానికి కృషి చేయాలని కోరారు. అటవీ రక్షణ , వన్యప్రాణుల సంరక్షణ , అటవీ ఉత్పత్తుల అమ్మకాల ద్వారా ఆదాయం పెంచాలని కోరారు. డిఎఫ్ఓ కార్యాలయం గిద్దలూరు నుండి ఒంగోలు మార్చడానికి చర్యలు తీసుకుంటామని గిద్దలూరులో సబ్‌కార్యాలయం ఏర్పాటు చేస్తామన్నారు.

'నవభారత్ నిర్మాణానికి ముందుకొస్తున్న ముస్లిం మహిళలు

హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త: ప్రధాని మోడీ పిలుపునిచ్చిన 'నవ భారత నిర్మాణం'లో పెద్దఎత్తున భాగస్వాములు కావడానికి ముస్లిం మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా. కె. లక్ష్మణ్ తెలిపారు. ట్రిపుల్ తలాక్‌కు సుప్రీంకోర్టు 6నెలపాటు నిషేధం విధించడం కోట్లాది మంది ముస్లిం మహిళలకు పెద్దఊరట అని ఆయన పేర్కొన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ముస్లిం మహిళలు లక్ష్మణ్‌ను కలిసి పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈతీర్పు ఒకరికి విజయం, మరొకరికి అపజయమో కాదని, ఇది ముస్లిం మహిళా లోకానికి లభించిన విజయమని రాజకీయాలకు అతీతంగా అందరూ ముస్లిం మహిళలకు బాసటగా నిలవాలిన పిలుపు నిచ్చారు. మోడీ ప్రభుత్వం ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్న మహిళలకు అండగా నిలిచిందని, వారికి మద్దతుగా న్యాయస్థానంలో అఫిడవిట్ ఇచ్చిందని లక్ష్మణ్ గుర్తు చేశారు. ముస్లిం దేశాల్లో కూడా ట్రిపుల్ తలాక్ అమలో ్లలేదని, కేవలం భారతదేశంలోనే ఉందని దీన్ని మతపరంగా చూడవద్దనీ, దీన్నోక సామాజిక రుగ్మతగా చూడాలని, బాధిత ప్రజలకు అండగా నిలవాలని



బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో
ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్‌కు అభిందనలు తెలియజేస్తున్న ముస్లిం మహిళలు

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్

ఆయన కోరారు. మహిళలందరికీ సమాన హక్కులు సమన్యాయం కావాలని బిజెపి కోరుకుంటుందని, వారిహక్కులు బలపరిచేలా నిర్మాణాత్మక చర్యలు చేపట్టాలని, ఈతీర్పు విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన కోరారు. విడాకు మహిళలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి అభ్యున్నతికి ఒక కార్పొరేషన్ ఏర్పాటుచేసి వారి పిల్లలకు, కుటుంబానికి అన్నివిధాలా ఆర్థికసాయం చేయాలని లక్ష్మణ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. గీత, రాష్ట్ర కార్యదర్శి ఛాయాదేవి, రాష్ట్ర అధికార ప్రతినిధి మాధవి, మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు అఫ్సర్‌పాషా, బిజెపి మీడియా ప్రముఖ్ కమిటీ కన్వీనర్ సుధాకర్‌శర్మ, పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు హనీఫ్‌అలీ, మహిళా మోర్చా నగర అధ్యక్షురాలు బండారు రాధిక, ముస్లిం మహిళలు, నస్రీమ్, షహనాబ్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ ఫలితాలను సాధించిన ఆర్టీసీ ఉద్యోగులకు అవార్డులు ప్రదానం చేస్తున్న చైర్మన్ సోమారపు

మెరుగైన పని సామర్థ్యంతోనే ఉత్తమ ఫలితాలు

హై మైలేజీ అవార్డులను ప్రదానం చేసిన ఆర్టీసీ చైర్మన్ సోమారపు

హైదరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త: మెరుగైన పనితీరు కనబరిచిన కార్మికులకు తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని టిఎస్ఆర్టీసీ చైర్మన్ సోమారపు సత్యనారాయణ తెలిపారు. బుధవారం కళాభవన్‌లో జరిగిన హైమైలేజ్ అవార్డుల ప్రధానోత్సవంలో సంస్థ ఎండి జివి. రమణారావుతో కలిసి చైర్మన్ మెకానిక్, సూపర్‌వైజర్లకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. డిసెంబర్ 2011 నుంచి ఫిబ్రవరి 2017 వరకు 10 లక్షల కిలోమీటర్లు దాటిన 808 అశోక్ లేలాండ్ బస్సులను పరిగణలోకి తీసుకొని ఒక్కో మైలేజిని అధిగమించిన ఒక్కో బస్సుకు సంబంధించిన రెండు బహుమతుల చొప్పున అంటే 1616 మంది కార్మిక, సూపర్‌వైజర్లకు ఈఅవార్డులను ప్రధానం చేశారు. ఈసందర్భంగా చైర్మన్ సోమారపు మాట్లాడుతూ మేజర్ ఓవర్‌హాలింగ్ చేయకుండా అశోక్ లేలాండ్‌కు చెందిన 808 బస్సుల మైలేజ్ జీవితకాలంను 10 లక్షల నుంచి 12 లక్షల వరకు పెంచడం కార్మికుల కృషి ఫలితమేనని అభినందించారు. పనిసామర్థ్యంతో బస్సుల మైలేజ్‌ను పెంచడంలో ప్రధానంగా మెకానిక్‌లు, శ్రామికులు, ఆర్టిసన్లు, సూపర్‌వైజర్ల పాత్ర ప్రశంసనీయమని కొనియాడారు. టిఎస్ఆర్టీసీలో నడుస్తున్న 8600 బస్సుల్లో అధికశాతం అశోక్ లేలాండ్ బస్సులే ఉండటం ప్రధానంగా చెప్పుకోవచ్చన్నారు. ఇంజన్‌ను పూర్తిగా ఓవర్‌హాల్ చేయాలంటే రూ.95 వేలకు పైగా ఖర్చు అవుతుందని, అయితే ఇంజన్ జీవితకాలంను మెరుగుపర్చడం ద్వారా రూ.7.70 కోట్లు ఖర్చు తగ్గించిన పేర్కొంటూ కార్మిక సిబ్బంది సమిష్టి కృషితోనే ఇది సాధ్యపడిందని వారిని సత్ ప్రణాళికా అభినందించారు. సంస్థ ఎండి రమణారావు మాట్లాడుతూ సంస్థ ప్రగతికి కార్మికుల సహకారం ఎంతైనా అవసరమన్నారు. ఆయా రీజియన్ల స్థాయిలో తీసుకున్న చర్యల వల్ల బస్సు ఇంజన్లు హై మైలేజ్ సాధించడం గర్వకారణమన్నారు. కరీంనగర్, ఖమ్మం, నల్గొండ రీజియన్లు సింహభాగంలో నిలిచాయని, ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మిగతా రీజియన్లు కూడా అత్యధికంగా హై మైలేజ్‌ను సాధించడానికి తగిన కృషి చేయాలని సూచించారు. హై మైలేజ్ అవార్డులు అందుకున్న మెకానిక్‌లు, సూపర్‌వైజర్లకు ప్రత్యేకంగా రమణారావు అభినందలు తెలిపారు. ఈకార్యక్రమంలో సంస్థ ఈడిలు, అశోక్ లేలాండ్ ప్రతినిధులు పాల్గొన్నారు. సభా అనంతరం ఆయా రీజియన్లలోని డిపోల వారీగా హై మైలేజ్ అవార్డులను ఛైర్మన్ సత్యనారాయణ, ఎండి. రమణారావులు ప్రధానం చేశారు.

ఎంఆర్‌డిసి చైర్మన్‌గా ప్రేమ్‌సింగ్ రాథోడ్ బాధ్యతల స్వీకరణ

శాంతి భద్రతలు అదుపులోనే ఉన్నాయి: హోం మంత్రి నాయిని



బుధవారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న ప్రేమ్‌సింగ్ రాథోడ్.
చిత్రంలో హోం మంత్రి నాయిని తదితరులు

హైదరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త: మూసినది అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్‌గా ప్రేమ్ సింగ్ రాథోడ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మెట్రోరైలు భవన సముదాయంలో కొత్తగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఈ సందర్భంగా ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. హోంమత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి 400 సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. అయితే హైదరాబాద్ నగరాన్ని నిజాం ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు. కాలువలు, చెరువులు, ఆసుపత్రులు అన్ని వారే చేశారని, గత ప్రభుత్వాలు చేసిందేమి లేదన్నారు. నెక్లెక్‌రోడ్, హైటెక్ సిటీ అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు హైదరాబాద్ నగరాన్ని రక్తసిక్తం చేశారని, అప్పటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డిని దించడానికి రాయలసీమ నుంచి గుండాలను తీసుకుని వచ్చారన్నారు. అప్పుడు వారు చేసిన అరాచకాలు అన్ని ఇన్నీ కావలన్నారు. అప్పుడు కర్ఫ్యూ డిక్లేర్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్‌లో గ్రూపు రాజకీయాలు, గ్రూపు తగాదాలతో రాజకీయం చేశారన్నారు. కానీ ప్రస్తుతం కెసిఆర్ నాయకత్వంలో ప్రజలకు అన్ని రకాలుగా ఆదుకుంటున్నామని, మూడు సంవత్సరాలుగా శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయన్నారు. ప్రజలు సుఖంగా నిద్రపోతున్నారన్నారు. ఇప్పటి వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన దాఖలాలు లేవన్నారు. హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరం చేయాలన్నది ముఖ్యమంత్రి లక్ష్యమని, నగరాన్ని విశ్వనగరం చేస్తామన్నారు. మూసిని కాపడుకోవడంతో పాటు వన్నెతెచ్చేవిధంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. అందరు సహకారంతో అభివృద్ధిలో ముందుకు వెళ్ధామన్నారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి శ్రీనివాస్‌రెడ్డి, ఎంఎస్ఐడిసి చైర్మన్ పి.కృష్ణమూర్తి, ఉమెన్ ఎంటర్ ప్ర్యూనర్ అసోసియేషన్ ఆఫ్ ఎస్ఎంఎస్ఈ జాతీయ అధ్యక్షురాలు డా.డి.వి.వి శ్రీలక్ష్మి వాణి తదితరులు హాజరై ప్రేమ్‌సింగ్ రాథోన్‌ను అభినందించారు.

బెవరేజ్ కార్పొరేషన్ చైర్మన్ కార్యాలయం ప్రారంభం

హైదరాబాద్,ఆగస్టు 21 ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని అబ్కారి భవన్ 5వ అంతస్థులో బుధవారం తెలంగాణ బెవరేజ్ కార్పొరేషన్ చైర్మన్ కార్యాయాన్ని బెవరేజ్ కార్పొరేషన్ చైర్మన్ దేవిప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెవరేజ్ చైర్మన్ కార్యాలయం ఎల్లవేళలా అందరికి అందుబాటులో ఉండే విధంగా అబ్కారి భవన్‌లోనే ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్, ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావు ఆధ్వర్యంలో కార్పొరేషన్ పని విధానాన్ని మెరుగుపరుస్తామన్నారు. ఇంకా కార్యక్రమంలో ఎక్సైజ్ కమీషనర్ చంద్రవదన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్, టిఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షుడు కె.రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేందర్, టిజిఒ సెక్రటరీ సత్యానారాయణలు పాల్గొన్నారు

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేపట్టింది ప్రజాభిప్రాయ సేకరణ కాదు

టిఆర్ఎస్ బలసమీకరణ కార్యక్రమంగా మారింది: ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



హైదరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త: కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ టిఆర్ఎస్ బలసమీకరణ కార్యక్రమంగా మారిందని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందన్నారు. బాధితులతో బలవంతంగా ఒప్పంద పత్రాలపై సంతకాలు పెట్టిస్తున్నారన్నారు. నిర్వాసితులు 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలన్న డిమాండ్‌ను ప్రభుత్వం అమలు చేయాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణ ం పేరుతో ప్రభుత్వం భూ నిర్వాసితుల నష్టపరిహారాన్ని తగ్గిస్తుందన్నారు. ఇది చాలా దారుణంగా ఉందన్నారు. కాంట్రాక్టర్లకు అంచనాలు పెంచుతున్న ప్రభుత్వం రైతులకు భూపరిహారం ఇవ్వడానికి మనసు రావడం లేదని, ప్రభుత్వ భేషజాలకు వెళ్లి రైతుల కడుపుకొట్టవద్దని, వారి ఉసురు పోసుకోవద్దని అన్నారు. సిందిళ్ల నుంచి గ్రావిటీ ద్వారా అవకాశం ఉన్నా దాన్ని పక్కకు పెట్టడం ద్వారా ప్రజలపై మరింత ఆర్థిక భారం పడుతుందన్నారు. ప్రాజెక్టులపై కెసిఆర్ సాంకేతికంగా ఉపయోగించుకుంటున్నారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై భారం పెరిగేలా ప్రాజెక్టులపై కెసిఆర్ వైఖరి ఉందన్నారు. ట్రిబుల్ తలాక్‌ను బిజెపి రాజకీయ లబ్ధికి వాడుకుంటుందని, ట్రిబుల్ తలాక్ అంశం చట్టంతో పరిష్కారం కాదన్నారు. ట్రిబుల్ తలాక్‌పై మత పెద్దలతో సంప్రదింపులు జరిపిన తరువాతే పరిష్కారం సాధ్యమవుతందన్నారు.

ఒఆర్ఆర్‌పై రూ. 30 లక్షల గంజాయి స్వాధీనం

అయిదుగురు నిందితుల అరెస్టు



బుధవారం శంషాబాద్‌లో
మీడియాతో మాట్లాడుతున్న డిసిపి పద్మజ

శంషాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త: మూడు వందల కిలోల గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు వచ్చిన పక్కాస మాచారంతో దాడిచేసి గంజాయిని స్వాధీనం చేసుకోవడంతోపాటు అయిదుగురు నిందితులను పోలీసులు అరెస్టుచేశారు. అయిగురు నిందితుల్లో ముగ్గురు విశాఖపట్నం ప్రాంతానికి చెందిన వారు కాగా మరో ఇద్దరు సంగారెడ్డికి చెందిన వారు ఉన్నారు. శంషాబాద్ డిసిపి పివి పద్మజ తెలిసినవివరాలు ఇలా వున్నాయి. విశాఖపట్నం నుంచి సంగారెడ్డికి తరలిస్తున్న మూడు వందల కిలోల గంజాయిని ఓఆర్ఆర్‌పై శంషాబాద్ పోలీసుస్టేషన్‌పరిధిలోని కోత్వాల్‌గూడ సమీపంలో స్వాధీనం చేసుకున్నారు. ముందుగా అందిన విశ్వసనీయ సమాచారంతో పోలీసులు నిఘాపెట్టి గంజాయితోపాటు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. బులేరో వాహనంలో మూడు వందల కిలోల గంజాయిని తీసుకువెళుతూ ఎవరికీ అనుమానం రాకుండా వాటిపై మొక్కజొన్న కంకులను ఉంచారు. ఈ వాహనానికి ఎస్కార్ట్ ఇస్తు ముందు టాటా ఇండియా వాహనం వెళ్తున్నది. వీరు ఎన్ని జాగ్రత్తలు తీసు కున్నప్పటికీ పోలీసులు మాత్రం గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో అయిదుగురు నిందితులను అరెస్టుచేశామని తెలిపారు. అరెస్టు అయిన వారిలో చందర్‌రావు, బి.నాగు, శ్రీనులు విశాఖ పట్నం వాసులు కాగా మోహన్, వెంకట్‌లు సంగారెడ్డికి చెందిన వారు. వీరి వద్ద ఆరు సెల్‌ఫోన్లు, 4500 నగదు స్వాధీనం చేసుకున్నట్లు డిసిపి వివరించారు.

కృత్రిమ కొరత సృష్టించి ధర పెంచితే కఠిన చర్యలు

పౌరసరఫరాల కమిషనర్ సివి.ఆనంద్ హెచ్చరిక



హైదరాబాద్, ఆగష్టు 23, ప్రభాతవార్త: నిబంధనలకు విరుద్ధంగా చక్కెర నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచితే కఠిన చర్యలు తప్పవని పౌరసరఫరాల కమిషనర్ సివి ఆనంద్ చక్కెర వ్యాపారులను హెచ్చరించారు. లైసెన్స్ పొందిన వ్యక్తి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన ధర కన్నా చక్కెరను అధిక ధరలకు అమ్మరాదని అలా విక్రయించే వ్యాపారులపై దాడులు నిర్వహించాలని ఆయన అధికారుడలను ఆదేశించారు. ఎవరైనా ఐదు క్వింటాళ్ల కంటే ఎక్కువ చక్కెర నిల్వలు ఉంచాలంటే అలాంటి వారిని చక్కెర డీలర్‌గా పరిగణిస్తారని అలాంటి వారు సంబంధిత జిల్లా పౌరసరఫరాల అధికారి, తహశీల్దార్ నుంచి హోల్‌సేల్, రిటైల్ లైసెన్స్ తీసుకోవాలని లేని పక్షంలో వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద చర్యలు తీసుకుంటామని అన్నారు. చక్కెర నిల్వలు, లావాదేవీలపై పరిమితులు విధిస్తూ కేంద్ర ప్రభుత్వం గతంలో విడుదల చేసిన ఉత్తర్వులను మరో ఆరు నెలలు అంటే అక్టోబర్ 28, 2017 వరకు పొడిగించినట్లు వెల్లడించారు. ఆ ఉత్తర్వులను అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు పాటించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చక్కెర ధరల నియంత్రణకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ రాష్ట్రంలోని హోల్‌సేల్ చక్కెర వ్యాపారుల సంఘం ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. చక్కెర డీలర్‌గా లైసెన్స్ పొందడానికి హోల్‌సేల్ లైసెన్స్ తీసుకోడానికి రూ.2000, రిటైల్‌కు అయితే రూ.1000, రెండింటికైతే రూ.3,000 చెల్లించాల్సి ఉంటుందని కమిషనర్ వివరించారు. సెక్యూరిటీ డిపాజిట్ కింద హోల్‌సేల్‌కు రూ.12,000, రిటైల్‌కు రూ.6,000, రెండింటికైతే రూ.18,000 చెల్లించాల్సి ఉంటుంది. చక్కెర స్టాక్‌కై పరిమితులు ఉంటాయన్నారు. జిహెచ్ఎంసి ప్రాంతంలో హోల్‌సేలర్ 2000 క్వింటాళ్ళు, రిటైలర్ 50 క్వింటాళ్ళు, ఇతర ప్రాంతాల్లో హోల్‌సేలర్ 1000 క్వింటాళ్ళు, రిటైలర్ 40 క్వింటాళ్ళు , ఖండసారి హోల్‌సేలర్ 2 వేల క్వింటాళ్ళు, రిటైలర్ 50 క్వింటాళ్లు నిల్వ ఉంచవచ్చన్నారు.

లైసెన్స్ లేనివారిపై చర్య తీసుకోండి

చాలా మంది లైసెన్స్ లేకుండా చక్కెరను విక్రయిస్తున్నారని అలాంటి వారిపై చర్య తీసుకోవాలని ఈ సందర్భంగా చక్కెర వ్యాపారులు రాంప్రసాద్, కృష్ణమూర్తి, హరికిషన్ కమిషనర్ సివి ఆనంద్‌కు విజ్ఞప్తి చేశారు. ఇటువంటి వ్యాపారుల వివరాలను అందిస్తామని పేర్కొన్నారు.

ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారు: కర్నె ప్రభాకర్

హైదరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త: ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని కాంగ్రెస్ నాయకులు, కోదండరామ్‌లు చూస్తున్నారనీ టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆరోపించారు. కోదండరామ్ ఢిల్లీలో అబద్దాల చిట్టతో సంచరిస్తున్నారని ఆయన విమర్శించారు. బుధవారం టిఆర్ఎస్ఎల్పీలో కర్నె మీడియాతో మాట్లాడుతూ ఏరాష్ట్రం అప్పులు చేయనట్లు ఆయన మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఎఫ్ఆర్‌బిఎంకు లోబడే అప్పులు తెస్తున్నామని స్పష్టం చేశారు. బిజెపి, కాంగ్రెస పాలిత రాష్ట్రాలకు భారీగా అప్పులున్నాయనీ ఆయన తెలిపారు. కోదండరాం విష ప్రచారాన్ని మానుకోవాలని ప్రభాకర్ హెచ్చరించారు.

రవాణా శాఖలో 'ఆధార్' తప్పనిసరి

హైదరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త: రవాణా శాఖలో చేసే లావాదేవీలకు ఇక నుంచి ఆధార్‌ను అనుసంధానం చేశారు. ఈశాఖ నిర్వహించే లెర్నింగ్ లైసెన్స్, పూర్తి స్థాయి లైసెన్స్, వెహికిల్ లైఫ్ ట్యాక్స్, బస్సుల పర్మిట్లకు..వివిధ రకాల వస్తు రవాణా లారీలు..ఇతర వెహికల్స్ చెల్లించే అన్నీ రకాల పన్నులు..అపరాద రుసుములు చెల్లించేటప్పుడు యజమాని..లైసెన్స్‌దారు తప్పనిసరి ఆధార్ అనుసంధానం చేసుకోవాలని రవాణా శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

దళితులపై దాడులకు పాల్పడుతున్న సర్కార్

నేరెళ్ల ఘటనపై రాష్ట్రపతికి అఖిలపక్ష నేతల ఫిర్యాదు

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహంతోనే నేరెళ్లలో పోలీసులు దళితులపై దాష్టీకానికి పాల్పడ్డారని అఖిలపక్షం నేతలు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు ఫిర్యాదు చేశారు. టీఎస్ ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలు నేరెళ్ల ఘటన, దళితులపై దాడులు, ధర్నా చౌక్ ఎత్తివేత సమస్యలను రాష్ట్రపతి దృష్టికి తీసుకొచ్చారు. బుధవారం రాష్ట్రపతి కోవింద్‌తో భేటీ అయిన అఃలపక్ష నేతలు సీపీఐ ఎంపీ డీ.రాజా ఆధ్వర్యంలో ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాడా వెంకట్‌రెడ్డి, టీ-పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, టీ-టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎల్.రమణ, టీ-జాక్ చైర్మన్ ప్రొ.కోదండరాం నేరెళ్ల ఘటన జరిగి 50 రోజులు దాటినప్పటికీ ఇప్పటి వరకూ బాధ్యులపై చర్యలు తీసుకోలేదని వివరించారు. టీఆర్ఎస్ పార్టీ నేతల బంధువులు ఇసుక మాఫియాలో ఉన్నారంటూ ఫిర్యాదు చేశారు. ఇసుకను వేగంగా తరలించాలనే ఉద్దేశ్యంతో లారీలు అతి వేగంగా వెళ్లి గ్రామ ప్రజల ప్రాణాలను బలిగొన్నాయనీ, దీనిపై దళితులంతా సామూహికంగా స్థానిక ఎమ్మెల్యేకు సహకరించిన పోలీసులు, అధికారులపై ప్రశ్నిస్తే అందుకు ఆగ్రహించిన పోలీసులు ప్రభుత్వ ప్రోత్సాహంతో దళితులపై దాష్టీకానికి పాల్పడ్డారని ఆరోపించారు. దళితుల హక్కులపై జరుగుతున్న దాడుల విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ విషయంపై రాష్ట్రంలోని అన్ని ప్రతిపక్ష పార్టీల నేతలు సంబంధిత గ్రామానికి వెళ్లి నిజనిర్ధారణ నిర్వహించారనీ, లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ కూడా దాడికి గురైన దళితుల నుంచి వాస్తవాలు తెలుసుకున్నారని పేర్కొన్నారు. ఇసుక కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మాఫియాను అడ్డుకున్న దళితులపై చర్యలు తీసుకోవడం పోలీసులు ప్రభుత్వానికి తలొగ్గి వ్యవహరించారనే విషయాన్ని ధృవీకరిస్తున్నదని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు తమ అభిప్రాయాలను చెప్పుకునే స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై దాడి విషయంలో ఎస్పీ, స్థానిక పోలీసు అధికారులు బాధ్యత వహించాలనీ, ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునేలా రాష్ట్ర డీజీపీని ఆదేశించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తే పేద దళిత, గిరిజనుల బతుకులు మారతాయని ఎన్నికల సమయంలో ప్రచారం చేశారనీ, అయితే ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. సీఎం కేసీఆర్ దళిత ద్రోహిగా వ్యవహరిస్తున్నారనీ, ఆయన పాలనలో రాష్ట్రంలోని దళితులు, గిరిజనులపై దాడులు ఇటీవలి కాలంలో బాగా పెరిగిపోయాయని వీటిని వెంటనే నియంత్రించేలా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించాలని రాష్ట్రపతికి అఖిలపక్ష నేతలు విజ్ఞప్తి చేశారు.

కెసిఆర్‌కు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ఆరోపణలు: ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త: రాష్ట్రంలో జరుగుతోన్న అభివృద్ధిని చూసి కేసిఆర్‌కు పెరుగుతోన్న ఆదరణను చూసి కాంగ్రెస్ నేతలు ఓర్వలేక ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారనీ టిఆర్ఎస్ ఎమ్మెల్యే వి. శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు తమకు తాము సిఎం అభ్యర్థులుగా ఊహించుకుంటున్న కాంగ్రెస్ నేతలు అదేపనిగా ప్రభుత్వం మీద దుష్ప్రచారం చేస్తున్నారనీ ఆయన మండిపడ్డారు. బుధవారం టిఆర్ఎస్ఎల్పీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రాజెక్టులపై ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా టిఆర్ఎస్ బలప్రదర్శనకు దిగుతోందని కా ంగ్రెస్ నతేలు ఆరోపణల్లో పసలేదన్నారు. తాము ఇప్పటికే ప్రజల్లో బలవంతులుగా ఉనా ్నమనీ..తమకు ప్రత్యేకంగా బలప్రదర్శన చేయాల్సిన పనిలేదన్నారు. అధికారంలో లేనప్పుడే 20 లక్షల మందితో బహిరంగ సభ పెట్టిన చరిత్ర టిఆర్ఎస్‌దన్నారు. తల దగ్గర ప్రాజెక్టులు కట్టలేక తోక దగ్గర కాల్వలు తవ్వి ప్రజలను భ్రమింపచేసిన చరిత్ర కాంగ్రెస్ నేతలదని..అభివృద్ధిని నిరోధించడమే కాంగ్రెస్ పని అని శ్రీనివాస్‌గౌడ్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేతల మొహాలకు ఎప్పుడైనా భూసేకరణకు ఎకరాకు 10 లక్షలను పరిహారం ఇచ్చిన చరిత్ర ఉందా? అని ప్రశ్నించారు. అసలు ప్రాజెక్టులు కట్టొద్దనేది కా ంగ్రెస్ వైఖరి అని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ హయాంలో జలయజ ్ఞం..ధనయజ్ఞంగా మారిందని విమర్శించారు. మొబిలిజేషన్ అడ్వాన్స్‌ల పేరిట కాంట్రాక్టర్లను మేపింది కాంగ్రెస్ నేతలు కాదా? రాజకీయ నాయకులే కాంట్రాక్టర్లుగా అవతారమెత్తి ంది కాంగ్రెస్ హయాంలో కాదా? అని ఆయన నిలదీశారు. ఓ పదేళ్లు కుర్చీని వదిలి ఉండాల్సిన కాంగ్రెస్ నేతలు, ఎందుకు టిఆర్ఎస్ ప్రభుత్వంపై అక్కసు అని అడిగారు. కాంగ్రెస్ నేత పీజేఆర ఒక్కరే పోతిరెడ్డిపాడుమీద మాట్లాడితే ఆయన్ను ఇప్పుడున్న కాంగ్రెస్ నేతలు ఎవరు మద్దతిచ్చారని ప్రశ్నించారు. పీజేఆర్ ఆ బెంగతో గుండెపోటుతో మరణించారన్నారు. ఉత్తమ్, జీవన్‌రెడ్డిలకు దమ్ముంటే తమ ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి గత ఎన్నికల మెజారిటీ సాధించుకోగలరా?అని శ్రీనివాస్‌గౌడ్ సవాల్ చేశారు.

ఔషధ మొక్కల సాగుకు హిమాలయ కంపెనీతో జైళ్లశాఖ ఒప్పందం

హైదరాబాద్ (సైదాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త: తెలంగాణ జైళ్ల శాఖ ఔషధ మొక్కల పెంపకానికి సంబంధించి హిమాలయ హెర్బల్ ప్రొడక్ట్స్ సంస్థతో మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ (ఎంఒయు) కుదుర్చుకుంది. హైద్రాబాద్‌లోని చంచల్‌గూడలో గల సికా కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో తెలంగాణా రాష్ట్ర జైళ్ల శాఖ ఐజి నర్సింహ్, హిమాలయ హెర్బల్ డ్రగ్ కంపెనీ ఆగ్రిటెక్ ఆపరేషన్స్ హెడ్ ఎస్.వి.కృష్ణశాస్త్రిలు ఈ మేరకు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి పరస్పరం ఇచ్చిపుచ్చుకున్నారు. ఒప్పందంలో భాగంగా హిమాలయ హెర్బల్ డ్రగ్ కంపెనీలోని వ్యవసాయ విభాగం సిబ్బంది జైలులోని ఖైదీలకు తులసి, ఆల్ఫా ఆల్ఫా సాగు గురించి తగిన నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనున్నారు. అంతేగాక ఈ రెండు ఔషద మొక్కల పెంపకానికి అవసరమైన విత్తనాలు, ఎరువులను సరఫరా చేయడమేగాక పంట వచ్చిన తర్వాత తిరిగి హిమాలయ సంస్థే కొనుగోలు చేస్తుంది. ఈ సందర్భంగా ఐజి నర్సింహ్ మాట్లాడుతూ ఎంఒయులో భాగంగా మొదటగా చర్లపల్లి ఓపెన్ ఎయిర్ జైలులో తులసి, ఆల్ఫా ఆల్ఫాను సాగు చేయడం జరుగుతుందన్నారు. దీని వల్ల జైలులోని ఖైదీలు, విడుదలైన ఖైదీలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. పెట్రోలు బంకుల తరహాలో హిమాలయ ఉత్పత్తుల అమ్మకాలకు అవుట్‌లెట్స్ ఏర్పాటు చేయడానికి జైళ్ల శాఖకు అవకాశం ఇవ్వాలని ఐజి ఆ సంస్థను కోరారు. జైళ్ల శాఖ నిర్వహిస్తున్న పెట్రోలు బంకులన్ని లాభాలతో నడుస్తున్నాయని, త్వరలోనే మై నేషన్ రెస్టారెంట్‌ను కూడా ప్రారంభిస్తామన్నారు. జైళ్ల శాఖలో చేపడుతున్న సంస్కరణల వల్ల జైలుకు వచ్చే నేరస్తుల సంఖ్య క్రమంగా తగ్గుతుందన్నారు. నేరాలు చేసి జైలుకు వచ్చే ఖైదీలలో మార్పు తీసుకుని వస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. బిర్లా, టాటా, గోద్రేజ్ వంటి పేరొందిన సంస్థలు సైతం తెలంగాణా జైళ్లశాఖతో కలిసి పని చేయడానికి ముందుకు వస్తున్నాయని అన్నారు. జైళ్లశాఖకు యాచారంలో రెండు వందల నుంచి అయిదు వందల ఎకరాల స్థలం ఇవ్వాలని ప్రభుత్వాన్ని అడగడం జరిగిందన్నారు. ఈ స్థలం ఇస్తే జైళ్ల శాఖ ఉత్పత్తులను మరింత విస్తరించడానికి అవకాశం కలుగుతుందన్నారు. జైలులో ఖైదీలే టీచర్లుగా, ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టి తమ తోటి వారికి చదువు చెప్పేలా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని అన్నారు. వనమూలికలు, హెర్బల్స్ అనేవి స్వతహాగా అనాది నుంచి భారతీయ జీవన విధానంలో భాగంగా ఉన్నాయని అందువల్లే తాము ఈ దిశగా హిమాలయ హెర్బల్ డ్రగ్ కంపెనితో ఎంఒయు కుదుర్చుకోవడం జరిగిందన్నారు. ఈ ఎంఒయులో భాగంగా హిమాలయ కంపెనీ ఖైదీలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వడంతో పాటు పునరావాస కార్యక్రమాలలో చేయూతనందిస్తుంద న్నారు. మానవత్వ విలువలు పెంపొందించే దిశగా కూడా కార్యక్రమాలు చేపట్టాలని హిమాలయ కంపెనీ ప్రతినిధులకు ఐజి సూచించారు. హిమాలయ హెర్బల్ డ్రగ్ కంపెనీ ఆగ్రిటెక్ ఆపరేషన్స్ హెడ్ ఎస్.వి.కృష్ణశాస్త్రి మాట్లాడుతూ గోవాలో రెండు, కర్ణాటకలో రెండు, ఆంధ్రప్రదేశ్‌లో మూడు జైళ్లలో తమ కంపెనీ తరపున ఔషద మొక్కలు పెంచుతున్నామని ఇప్పుడు తెలంగాణా జైళ్లశాఖతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. జైలు నుంచి విడుదలైన నిజాయితీ, సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు పునరావాసాన్ని కల్పించడంలో హిమాలయ కంపెనీ తోడ్పాటునందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి డిఐజి సైదయ్య తదితరులు పాల్గొన్నారు.



బుధవారం హైదరాబాద్‌లో ఒప్పంద పత్రాన్ని చూపుతున్న జైళ్లశాఖ ఐజి నర్సింహ్,
హిమాలయ హెర్బల్ డ్రగ్ కంపెనీ ఆగ్రిటెక్ ఆపరేషన్స్ హెడ్ ఎస్.వి.కృష్ణశాస్త్రి

స్వచ్ఛ హాకథాన్‌కు గడువు పెంపు

హైదరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త: పారిశుధ్య, పరిశుభ్రతల సత్వర పరిష్కారానికి నూతన ఆలోచనలను తెలిపేందుకు కేంద్రప్రభుత్వంస్వచ్ఛ్ హాకతాన్ 1.0 పేరుతో ఒకపెద్ద ఉద్యమాన్ని ప్రారంభించింది. ప్రధానంగా పారిశుధ్య, ఆరోగ్య సంరక్షణలో భాగంగా గ్రామీణ ప్రాంతాలలో మరుగు దొడ్ల వినియోగం పెంచేందుకు, వివిధ పద్ధతులను, సాంకేతిక పరిష్కారం, ఆలోచనలను, నూతనంగా కొత్త తరహాలో, ఆచరణీయ పరిష్కారం, నమూనాలను భారత ప్రభుత్వానికి నిర్దేశించిన వెబ్‌సైట్ ద్వారా పంపేందుకు ఆగస్టు 31వ తేదివరకు పొడగించినట్లు ప్రాజెక్టు డైరెక్టర్ కమిషనర్ నీతుకుమారి ప్రసాద్ తెలిపారు. ఇప్పటి వరకు 35 సాంకేతిక విద్యా కళాశాల విద్యార్థులకు సమావేశాల ద్వారా, గోడ పత్రికల ద్వారా అవగాహన కల్పించి వెబ్‌సైట్‌లో ఆలోచనలు పంపే విధంగా ఏర్పాటు చేశారు.

భూగర్భజలవనరులశాఖకు రూ.5.62కోట్లు విడుదల

హైదరాబాద్ ఆగస్టు 23, ప్రభాతవార్త: భూగర్భజలవనరులశాఖకు రూ.5.62కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు నిధులను విడుదల చేస్తూ ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్‌కె.జోషి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సాగునీటి వనరుల కనీస పునరుద్ధరణ పనుల కోసం ఈ నిధులను మంజూరు చేశారు. వీటితో ఈ పనుల్లో భాగమైన ఎస్‌సిపి, టిఎస్‌పి పథకాల అమలుకు సంబంధించి సమావేశాల నిర్వహణ చేపడతారు.

ఇది ముస్లిం మహిళకు వెలుగుబాట

ముస్లిం మహిళలు అనాధికాలంగా అనుభవిస్తున్న వేదనకు విముక్తి లభించింది. తమ కన్నీటి ఆవేదనలకు స్వస్తిపలికే సమయం ఆసన్నమైంది. ఆనందం వెల్లివిరుస్తున్న వేళ, గుండెలో గూడుకట్టుకున్న బాధ క్రమంగా కనుమరుగైపోతున్న సమయం నిజంగా వారికి ఒక మరుపురాని మధురదినమే. అదే ముస్లిం మహిళలకు భరోసా ఇచ్చే తీర్పును సుప్రీంకోర్టు వెలువరించింది. ముమ్మారు 'తలాక్' చెప్పి విడాకులిచ్చే పద్ధతి ఏ రకంగా చూసిన చెల్లబోదని విస్పష్టంగా చెప్పింది. సమానత్వ హక్కు కోసం పోరాడుతున్న అతివలకు కొండంత అండనిచ్చింది.

ఈ సమస్యకు ప్రభుత్వం చట్టపరమైన పరిష్కారాన్ని చూపించాలంటూ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి భిన్నాభిప్రాయం వ్యక్తం చేసినా 3:2 ఆధిక్యంతో చరిత్రాత్మక తీర్పు వెలువడింది. చట్టాలతో పాటు ఖురాన్‌లోని అంశాలనూ అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనంలోని న్యాయమూర్తులు ఉటంకించారు. అనేకమందిపై ప్రభావం చూపించే ఈ తీర్పును ప్రభుత్వం స్వాగతించింది. ఈ సందర్భంగా జస్టిస్ లలిత్ మాట్లాడుతూ ముమ్మారు తలాక్‌తోపాటు ఖురాన్ చెప్పే మూలసూత్రాలకు విరుద్ధమైనవి ఏవైనా ఆమోదయోగ్యం కాదు. తలాక్ ఏకపక్షం అనేది విస్పష్టం. ఇది రాజ్యాంగానికి విరుద్ధం. దీనిని రద్దు చేయాల్సిందే. వివాహానికి పవిత్రతను, శాశ్వతత్వాన్ని ఖురాన్ ఆపాదిస్తుంది. అత్యంత అరుదైన సందర్భాల్లోనే తలాక్‌ను అనుమతించాలి. అప్పుడు రాజీకి ఒక ప్రయత్నం జరగాలి. అది ఫలిస్తే విడాకుల్ని వెనక్కి తీసుకోవాలి. తలాక్ కార్యరూపం దాల్చడానికి ముందు ఇవన్నీ తప్పనిసరిగా జరగాలని ఖురాన్ చెబుతోంది. ముమ్మారు తలాక్‌లో ఈ తలుపు మూసుకుపోతోంది, పవిత్ర ఖురాన్ చెబుతున్న ప్రాథమిక సూక్తులకు విరుద్ధంగా, షరియత్‌ను ఉల్లంఘించేదిగా ముమ్మారు తలాక్ ఉంది అంటూ జస్టిస్ నారీమన్, జస్టిస్ జోసెఫ్ పేర్కొన్నారు.

1400 సంవత్సరాలుగా ముస్లిం సమాజంలో కొనసాగుతూ వచ్చిన ఆచారానికి తెరదించింది. ముమ్మారు తలాక్‌తో విడాకులు ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన ఆరు పిటిషన్లపై ధర్మాసనం తీర్పునిచ్చింది. వివిధ హైకోర్టులు దీనిపై ఇచ్చిన తీర్పులను ఉటంకించింది. ఈ విషయంలో షమీమ్ అరా కేసు 'న్యాయపరమైన పూర్వత్వం'గా నిలవబోదన్న అఖిలభారత ముస్లిం పర్సనల్ లా బోర్డు వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమనీ, దానిని ఆరునెలల పాటు నిలుపు చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జె.ఎస్.ఖేహార్, జస్టిస్ ఎస్.అబ్దుల్‌నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. జసిస్టస్ కురియన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.ఎఫ్.నారీమన్, జస్టిస్ యు.యు.లలిత్‌లు మాత్రం దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ పద్ధతి రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. 'ముమ్మారు తలాక్‌తో పాటు ఖురాన్ చెప్పే మూలసూత్రాలకు విరుద్ధమైనవి ఏవైనా ఆమోదయోగ్యం ఆకదు. తలాక్ ఏకపక్షం అనేది విస్పష్టం. ఇది రాజ్యాంగానికి విరుద్ధం దీనిని రద్దు చేయాల్సిందే'నని ముగ్గురు న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ముమ్మారు తలాక్ ఇస్లాం మూలసూత్రాలకు లోబడి ఉందా లేదా అనే కీలక విషయంలో జస్టిస్ ఖేహర్, జస్టిస్ నజీర్‌లతో మిగిలిన ముగ్గురు న్యాయమూర్తులు విభేదించారు. 3:2 ఆధిక్యంతో భిన్నాభిప్రాయాలు నమోదైన దృష్ట్యా ముమ్మారు తలాక్‌ను రద్దు చేస్తున్నాం' అని సీజేఐ తీర్పునిచ్చారు.

ఈ సందర్భంగా జస్టిస్ జోసెఫ్ తీర్పును రాస్తూ ముమ్మారు తలాక్ విధానం ముస్లింల పర్సనల్ లాలో అంతర్భాగంగా పరిగణించాలన్న సీజేఐ అభిప్రాయంతో తాను ఏకీభవించడం అత్యంత కష్టమని అన్నారు. ఆయన అభిప్రాయంతో జస్టిస్ నారీమన్, జస్టిస్ లలిత్‌లు ఏకీభవించారు. ఖురాన్‌లోని సూక్తుల్లో జస్టిస్ జోసెఫ్ ఉటంకిస్తూ తలాక్‌కు సంబంధించినంత వరకు అవి చాలా స్పష్టంగా, ఎలాంటి సందిగ్ధతకు తావులేకుండా ఉన్నాయని చెప్పారు. ఈ అలవాటు సమానత్వం, హుందాతనాలకు విరుద్ధంగా ఉందన్న కేంద్రప్రభుత్వ వాదనను ఆయన సమర్థించారు. చట్టానికి మొదటి ఆధారం ఖురాన్ అనీ, దాన



ఔన్నత్యాన్ని కాపాడాలనీ చెప్పారు. ఖురాన్‌లో స్పష్టంగా లేని విషయాల్లోనే హదిత్, ఇజ్మా ఖియాస్ వంటివాటిపై ఆధారపడాల్సి ఉంటుందన్నారు. అందువల్ల ఖురాన్‌లో ఉన్నవాటికి విరుద్ధంగా ఈ మూడింటిలో ఏదీ ఉండరాదన్నారు. ఖురాన్‌క వ్యతిరేకంగా ఇస్లాం ఉండజాలదు' అని జస్టిస్ జోసెఫ్ చెప్పారు. తలాక్ పద్ధతి 14 శతాబ్దాలుగా అమల్లో ఉందన్న ముస్లిం పర్సనల్ లా బోర్డు వాదనను ఆయన తోసిపుచ్చారు. ఒక అలవాటు దీర్ఘకాలం నుంచి కొనసాగుతూ వస్తున్నంతమాత్రాన అది ఎప్పటికీ చెల్లుబాటవుతుందని చెప్పలేమన్నారు. ఇలాంటి అభ్యాసానికి రాజ్యాంగపరమైన రక్షణ ఉండదన్నారు. ఆ విషయంలోనే తాను సీజేఐతో విభేదిస్తున్నానని వివరించారు. ప్రాథమిక హక్కునైనా ఉపయోగించుకోకుండా ఆ అధికరణం కింద ఇంజంక్షన్ ఇవ్వడంపై తనకు తీవ్రసందేహాలున్నాయని చెప్పారు. ముమ్మారు తలాక్‌తో విడాకులు తీసుకోవడం రాజ్యాంగంలోని 14 అధికరణం ప్రసాదిస్తున్న సమానత్వం హక్కు ఉల్లంఘన కిందికే వస్తుందని జస్టిస్ నారీమన్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన విడిగా తీర్పు రాశారు. తలాక్ కేవలం చట్టపరంగా అనుమతించే పద్ధతి మాత్రమేననీ, అదే సమయంలో దానిని పాపపు చర్యగా హనాఫీ స్కూలే చెబుతోందని గుర్తు చేశారు. ఈ పద్ధతి తక్షణ జరిగిపోయేది, వెనక్కి రాలేనిది. కుటుంబానికి చెందిన మధ్యవర్తుల ద్వారా భార్యాభర్తలు పశ్చాత్తాపం చెంది వెనక్కి రావడానికి ఆస్కారమే దీనిలో లేదు. వివాహ బంధాన్ని కాపాడడానికి ఇలాంటి దానికి ఆస్కారం ఉండాలి. తలాక్ పద్ధతి ఖురాన్‌కు తగ్గట్టుగా కూడా లేదు. ఏకపక్షంగా, చపలచిత్తంతో వివాహబంధాన్ని విచ్ఛిన్నం చేసుకునేందుకు ఉపయోగపడుతోందనేది సుస్పష్టం' అని అన్నారు. షరియత్ న్యాయం వక్రీకరణకు గురైంది. ముమ్మారు తలాక్ పద్ధతి ఇస్లాం మౌలికాంశాలకు దూరంగా ఉంది. ప్రాచీనకాలంలో అరేబియా ప్రాంతంలో ఆడశిశువుల్ని సజీవంగా పాతిపెట్టే ఆచారాన్ని తలపించే విధంగా ఈ అనాచారం కొనసాగుతోంది' అఖిల భారత ముస్లిం మహిళా పర్సనల్ లా బోర్డు తరపున ఇస్లామిక్ మేధావి, కేంద్ర మాజీ మంత్రి ఆరిఫ్ మహ్మద్ ఖాన్ సర్వోన్నత న్యాయస్థానంలో వినిపించిన వాదన అది.

దీని చరిత్ర ఇది: ఒక హిందూ వారసత్వ వ్యాజ్య విచారణ సందర్భంగా విడాకుల కేసుల్లో ముస్లిం మహిళలు వివక్షను ఎదుర్కొంటున్నారా అన్న అంశాన్ని పరిశీలించేందుకు ధర్మాసనాన్ని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు 2015 అక్టోబరులో భారత ప్రధాన న్యాయమూర్తికి సూచించింది. ముమ్మారు తలాక్ ఉచ్చారణ, నిఖా హలాలా, బహుభార్యాత్వాలను సవాలు చేస్తూ దాఖలైన వ్యాజ్యాల విచారణకు రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయాలని ఈ ఏడాది ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు నిర్ణయించింది. షరియా నిర్దేశిత పద్ధతుల్ని అడ్డగోలుగా ఉల్లంఘించి 'వాట్సఅప్' లాంటి సావజిక మాధ్యమాల ద్వారానూ తలాక్ చెబుతున్న ధోరణులు పెరిగిపోతున్నాయి. 92శాతం ముస్లిం మహిళలు తలాక్ పద్ధతి పోవాలని కోరుతున్నట్లు 'భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్' అధ్యయనం వెల్లడించింది. బహుభార్యాత్వాన్ని నిషేధించిన ప్రతిచోటా అక్రమసంబంధాల జోరు పెరిగిందని, తలాక్ తరహాలో అనాయాసంగా భార్యను వదిలించుకొనే వీలులేకపోతే, హత్యలతో వాళ్లను తుదముట్టించే ప్రమాదం ఉందని ముస్లిం పర్సనల్ లా బోర్డు సుప్రీంకోర్టుకు ప్రమాణపత్రం సమర్పించింది. అనాగరిక ఆలోచనా ధోరణికి పరాకాష్ఠ అది. ఉన్నపళంగా భర్త వదిలేసిన ముస్లిం మహిళల వేదన ఎంత దుర్భరమో న్యాయకోవిదుడు జస్టిస్ వీఆర్ కృష్ణయ్యర్ 1971లో ఇచ్చిన తీర్పు కళ్లకు కడుతోంది. తర్వాత షాబానో కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పునకు గండికొట్టేలా అప్పటి రాజీవ్ ప్రభుత్వం ముస్లిం మహిళల మనోవర్తి చట్టం తెచ్చింది. ఆ మేరకైనా తనకు జీవనభృతి దక్కించాలంటూ దాఖలైన షమిమ్ అరా కేసులో 2002 అక్టోబరులోనే న్యాయస్థానం ఇచ్చిన తీర్పు అడ్డగోలు తలాక్‌ను రద్దు చేసి సంచలనం సృష్టించింది. 141 అధికరణ అనుసారం షమిమ్ అరా తీర్పునకే దేశంలో చట్ట ప్రామాణికత ఉందంటూ జస్టిస్ కురియన్ జోసెఫ్ చేసిన న్యాయనిర్ణయ నేడు బాధిత జనావళి కొండంత మేలు చేసినట్లుగా ఉంది. ❐



ఆరోగ్యానికి అల్లం

♦ క్యారెట్, టమాట కలిపి జ్యూస్ చేసి తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని నీళ్లలో కలుపుకుని తాగితే రక్తశుద్ధి అవుతుంది.

♦ అల్లంముక్కని ఎండబెట్టి పొడి చేసుకోవాలి. ఇందులో చిటికెడు జీలకర్ర పొడి, పంచదార కలిపి తింటే దగ్గు తగ్గుతుంది.

♦ నేరేడు చెక్కచూర్ణం కవిరి చూర్ణం సమానంగా కలిపి, కొద్దిగా ముద్ద కర్పూరం కూడా కలిపి రాస్తే దంతాలకి సంబంధించిన సమస్త బాధలు తగ్గుతాయి.

♦ కప్పు కలబంద గుజ్జుకు చెంచా పసుపు చేర్చి ఇబ్బంది పెట్టి ప్రాంతంలో రాస్తే నొప్పి త్వరగా తగ్గుతుంది. పెద్ద ఉల్లిపాయ, ఉప్పు కలిపి నూరి దానికి పంటికి వేసి రుద్దితే పండ్ల వెంట కారే రక్తం ఆగిపోతుంది.

♦ ప్రతీరోజు నీళ్లలో తులసి ఆకులు వేసుకుని తాగాలి ఇలా చేస్తే గొంతు ఇన్‌ఫెక్షన్ తగ్గుతుంది.

♦ స్వచ్ఛమైన ఇంగువ నిమ్మరసంతో నూరి దానిని పండ్లకి వేసి రుద్దితే పండ్ల వెంట కారే రక్తం ఆగిపోతుంది.

♦ జీలకర్ర, పంచదార కలిపి నమిలితే కడుపునొప్పి నుండి ఉపశమనం కలుగుతుంది.

♦ గ్లాసు నీళ్లలో పావు టేబుల్‌స్పూన్ యాలకుల పొడి కలుపుకుని తాగితే యూరినరీ ఇన్ఫెక్షన్ బాధ నుంచి బయటపడవచ్చు.

♦ గచ్చకాయ కాల్చిన మసి, పటిక, పోక చెక్కమసి-మూడింటిని కలిపి చిగుళ్ళకి రుద్దితే చిగుళ్ల వాపు, చీము, నెత్తురు కారటం, నోటి దుర్వాసన తగ్గుతాయి. ❐

ఆలోచనలతో పిల్లల్ని విస్మరించకండి

వ్యధ

కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అంటుంటారు వ్యక్తిత్వ వికాసనిపుణులు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం విద్యార్థులు, యువతలో ప్రేరణ కలిగించడానికి ఈ మాటలే ఎక్కువగా చెబుతుండేవారు. చిన్నతనం నుంచి నేను ఎన్నో కలలు కన్నాను. గొప్ప అధికారిని కావాలని, నాకంటే గొప్ప అధికారిని భర్తగా పొందాలని కోరుకునేదాన్ని. పి.జి. పూర్తి చేసిన తర్వాత సివిల్ సర్వీసు లేదా గ్రూప్ వన్ అధికారిణి కావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నాను. అయితే కుటుంబ పరిస్థితుల కారణంగా తప్పనిసరై పెళ్లి చేసుకోవాల్సి వచ్చింది. పెళ్లి చూపుల సమయంలోనే కాబోయే భర్తతో ఏకాంతంగా మాట్లాడి నా మనసులో మాట చెప్పాను. ఇద్దరం సివిల్స్ లేదా గ్రూప్ వన్ పరీక్షలకు సిద్ధమవుదామని కోరాను. అందుకు ఆయన కూడా సంతోషించారు. తను కూడా అదే లక్ష్యంతో ఉన్నానని చెప్పారు. ఆర్థికంగా ఉన్నతస్థితిలో లేనందున మొదట ఏదో ఒక ఉద్యోగం సంపాదించాలన్న ఉద్దేశంతో గ్రూప్ టు పరీక్షలు కూడా రాసానన్నారు. ఇద్దరి ఆశయాలు, ఆశలు కలవడంతో సంతోషంగా పెళ్లి చేసుకున్నాను. పెళ్లయిన నెలకే ఆయనకు గ్రూప్ టు అధికారిగా ఉద్యోగం వచ్చింది. అందరు నన్ను అదృష్టవంతురాలిగా పొగిడారు. ఆయన తన ఉన్నత్ క్ష్యం సాధించడంపై దృష్టి పెడతానన్నారు. నేను కూడా పోటీపరీక్షలకు సిద్ధమయ్యాను. అయితే శారీరక ధర్మాలపై నియంత్రణ లేకపోవడంతో గర్భవతినయ్యాను. మాతృత్వానికి మించిన ఉద్యోగం లేదన్న భావంతో ఒక బాబుకు తల్లినయ్యాను. రెండేళ్లు తరువాత పూర్తిస్థాయిలో పరీక్షలకు సిద్ధమవుతుండగా మళ్లీ గర్భం, మాతృత్వ అవరోధాలుగా పరిణమించాయి. పిల్లల సంరక్షణ, పెంపకం అనుకుంటూ ఆరేళ్లు గడిపేశాను. ఇప్పుడు సివిల్స్, గ్రూప్ వన్ పరీక్షలకు చదివే సమయం, ఓర్పు లేదు. దీంతో జూనియర్ లెక్చరర్‌గా అయినా ఉద్యోగం సంపాదించుకుందామన్న ప్రయత్నంలో ఉన్నాను. అయితే నా భర్త ద్వారా అయినా నా కలలు సాకారం చేసుకుందామంటే వీలుకావడం లేదు. ఆయన ఉద్యోగంలో చేరిన రెండేళ్లపాటు అన్ని పోటీపరీక్షలు కట్టి, స్థిరపడేందుకు కృషి చేశారు. తరువాత రెండుసార్లు ప్రయత్నం చేసి విఫలమయ్యారు. ఉద్యోగం చేస్తూ సివిల్ ్సకు ప్రిపేర్ కావడం కష్టమని గ్రూప్ టూకే పరిమితమయ్యారు. గత ఏడాది గ్రూప్‌వన్ పరీక్ష కూడా పాస్ కాలేకపోయారు. ఉద్యోగం చేస్తూ లక్ష్యాన్ని సాధించడం కష్టమని, ఉద్యోగానికి రాజీనామా చేయమంటే నా మాట వినడం లేదు. ఉద్యోగం పోయి, పరీక్ష పాస్‌కాలేకపోతే కష్టాలలో పడాల్సి వస్తుందని భయపడుతున్నారు. నా భర్త చాలా తెలివైన వాడని నాకు తెలుసు. ఆయన ఉద్యోగం మాని రోజుకు 18 గంటలు చదవగలిగితే టాప్‌ర్యాంకర్ కాగలడని నా నమ్మకం. ఆయనలో సానుకూల దృక్పథం పెంచి, లక్ష్యాన్ని సాధించడానికి తగిన మార్గం చూపండి. -శ్రీవల్లి, నెల్లూరు

అమ్మా, ఆశలు మాత్రమే మనిషిని అందలాలు ఎక్కించవని గ్రహించండి. ఆశలకు తగిన అర్హతలు, సామర్థ్యాలు, నైపుణ్యాలు వున్నప్పుడే అవకాశాలు మెరుగవుతాయి. అలాగే మానసిక, శారీరక, సామాజిక, పరిసరాలు మనల్ని నిత్యం ప్రభావితం చేస్తుంటాయి. కలలు కనడం, ఆశలు పెంచుకోవడం చాలా సులభం. అయితే వాటిని సాధించడం మాత్రం సులభం కాదు. అందుకే లక్ష్యాలను ఎంచుకునేటప్పుడే జాగ్రత్త పడాలంటారు విజ్ఞులు. మీరు ఎంచుకునే లక్ష్యాల పట్ల ముందు అవగాహన పెంచుకుని స్పష్టత ఏర్పరచుకోవాలి. దాన్ని సాధించడంలో వున్న సాధక బాధకాలు తెలుసుకోవాలి. ప్రణాళికాబద్ధంగా ఆలోచించాలి. సాధించగలమా లేదా అన్న అంశంలో వాస్తవికంగా ఆలోచించాలి. ఎన్నిరోజుల్లో లేదా సంవత్సరాలలో సాధించాలి, సాధించలేకపోతే ఏమి చేయాలి? అన్న అంశాలను తార్కికంగా ఆలోచించాలి. సానుకూల దృక్పథం అంటే ఆశలు పెంచుకోవడం కాదు. సాధించే మార్గాలు తెలుసుకొని ముందుకు వెళ్లడం. అవరోధాలు ఎదురైనపుడు ప్రత్యామ్నాయాలను అన్వేషించడం, ఓటమి ఎదురైతే తట్టుకుని నిలబడటం. ఊహలు వాస్తవాలకు మధ్య తేడా తెలుసుకోవడం. అంటే సానకూల దృకృథం అంటే సమగ్ర మానసిక పరిపక్వత అని నాభావం.



కాబట్టి మీ అంశం పరిశీలిస్తే మీరు కొంత ఎక్కువగా ఆశలు పెంచుకున్నారనిపిస్తుంది. సివిల్స్ పాసవడమే మీలక్ష్యం అయినప్పుడు పెళ్లి వాయిదా వేసుకుని వుండవచ్చు. పెళ్లయిన తర్వాత గర్భనివారణ జాగ్రత్తలు పాటించివుండవచ్చు. లేదా అన్ని బాధ్యతలతోపాటు పోటీపరీక్షల కోసం పట్టుదలతో కృషి చేసి వుండవచ్చు. అన్నింటిని విస్మరించి, ఇప్పుడు మీ భర్తపై ఒత్తిడి తేవడం అంతమంచిది కాదు. మీమాట విని ఉన్న ఉద్యోగం పోగొట్టుకుని, గ్రూప్ వన్ పరీక్షల్లో విఫలమయితే మీ బ్రతుకు భారమవుతుంది. వయస్సు మీరిన తరువాత పోటీపరీక్షలకు అర్హత కోల్పోతారు. ఆపై ఏదో ఒక ప్రైవేటు ఉద్యోగం వెదుక్కోవాల్సి వస్తుంది. దీంతో ఆర్థిక సమస్యలు ఎదురవుతాయి. కాబట్టి సానుకూల దృక్పథం పేరుతో గాలిలో మేడలు కట్టడం మాని, వాస్తవికంగా ఆలోచించండి. మీవారు ఉద్యోగం చేస్తూనే పోటీపరీక్షలకు సిద్ధమయ్యేలా చూడండి. అవసరమైతే కొన్నాళ్లు ఉద్యోగానికి సెలవు పెట్టించండి. అంత చేసినా ఫలితం కనిపించకుంటే డిపార్టుమెంటల్ పరీక్షలు రాసి ప్రమోషన్ తెచ్చుకునే విషయంపై శ్రద్ధ పెట్టవచ్చు. అలా ఎదిగి సివిల్ సర్వెంటు కన్ఫర్మ్ సివిల్ అధికారి స్థాయికి చేరినవారు చాలామంది ఉన్నారు. మీరు కూడా జూనియర్ లెక్చరర్ ఉద్యోగసాధనపై దృష్టి పెట్టండి. ఈ ఆలోచనలతో సతమతమవుతూ పిల్లల్ని విస్మరించకండి. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి ఆశలు, ఆశయాలు, లక్ష్యాలు సాధించేందుకు కృషి చేయండి.

- డాక్టర్ ఎన్.బి.సుధాకర్ రెడ్డి, సైకాలజిస్ట్

హా! గజానవా పోయితివా!

ఆధ్యాత్మికం

సాయిబాబాకు సమకాలికులైన యోగ్యులతో సత్సంబంధాలుండేవి. కొందరు సాయిబాబాను స్వయంగా వచ్చి దర్శించారు. మరికొందరు తమ తమ నమస్కారాలను సాయికి పంపేవారు. సాయి సమకాలికులలో గజానన్ మహారాజ్ ఒకరు. ఈయన షేగాంలో స్థిరపడ్డారు, సాయిబాబా షిర్డీలో స్థిరపడ్డాడు. ఇద్దరు తల్లితండ్రులెవరో తెలియదు. ఆ ఇద్దరి జన్మ సమయం మేదో తెలియదు. సాయిబాబా నైజాం ప్రాంతాల నుండి వచ్చినవాడంటారు. అయితే షేగాంమహారాజ్ (గజానన్ మహారాజు) మంధెనకు చెందిన వాడంటారు. మంధెనకు చెందిన రాజన్న అవధానిగారు తెలుగువారు అనేకులు ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారని వారిలో గజానన్ మహారాజు ఒకరని చెప్పేవాడు. మహారాష్ట్రలోని విదర్భ ప్రాంతంలో గజానన్ మహారాజు చిత్రం లేని గృహమే ఉండదు. సాయిబాబా వలె అంతటా ఖ్యాతిని ఆయనకున్నది. గజానన మహారాజు 8-9-1910 అంటే ఋషిపంచమి రోజున దేహాన్ని విడిచిపెట్టారు. తాము దేహాన్ని విడిచిపోతున్నామని షిరిడీలోని సాయినాథుల వలె ముందే తెల్పిన మహనీయులు. ఆ దినం అంటే ఋషిపంచమి వినాయక చవితి తరువాత దినం ఈ సంవత్సరం 28 ఆగస్టు (2017) సోమవారం నాడు వస్తుంది. సాయిబాబా 1910 ఋషిపంచమినాడు విచారగ్రస్తుడై ఉన్నాడు. 'హా! గజానన్‌పోయితివా' అంటూ చాలా సమయం విషణ్ణవరనుడై ఉన్నాడని గంగేడ్ శ్రీకృష్ణకపర్దే కుమారుడు తెలిపాడు. అక్కల్‌కోట మహారాజ్, సాయిబాబా, గజానన్ మహారాజులను త్రిమూర్తిస్వరూపాలుగా భావిస్తారు. గజానన్ మహారాజ్ కపర్దేను షిరిడేలోని సాయినాథుని ఆశ్రయింపుమని కోరినారు తన మహాసమాధి అనంతరం. ఇంకా నాసిక్‌కు చెందిన ధూమాల , నాగపూర్‌కు చెందిన బుట్టి కూడా గతంలో గజానన్ మహారాజు భక్తులే. గజానన్ మహారాజ్ కూడా సాయివలె తన మహాసమాధి అనంతరం కూడా భక్తులకు సాయం చేస్తానని మాట ఇచ్చాడు. గణపతి కోరాడే ప్రతిదినం గజానన్ మహారాజ్ సమాధిని సేవించే అంకితభక్తుడ. సాయిబాబా 1918 విజయదశమి నాడు మహాసమాధి చెందాడు. గజాపతి కోరాడేకు ఒకసారి విజయదశమినాడు గజానక్ మహారాజ్ మహాసమాధికి పంచామృతాభిషేకం చేయాలని కోరిక కలిగింది. ఇంకా ఆ దినమునే అన్నదానం చేయాలనే కోరిక కూడా ఆయనకు కలిగింది. ఆయన ఈ విషయాన్ని తన భార్యకు చెప్పాడు. ఆమె అంగీకరించలేదు. బహుశ గజానక్ మహారాజ్ సమాధి చెందినది ఋషిపంచమినాడు అని, విజయదశమి కారని తెలిసి, పంచామృతాభిషేకం, అన్నదానం ఆనాడు (ఋషిపంచమి) చేస్తే బాగుంటుందనే ఆలోచనలతో కావచ్చును. గణపతి కొరాడే నొచ్చుకున్నాడు. ఆ రోజు రాతి కొరాడే భార్యకు స్వప్నదర్శనమిచ్చారు గజాననులు. ఆమెను అడ్డుపడవలదన్నారు. అది స్వప్నమైనా, మెళకువయైనా ఒకటే అని ఆమెకు తెలుసు. గజానక మహారాజుల మాటను ఆమె కాదనగలరా? ఆమె సమ్మతించింది. భక్తిమార్గంలో సాధకుని భక్తి బండి పయనించాలంటే, ఆ బండికి ఉన్న రెండు చక్రాలు తిరగాలి. ఒక చక్రం తిరిగి, వేరొక చక్రం తిరగకుంటే బండి సాగదు. గజానకలు కొరాడే భక్తిబండిన భక్తిపథంలో నడిచే ఏర్పాటు అలా చేశారు. కొరాడే ఎంతో ఆనందపడ్డాడు. భక్తుని ఆనందమే గజాననకు ఆనందం. ఈనాడు విదర్భలో వేగం మహారాజుల సమాధి అందరినీ ఆకట్టుకుంటుంది. అది కేవలం సమాధిస్థలం కానేకాదు. అది యాత్రాస్థలం. రుషిపంచమినాడు 28-8-2017 గజానన్ మహారాజును స్మరించెదముగా. **- యం.పి.సాయినాథ్**



ఆచరణాత్మకం

ఇవి చేయాలి

♦ కచ్చితమైన ఆహార సమయాన్ని పాటించాలి.

♦ భోజనానికి, భోజనానికి మధ్యలో మూడుసార్లు స్నాక్స్ తీసుకోవాలి.

♦ సరిపడ నీరు తాగడం ఎట్టి పరిస్థితులలోనూ మరచిపోకూడదు. నీరు శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడానికి దోహదం చేస్తుంది.

♦ భోజనానికీ, భోజనానికీ మధ్యలో ఎక్కువ సమయం ఉండకూడదు. అదేవిధంగా తీసుకునే ఆహారాన్ని నాలుగైదుసార్లు కొద్ది కొద్దిగా తీసుకోవాలి.

♦ 20 నుండి 25గ్రాముల పచ్చి ఉల్లిపాయముక్కలను ఆహారంలో చేర్చుకోవాలి.

♦ తాజా కూరగాయలు, సలాడ్స్ తీసుకునే ఆహారంలో తప్పనిసరిగా చేర్చుకోవాలి.

ఇవి చేయకూడదు

♦ ఆహారం తీసుకున్న తరువాత వ్యాయామం అన్నది చేయకూడదు.

♦ వ్యాయామం చేసే ముందు నిపుణుల సలహా తీసుకోవడం తప్పనిసరి.

♦ పాదరక్షలు, బూట్లు లేకుండా పరిగెత్తడం, నడవడం వంటివి చేయకూడదు. ఎక్కువ ఎక్కువ ఆహారాన్ని ఎప్పుడూ తీసుకోకూడదు. తీసుకునే ఆహారాన్ని కూడా గబగబా కాకుండా నెమ్మదిగా బాగా నమిలి మాత్రమే తీసుకోవాలి. నూనెలో బాగా వేయించిన పదార్థాల జోలికి అస్సలు పోకూడదు.

♦ తీపి పదార్థాలకు దూరంగా ఉండాలి. తినాలి అనిపించినప్పుడు చిటికెడు మాత్రమే తీసుకోవాలి. ❐

వారా ఫలం

మేషం: వృత్తి రేకతలు, ఆరోగ్య భంగం, స్థానచలనం. వ్యాపారమందు ధనలాభాలను పొందుతారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు. కుటుంబంలోని శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

వృషభం: సంతానాభివృద్ధి, ధర్మరక్షణ, వ్యాపారంలో లాభాలకు అవకాశం. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పాత మిత్రుల నుండి శుభవార్తలు వింటారు. వస్తులాభం పొందుతారు. నూత నవిద్యలపై ఆసక్తి కలిగి ఉంటారు.

మిథునం: బంధుమిత్ర సందర్శనం, ధనప్రాప్తి యోగం. సంఘసేవా కార్యక్రమాలలో ఉల్లాసంగా పాల్గొంటారు. ముఖ్యమైన వ్యక్తులను కలుసుకుంటారు. నూతన విద్యలపై ఆస్తి కలిగి ఉంటారు.

కర్కాటకం: ధార్మిక చింతన, వృత్తియందు ధనలాభాలను పొందుతారు. శారీరక మానసిక సంతోషాలు. అనుకోని విధంగా ధన, వస్తు లాభాలు పొందుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వాహన యోగం.

సింహం: శుభకార్యానుకూలం, మిత్ర సందర్శనం. వృత్తియందు బాధలు, రుణబాధలు వెంటాడుతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. మిత్రుల నుండి శుభవార్తలు వింటారు.

కన్య: ధనాదాయం తోకూడి ఉంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. ఊహించని ఆహ్వానాలు అందుకుంటారు.

తుల: మానసిక ఆందోళనలు, వృధా కాలక్షేపములు. బంధు సందర్శనాలు చేస్తారు. ఆర్థికలావాదేవీలలో నిదానం అవసరం. మిత్రుల ద్వారా విలువైన సమాచారం అందుకుంటారు.

వృశ్చికం: విలాస జీవిత విశేషాలు, దేశాంతర ప్రయాణాలు చేస్తారు. వాహనాలు, స్థలాలు, గృహం కొనుగోలు యత్నాలు చేస్తారు. దైవదర్శనాలు చేసుకుంటారు. అనుకోని అతిథులను కలుసుకుంటారు.

ధనుస్సు: మనోవేదన, ఆరోగ్య భంగం, ఉద్యోగంలో కొన్ని చికాకులకు అవకాశం. దూర ప్రయాణాలు చేస్తారు. సన్నిహితుల నుండి స్వల్ప ధన లాభం పొందుతారు. బంధులను కలుస్తారు.

మకరం: కీర్తి భంగం, ప్రయాణాలలో ప్రమాదాలకు అవకాశం. ప్రయాణాలలో తొందరపాటు వద్దు. నూతన మిత్రులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

కుంభం: నీచులతో, దుర్మార్గులతో కలహాలకు అవకాశం. పాతమిత్రులను కలిసి సంతోషంగా గడుపుతారు. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. మనో ప్రశాంతత పొందుతారు.

మీనం: రావలసిన ధనం గూర్చి ఆలోచనలు చేస్తారు. ధనలాభాలను పొందుతారు. కొత్త వస్తువులు, వాహనాలు, ఆభరణాలను కొనుగోలు చేస్తారు. వృత్తివ్యాపారాలు అనుకూలంగా సాగుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



అన్నయ్యకు కత్తి గిఫ్ట్!

మెగాస్టార్ చిరంజీవి బర్త్డే వేడుకలు అభిమానులు ఘనంగానే జరుపుకున్నారు.. అయితే చిరంజీవి మాత్రం ఈసారి తన ఇంటికే పరిమితం అయ్యారు. అక్కడే అందరినీ కలిశారు.. అభిమానుల నుండి అప్యాయుల వరకు అందరూ అక్కడే ఆయనకు విషెస్ తెలిపారు.. అయితే వీరిలో హైలెట్ ఎవరంటే మెగాస్టార్ చెల్లెలు అనే చెప్పాలి.. ఆవిడ తన కొడుకు హీరో సాయి ధరమ్ తేజ్‌తో కలిసి విచ్చేసి అన్నయ్యకు ఇచ్చిన ఒక కానుక ఇపుడు హైలెట్‌గా అయిపోయింది. అల్‌రెడీ మెగాస్టార్ 151వ మూవీ టైటిల్ సైరా లో ఒక కత్తిని చూశాం.. ఇది ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వాడిని వీర ఖడ్గం అని చెబుతారు..అయితే ఇపుడు అటువంటి తరహా కత్తిని ఒకటి అమృత్‌సర్‌లో ప్రత్యేకంగా తయారు చేయించి తన అన్నయ్యకు కానుకగా ఇచ్చారు విజయ.. ఈ కత్తిని ఆమెతోపాటు కొడుకులు సాయిధరమ్‌తేజ్, వైష్ణవ్‌తేజ్ కూడ కలిసి అందించారు.. చిరంజీవి ఆ కత్తిని చేతపబట్టి ఫోజులు ఇస్తుంటే వారి ఆనందానికి అవధులు లేవనే చెప్పాలి..

పనిచేయటంలోనే రిలాక్స్

రంఘువరన్ బి.టెక్ తెలుగులో పెద్ద హిట్టవ్వడంతో దీని సీక్వెల్ విఐపి-2ను తమిళంతో పాటు తెలుగులో కూడా రూపొందించి ఈ శుక్రవారం రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన, దర్శకురాలు సౌందర్య మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలు మీ కోసం...



రఘువరన్ బి.టెక్ హిట్టవడమే విఐపి-2ను తెలుగులో కూడా చేయడానికి కారణమా?
అవును. రఘు వరుణ్ బి.టెక్ హిట్టవ్వడంతో దీన్ని తెలుగులో కూడా చేయడం కరెక్ట్ అనుకున్నాను.

తెలుగు రిలీజ్ ఎందుకు ఆలస్యమైంది?
ముందుగా రెండింటినీ ఒకేసారి విడుదలచేయాలని అనుకున్నాం. కానీ కొన్ని కారణాల తెలుగు ఆలస్యమైంది. ఇక తమిళంలో ఆ తమిళంలో ఆగస్టు 11దాటితే మంచి రిలీజ్ డేట్ లేదు. అందుకే అక్కడ ముందుగా రిలీజ్ చేశాం.

విఐపి-2కి రఘువరన్ బి.టెక్ కు తేడా ఏంటి?
ఈ సినిమాలో హీరో పాత్ర, సెంటిమెంట్స్. కామెడీ, మాస్ ఎలిమెంట్స్ అన్నీ రఘువరన్ లో ఉన్నట్టే ఉంటాయి. కాజల్ మేడమ్ పాత్రను నేను ఎలా ఎదుర్కొన్నాను అనేదే ఇందులో కొత్తగా కనిపించే పాయింట్.

ఈ సినిమా స్క్రిప్ట్ పర్తిచేయగానే సౌందర్యే డైరెక్టర్ అనుకున్నారా?
నేను ఈ స్క్రిప్ట్ రాయగానే సినిమాను ఎలా స్టార్ట్ చేయాలి అనే దానిపై అస్సలు క్లారిటీ లేదు. అదే టైమ్‌లో ఈ చిత్ర నిర్మాత థానుగారికి ఒక సినిమా చేయాల్సి ఉంది. సౌందర్య ఆలోచనలు కూడా గ్రాండ్‌గానే ఉంటాయి. అందుకే ఈ సినిమాకు ఆమె కరెక్ట్ అని నిర్ణయించాం.

సౌందర్యగారు మీరు చెప్పండి ధనుష్‌గారు రాసిన స్క్రిప్ట్ మొదటిసారి చూడగానే మీకు నచ్చిందా?
ఫస్ట్‌డ్రాఫ్ట్ చూడగానే చాలా బాగా అనిపించింది. ఎందుకంటే రఘువరన్ గురించి ఆయనకే బాగా తెలుసు. అందుకే ఆయన రాసిన కథ బాగా నచ్చింది.

సినిమాను తెలుగులోకూడా చేస్తామని కాజల్ గారికి ముందే చెప్పారా?
ఆమెకు అన్నీ తెలుసు. ఆమె కేవలం తమిళ సినిమా మాత్రమే చేయాలని అనుకోలేదు. హిందీకానిది ఏదైనాచేయాలని అనుకున్నారు.

రెండు భాషల్లో షూట్ చేయడానికి ఎన్నిరోజులు పట్టింది?
తమిళ్, తెలుగులో చేయడానికి 52 రోజులు పట్టింది.

సౌత్ ఇండస్ట్రీని, బాలీవుడ్‌ని, హాలీవుడ్‌ని వేరు చేసే అంశాలు ఏమిటి?
నేను ఎలా పనిచేస్తున్నాను. సినిమా చేసేవాళ్ళు ఎలా చేస్తున్నారు అనేది ఎక్కడైనాతేడా చూపిస్తుంది. బాలీవుడ్ నుంచి పర్ఫెక్షన్ ఎలా ఉంటుందో నేర్చుకున్నాను. ఇది నా వ్యక్తిగత ఉద్దేశ్యం మాత్రమే.

మీరు చాలా రోజులుగా బిజీ బిజీగా ఉన్నారు కదా రిలాక్సేషన్ కోసం ఏం చేస్తారు?
నాకు పనిచేయడమే రిలాక్సే షన్. ఎప్పుడూ పనిచేస్తూనే ఉంటాను. చిన్న పిల్లలకు ఆడుకోవడం ఎలాగో నాకుపనిచేయడం అలాగే. చేసే పనిని ఎంజాయ్ చేస్తూ చేయాలని అనుకుంటాను.



లక్కు డబులైంది!

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో అవకాశం అంటే హీరోయిన్లు ఎగిరి గంతేస్తారు.. ఎందుకంటే త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమాలో హీరోయిన్‌కు ఇటు గ్లామర్‌గా, అటు యాక్టింగ్ పరంగా పేర్కొస్తుంది..అందులోనూ స్టార్ హీరోలతో తీసే సినిమాల్లో ఛాన్సు దొరికిదంటే అదృష్టం వరించిందన్న మాటే. ముజ్ను సినిమాతో తెలుగులో అడుగుపెట్టిన సుందరి అనుమ్మాన్యుయేల్‌కు లక్కు డబులైంది.. అతి తక్కువ టేంలోనే త్రివిక్రమ్ డైరెక్షన్‌లో రెండో సినిమా చేసే అవకాశం ఆమె తలుపు తడుతోంది. ప్రస్తుతం త్రివిక్రమ్ పవన్ సినిమా షూటింగ్‌లో పనుల్లో బిజీగా ఉన్నారు..అనంతరం తన తర్వాత సినిమా యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో చేసేందుకు స్క్రిప్టు రెడీ చేసుకుంటున్నారు.. అందులో హీరోయిన్‌గా అను ఇమ్మాన్యుయేల్‌ను తీసుకోవాలని ఆలోచిస్తున్నారనేది ఫిల్మ్‌నగర్ టాక్.. ప్రస్తుతం ఎన్టీఆర్ జై లవకుశ షేటింగ్‌లో బిజీగా ఉన్నారు.. ఈసినిమా పని పూర్తయిన వెంటనే త్రివిక్రమ్ సినిమాపై ఫోకస్ పెట్టనున్నారు.

న్యూ ఫొటో లుక్
-రకుల్‌ప్రీత్ సింగ్



ఏది చేసినా అలాగే చేస్తా: బోయపాటి



అల్లుడు శ్రీను ఫేం బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా గ్లామర్ స్టార్ రకుల్ ప్రీత్‌సింగ్ హీరోయిన్‌గా ద్వారకా క్రియేషన్స్ పతాకంపై మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో యువ నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మించిన లవ్, ఫ్యామిలీ యాక్షన్‌ఎంటర్‌టైనర్ చిత్రం జయ జానకి నాయక. ఈ చిత్రం ఇటీవల రిలీజై యునానిమస్ హిట్ టాక్‌తో అన్ని సెంటర్స్‌లో విజయ దుంధుబి మ్రోగిస్తోంది. ఆల్ కమర్షియల్ ఎలిమెం ట్స్‌తో ఈ చిత్రాన్ని అత్యద్భుతంగా రూపొందించి ఇది బోయపాటి మార్క్ సినిమా అని మరొక్కసారి జయ జానకి నాయకతో ప్రూవ్ చేసుకున్నారు. హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను, నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి, నటులు నందు, ప్రభు, శివన్నారాయణ, శ్రావణ్, నటి రూప, కళా దర్శకుడు సాగి సురేష్, డిస్ట్రిబ్యూటర్ హరి తదితరులు పాల్గొన్నారు.హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సినిమాని ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా నా థాంక్స్. నా లైఫ్ చేంజింగ్ ఫిల్మ్ ఇచ్చిన బోయపాటి శ్రీనుగారికి నా కృతజ్ఞతలు. నన్ను చాలా సపోర్ట్ చేసి నాకు ఎంతో కాన్ఫిడెంట్స్ ఇచ్చారు. సినిమా మొదలు పెట్టినప్పుడు ఇది ప్రతి గుండెను తాకే సినిమా అవుతుందని చాలా కాన్ఫిడెన్స్‌తో సినిమా తీశాం. మా చిత్రాన్ని ఆదరించి ఇంకా పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు.హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్ మాట్లాడుతూ ఒక మంచి సినిమాని సపోర్ట్ చేసి ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి నా థాంక్స్ అన్నారు. నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ మా చిత్రం మూడోవారంలో కూడా హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో న్ అవుతూ ఉంది. డైరెక్టర్ బోయపాటి శ్రీను మాట్లాడుతూ ఈ సినిమాని ఎంతగానో నమ్మి చేశాను. నేను ఏది చేసినా అలాగే చేస్తాను. ఎన్ని జనరేషన్స్ మారినా హ్యూమన్ రిలేషన్స్ మారవు. ఆ పాయింట్ ఎన్ని రకాల సినిమాలు అయినా తీయొచ్చు. అవి ఎప్పటికైనా సక్సెస్ అవుతాయని అన్నారు.

చైతూ సామ్‌ల పెళ్లి చాలా సింపుల్‌గా



నాగచైతన్య, సమంతలు త్వరలోనే పెళ్లిపీటలెక్కబోతున్నారు.. అక్టోబర్ 6,7 తేదీల్లో వీరు గోవాలో పెళ్లికి రెడీ అవుతున్నారు.. అక్కినేని ఫ్యామిలీకూడ వీరి పెళ్లిపనుల్లో బిజీగా ఉంది.. అయితే ఈ పెళ్లికి ఇండస్ట్రీలో ఎవరెవర్ని పిలుస్తా స్తున్నారనే దానిపై జనాల్లో విపరీతమైన ఆసక్తి ఉంది.. అయితే అక్కినేని నాగార్జున సతీమణి అక్కినేని అమల క్లారిటీ ఇచ్చారు.. నాగచైతన్య, సమంతల పెళ్లి పనుల్లో బిజీగా ఉన్నారని, షాపింగ్స్ గట్రా పనులతో తీరికలేకుండా గడుపుతున్నారని చెప్పిన అమల.. చైతు సామ్‌ల పెళ్లి చాలా సింపుల్‌గా జరగబోతోందని, కేవలం కొద్దిమంది సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలోనే ఈ పెళ్లి జరుగబోతోందని చెప్పారు..ఈ జంట చూడముచ్చటైందని పేర్కొన్నారు అమల.



సచిన్.. వీడెవడే

సచిన్, ఇషా గుప్తా హీరో హీరోయిన్లుగా వైకింగ్ మీడియా అండ్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై తాతినేని సత్య దర్శకత్వంలో రైనా జోషి నిర్మిం చిన చిత్రం వీడెవడే ఈ సినిమా సెప్టెం బరు 8న విడుదలవుతుంది. ఈ సందర్భంగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగింది. సచిన్ జోషి, దర్శకుడు తాతినేని సత్య,సి.కల్యాణ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శివప్రసాద్ గుడిమిట్ల తదితరులు పాల్గొన్నారు.దర్శకుడు తాతినేని సత్య మాట్లాడుతూ ఎస్.ఎం.ఎస్, బీమిలి కబడ్డీ జట్టు, శంకర సినిమాలు అన్నీ రీమేక్ చిత్రాలే. నేను తెలుగులో చేసిన స్ట్రయిట్ మూవీ వీడెవడు .బినేంద్ర మీనన్ సినిమాటోగ్రఫీ, థమన్ మ్యూజిక్, రఘు కులకర్ణి ఆర్ట్, సహ అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. సచిన్ జోషిగారు ఎక్సలెంట్‌గా నటించారు. మంచి థ్రిల్లర్ మూవీ. అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి. సెప్టెంబరు 8న విడుదల చేస్తున్నాం అన్నారు .సి.కల్యాణ్ మాట్లాడుతూ డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వస్తోన్న సినిమా ఇది. టైటిల్ చాలా ఆసక్తిగా ఉంది. దర్శకుడు సత్య సినిమాను ఎంతో ఇంటెలిజెంట్ స్క్రీన్‌ప్లేతో తెరకెక్కించాడు. తెలుగు, తమిళంలో సినిమా సెప్టెంబరు 8న సినిమా విడుదలవుతుంది. సెప్టెం బరు 2న సినిమా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహిస్తాం అన్నారు.సచిన్ జోషి మాట్లాడుతూ మంచి థ్రిల్లర్ మూవీ. నా రోల్‌లో పాజిటివ్ యాంగిల్. నెగటివ్ యాంగిల్ రెండూ ఉన్నాయి. సినిమాలో అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయి. లవ్, యాక్షన్, స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే మూవీ. ప్రేక్షకులు నా నుండి ఏదైతే ఆశించి వస్తారో ఆ ఎలిమెంట్స్ అన్ని సినిమాలో ఉన్నాయి అన్నారు.



రాబోయే శుక్రవారం విడుదల కానున్న సినిమాల్లో అర్జున్‌రెడ్డి పైనే అందరిలోనూ అమితాసక్తి ఉంది. దీంతో చిత్ర యూనిట్ కూడా విడిదలపట్ల ఆతురగా ఎదురుచూస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు సందీప్ రెడ్డి వంగ మీడియాతో మాట్లాడారు. ఆ విశేషాలే మీకోసం....

ఆ పోస్టర్లో తప్పుందని అనుకోను



సినిమా ఎలా ఉండబోతోంది?
సినిమా ఎమోషనల్‌గా ఉంటుంది. పాత్రలు కూడా పూర్తిగా ఎమోషన్ మీదే నడుస్తాయి.

అసలు సినిమా కథేమిటి?
చాలా మందికి నిజ జీవితంలో బ్రేకప్ లవ్ స్టోరీ ఉంటుంది. ఆ లవ్‌స్టోరిలో ఉండే డార్క్ మూడ్ మీద సినిమా తీయాలనుకున్నాను. ఆ ఆలోచనలో నుండి వచ్చిందే ఈ సినిమా.

మీ హీరో విజయ్ ఎలా చేశాడు?
చాలా బాగా చేశాడు. వారం రోజులు వర్క్ షాప్ చేసిన తర్వాత అతన్ని చూజ్ చేసుకున్నాను. థియేటర్లలో అతని పెర్ఫార్మెన్స్ మీ మతి పోగొడుతుంది.

అర్జున్‌రెడ్డి పాత్రకు ఇన్స్పిరేషన్ ఎవరైనా ఉన్నారా?
నా జీవితంలో నా చుట్టూ జరిగిన సంఘటనల ఆధారంగా, వ్యక్తుల ఆధారంగా స్ఫూర్తి పొంది స్క్రిప్ట్ రాసుకున్నాను.

అసలు మీ బ్యాక్‌గ్రౌండ్ ఏంటి?
నాది వరంగల్. నేను ఫిజియోథెరపీ చేశాను. ఆ తర్వాత ఆస్ట్రేలియాలో ఫిలిం మేకింగ్లో ఫీజీ చేశాను.

ఇంతకుముందు సినిమాలేవైనా చేశారా?
నాగార్జున గారి కేడి సినిమాకు డైరెక్షన్ డిపార్ట్మెంట్లో పనిచేశా. ఆ తర్వాత మళ్ళీ మళ్ళీ ఇది రానిరోజు కి స్క్రిప్ట్ వర్క్ చేశాను.

లిప్ లాక్ పోస్టర్ల వివాదం విషయంలో మీ స్పందన ఏంటి?
ఆ పోస్టర్లో తప్పుందని నేను అనుకోను. ఎందుకంటే అదొక డీప్ ఫీలింగ్. పోస్టర్ చూస్తే హీరో హీరోయిన్ ఇద్దరూ కళ్లు మూసుకునే ఉంటారు.

సెన్సార్ బోర్డు అభ్యంతరం చెప్పిన పదాల్ని ఏం చేశారు?
అవును. సెన్సార్ బోర్డు కొన్ని పదాలకు అభ్యంతరం చెప్పింది. వాటిని మ్యూట్ చేశాం.

సినిమా రన్ టైం ఎక్కువగా ఉన్నట్టుంది?
ఒక్కో సినిమాకి కొంత టైమ్ పిరియడ్ ఉంటుంది. ఎమోషనల్‌గా చెబితే ఆ రన్ టైమ్ బోర్ కొట్టదు. ఈ సినిమాకు అంతే. మూడు గంటలు పెద్ద విషయం కాదు.

హీరోయిన్‌కు సినిమాలో లిప్‌లాక్స్ ఉంటాయని చెప్పారా?
చెప్పలేదు. ఎందుకంటే ఆమె జబల్ పూర్‌లో స్టేజ్ ఆర్టిస్ట్. అక్కడ వాళ్ళకు పెర్ఫార్మెన్స్ అనేది దైవంతో సమానం. సినిమాకు అవసరం అనిపిస్తే ఎలాంటి సన్నివేశమైనా చేస్తారు. వాళ్ళ సంగతి నాకు ముందే తెలుసు కనుక లిప్‌లాక్స్ గురించి చెప్పలేదు.

మీ నెక్ట్స్ ప్రాజెక్ట్స్ ఏంటి?
రెండు స్క్రిప్ట్లు రెడీగా ఉన్నాయి. ఒక పెద్ద హీరో నుండి కాల్స్ కూడా వస్తున్నాయి. ముందు ఇది సక్సెస్ అయితే నెక్ట్స్ స్క్రిప్ట్ మీద వర్క్ చేస్తాను.

ఇన్ఫోసిస్‌కు నందన్ నీలేకని వచ్చేస్తున్నారు..!

బోర్డుకు సంస్థాగత ఇన్వెస్టర్ల లేఖ



బెంగళూరు, ఆగస్టు 23: దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు ఇన్ఫోసిస్ యాజమాన్యానికి లేఖరాస్తూ మాజీ సిఇఒ నందన్ నీలకేనిని తిరిగి రప్పించాలని కోరారు. ఆయనరాకతో ఇన్ఫోసిస్ వాటాదారుల్లో కొంతవరకైనా విశ్వాసం పెరుగుతుందని ఆయన అన్నారు. నందన్ నీలేకని కంపెనీని 2009లో వీడివెళ్లారు. వెను వెంటనే విశిష్టగుర్తింపుప్రాధికార సంస్థ (యుఐడిఎఐ)కు అధిపతిగా ఆధార్‌ను విజయవంతంగా దేశంలో అమలుచేసారు. దేశంలో పలువురు అగ్రగామి సంస్థాగత ఇన్వెస్టర్లుగా మేం ఈలేఖను రాస్తున్నట్లు ఇన్వెస్టర్లు వాటాదారులు వివరించారు. ఈ సంస్థ ప్రతి ఒక్కటి కూడా ఇన్ఫోసిస్‌లో వాటాదారులుగా ఉన్నారు. ఇటీవలిపరిణామాలు తమను ఎంతో కలవరపరిచాయని చెపుతు న్నారు. పరస్పరం చర్చించిన తర్వాత మాజీ సిఇఒ నందన్ నీలేకనిని బోర్డులోకి తీసుకుంటే కొంత విశ్వాసం పెరుగుతుందని, నీలేకనికి ఆయన హోదాకు తగిన పదవిని కల్పించాల్సి ఉంటుందని సంస్థాగత ఇన్వెస్టర్లు అభిప్రాయపడ్డారు. ఆయన హయాంలో వాటాదారులు, కస్టమర్లు, ఉద్యోగుల విశ్వాసం చూరగొన్న ట్లు సంస ఆథగత ఇన్వెస్టర్లు వివరించారు. ఈ సమయంలో నీలేకని వంటి వారి రాక ఎంతో అవసరమని యాజమాన్యం గుర్తించి నందన్‌ను వెంటనే పిలిపించాలని ఆయనరాకతో ఇన్ఫోసిస్‌ను పట్టిపీడిస్తున్నసమస్యలన్నీ మటు మాయం అవుతాయన్న ధీమా వ్యక్తంచేశారు. ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, ఐడిఎఫ్‌సి ఎఎంసి, డిఎస్‌పి బ్లాక్‌రాక్ ఇన్వెస్ట్‌మెంట్‌మేనేజర్స్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స, బిర్లా సన్‌లైఫ్ ఎఎంసి, ఐసిఐసిఐప్రుడెన్షియల్ లైఫ్, ఎస్‌బిఐ ఫండ్స్ మేనేజ్ మెంట్, కోటక్ మహీంద్ర అసెట్ మేనేజ్‌మెంట్, హెచ్‌డిఎఫ్‌సి అసెట్ మేనేజ్‌మెంట్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ ఎఎంసి, రిలయన్స్ నిప్పన్‌లైఫ్ ఎఎంసి సంస్థలకుచెందిన సిఇఒలు, ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్లు, ఛీఫ్ ఇన్వె స్ట్‌మెంట్ అధికారులు సంతకాలు చేసారు. లాగే దేశీయసంస్థాగత ఇన్వెస్టర్ల పరంగా కూడా బోర్డుకు మరికొందరు లేఖలు రాసినట్లు సమాచారం. ప్రస్తుతం ఇన్ఫోసిస్‌లో దేశీయ వాటాదారులు మ్యూచ్యువల్‌ఫండ్స్ 8.96శాతం, బీమా కంపెనీలు 11.02శాతం, ఎల్‌ఐసి 7.04శాతం, మ్యూచువల్‌ఫండ్ ఇన్వెస్టర్ హెచ్‌డిఎఫ్‌సి ట్రస్టీకంపెనీ 2శాతం, విదేశీ ఇన్వెస్టర్ ఓప్పెన్‌హీమర్ డెవలపింగ్ మార్కెట్స్‌ఫండ్ 2.16శాతంగా ఉన్నాయి. ఇదిలా ఉండగా ఇన్ఫోసిస్ మాజీ సిఎఫ్‌ఒ వి.బాల కృష్ణన్ కూడా నందన్ నీలేకని సిఇఒ ఎండిగా రావాలని ఆశించారు. నందన్‌నీలకేనిని ఇన్ఫోసిస్ ఛైర్మన్‌గా తీసుకురావాలని ఆయన కోరారు. ఇన్ఫోసిస్ వ్యవస్థాపక బృందంలో ఒకరైన నీలేకని రాకతో మొత్తం సమస్యలు పరిష్కరించగలరని ఆయన హయాంలో మంచి పనితీరును చూపించిన నీలేకనిని ఛైర్మన్‌గా తీసుకు రావాలని బాలకృష్ణన్‌పేర్కొన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఛైర్మన్‌ఆర్.శేషసాయి, కోఛైర్మన్ రవివెంకటేషన్‌లు వెంటనే దిగిపోవాలని కూడా ఆయన సూచించారు.

వస్తే ఆయన ఛైర్మన్‌గానే రావాలి. ఒక సమర్థుడైన సిఇఒను అన్వేషించడం ఇన్ఫోసిస్‌ను ప్రారంభించిన ఏడుగురు వ్యవస్థాపకుల్లో నీలేకని ఒకరు. ఆయన
ఆయనవల్లనే సాధ్యం అవుతుంది. ఆయన హయాంలో ఇన్ఫోసిస్‌లో లెక్కకు కంపెనీకి సిఇఒగా 2002 నుంచి 2007 వరకూ బాధ్యతలు నిర్వహించి
మించిన కస్టమర్లు ఉన్నారని ఆయన అన్నారు. నీలేకని గ్లోబల్ ఇమేజ్ ఉన్న తర్వాత 2009లో ఆధార్‌ప్రాజెక్టుకు నియమితులైన సంగతి తెలిసిందే.

పారిశ్రామిక ప్రముఖులని అన్నారు. ఆయన పనిచేసిన భారీప్రాజెక్టులు ఆధార్ వంటివి ఇందుకు నిదర్శనమని, అందుకే ఆయన్ను సరైన తరుణంలో బోర్డులోకి తీసుకువస్తే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఊహాగానాలకు తెరదించినట్లవుతుందని అన్నారు. అయితే మరో 48 గంటల్లో ఇన్ఫోసిస్‌కు నీలేకని వచ్చే అంశంపై స్పష్టత వస్తుందని ఐటి వర్గాలుపేర్కొంటున్నాయి. దేశంలోని రెండో అతిపెద్ద ఐటిసేవల కంపెనీగా నిలిచిన ఇన్ఫోసిస్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సంక్షోభం నుంచి గట్టెక్కించగలిగే వ్యక్తి ఆధార్ సృష్టికర్త నందన్‌నీలేకని మాత్రమేనని కంపెనీలోని ఒకవర్గం పేర్కొంటున్నది. నందన్‌నీలేకని తిరిగి ఇన్ఫోసిస్‌లోకి రావడం, ఆయనకు అప్పగించే బాధ్యతలపై మరో 48 గంటల్లో స్పష్టత వచ్చేఅ వకాశం ఉందని కంపెనీ వర్గాలు పేర్కొంటున్నాయి. కంపెనీ సహ వ్యవస్థాపకులు నారాయణమూర్తి ఇన్వెస్టర్లతో నిర్వహించే సమావేశం వాయిదా పడింది. మూర్తిఅనారోగ్య కారణాల రీత్యా బుధవారం సాయంత్రం 6.30గంటలకు జరగాల్సిన సమావేశాన్ని ఈ నెల 29కి వాయిదావేసారు. ఈనేపథ్యంలోనే నందన్‌నీలేకని పునరాగమనంపై వార్తలు వెలువడ్డాయి. నీలేకనివస్తారన్న పుకార్లతో మార్కెట్లలో కంపెనీ షేర్లు 2.8శాతం పెరిగాయి. మరింత సానుకూల ఫలితాలు వస్తాయనడానికి ఇదే ఉదాహరణ అని పలువురు పేర్కొంటున్నారు.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
డిఎల్‌ఎఫ్	186.00	6.10
భారతిఎయిర్‌టెల్	431.80	2.41
ఐడిఎఫ్‌సిబ్యాంకు	55.65	2.39
ఐఒబి	23.15	3.35
టాటాస్టీల్	633.40	2.28
రిల్‌ఇన్‌ఫ్రా	474.90	2.25
ఆంధ్రాబ్యాంకు	51.40	3.11
జెట్‌ఎయిర్‌వేస్	574.05	3.10
గెయిల్‌ఇండియా	384.20	2.02
ఐడియా	90.55	3.01
సన్‌టివి	714.50	2.34

మార్కెట్ నష్టాలు (బిఎస్‌ఇ)

టెక్‌మహీంద్ర	429.75	-2.13
బాటాఇండియా	679.05	-0.51
సన్‌ఫార్మా	468.75	-0.45
టైటాన్	608.05	-1.21
ఐటిసి	282.25	-0.28
ఇన్‌ఫ్రాటెల్	382.90	-1.14
ఎంఅండ్‌ఎం	1372.85	-0.13
టిసిఎస్	2493.00	-0.12
హాత్‌వే	31.90	-0.62
డాబర్	298.50	-0.81
హిందుస్థాన్‌యూనిలీవర్	1187.55	-1.10

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	82
డ్రెస్సడ్	(Dressed)	97
విత్ స్కిన్	(with skin)	136
స్కిన్‌లెస్	(Skinless)	160

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (24 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్	355	Hyderabad
(రిటైల్ ధర రూ.4.15		(Retail Price Rs.4.15)
విజయవాడ	359	Vijayawada
గోదావరి	359	Godavari
విశాఖపట్నం	362	Visakha
వరంగల్	357	Warangal
చిత్తూరు	390	Chittoor
చెన్నై	397	Chennai
ముంబయి	400	Mumbai
న్యూఢిల్లీ	360	New Delhi
కోల్‌కతా	394	Kolkata
బెంగళూరు	382	Bangalore
నమక్కల్	387	Namakkal

బులియన్ ధరలు

	23 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29450	29450
22 క్యారెట్లు (10గ్రా)99.5	27570	27570
వెండి .999 (కేజి)	41915	41915
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29440	28440
22 క్యారెట్లు (10గ్రా)99.5	27560	27560
వెండి .999 (కేజి)	41905	41905
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29460	29460
22 క్యారెట్లు	27580	27580
వెండి బార్ (కేజి)	41933	41933
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29490	29490
22 క్యారెట్లు (10గ్రా)	27610	27610
వెండి (కేజి)	41952	41952
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29460	29460
22 క్యారెట్లు (10గ్రా)99.5	27580	27580
వెండి .999 (కేజి)	41915	41915
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29460	29460
22 క్యారెట్లు	27580	27580
వెండి బార్ (కేజి)	41915	41915

ప్రభుత్వ బ్యాంకుల విలీనానికి కేంద్రకేబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 23: కేంద్రకేబినెట్ మరికొన్ని ప్రభుత్వరంగ బ్యాంకుల విలీనానికి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ఈ కేబినెట్ సమావేశం వివరాలను వెల్లడించాల్సి ఉంది. ప్రభుత్వానికి 21బ్యాంకుల్లో మెజార్టీ వాటాలున్నాయి. ఆసియాలోని మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన భారత్‌లో మూడొంతుల బ్యాంకింగ్ ఆస్తులున్న వ్యవస్థ ప్రభుత్వరంగ బ్యాంకింగ్‌దేనని చెప్పాలి. అలాగే ఈ బ్యాంకులు 150 బిలియన్ డాలర్ల నిరర్థక ఆస్తులను కూడా భారీగానే కలిగి ఉన్నాయి. 2019 నాటికి ప్రభుత్వరంగ బ్యాంకులకు కొత్త మూలధన వనరులు అవసరం అవుతాయి. బేసెల్3 నిబంధనలను పూరించేందుకు బ్యాంకులకు ప్రభుత్వపరంగా వనరులు ఖచ్చితంగా అందించాల్సిన పరిస్థితులున్నాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడి ప్రభుత్వంబ్యాంకింగ్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు వీలుగా పునరేకీకరణ తథ్యమని భావించింది. ఇందులో భాగంగా మొదటిసారిగా భారతీయస్టేట్ బ్యాంకులో అనుబంధ బ్యాంకుల విలీనాలను ప్రతిపాదించింది. బ్యాంకుల విలీనం వార్తలు వెలువడగానే బ్యాంక్ ఆఫ్ ఇండియాషేర్లు 2.7శాతం, పంజాబ్ నేషనల్ బ్యాంకు షేర్లు 2.3శాతం, కెనరాబ్యాంకు షేర్లు 1.9శాతంపెరిగాయి. ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ



మీడియాతో మాట్లాడుతూ కేంద్రకేబినెట్ బ్యాంకుల పునరేకీకరణకు సంబంధించిన యంత్రాంగానికి ఆమోదం తెలిపిందని వెల్లడించారు. విలీనాలకు సంబంధించి ఒక మినిస్టీరియల్ ప్యానెల్‌ను ఏర్పాటుచేసి ప్రతిపాదనలను పరిశీలిస్తుందని అన్నారు. బ్యాంక్స్‌బోర్డుల నుంచి అందినప్రతిపాదనలను పరిశీలించిన తర్వాత విలీన కార్యాచరణకు తెస్తుందని జైట్లీ వివరించారు. కేబినెట్ ఇందుకు సంబంధించిన విధివిధానాల రూపకల్పనకు ఆమోదం తెలిపిందని, ప్రభుత్వ బ్యాంకుల విలీనాలకు సంబంధించిన వ్యవహారాలపై మినిస్టీరియల్ ప్యానెల్ పనిచేస్తుందన్నారు. బ్యాంకింగ్ రంగంలో పటిష్టమైన పోటీతత్వం అధిగమించగలిగే పెద్ద బ్యాంకులను ఏర్పాటుచేసే లక్ష్యంతో ఉందని జైట్లీ వెల్లడించారు. అయితే ఈ విలీనాలు కేవలం వాణిజ్యపరంగా గిట్టుబాటు కావాల్సి ఉంటుందని ఆయన అన్నారు. సూత్రప్రాయంగా అంగీకరించడంతో బ్యాంకులు న్యాయశాఖ, సెబి అనుమతులు కూడా సాధించాల్సి ఉంటుంది. కేంద్రప్రభుత్వం రిజర్వుబ్యాంకుతో సంప్రదించినతర్వాత ఈస్కీంను ఖరారు చేస్తుంది.

అమలులోకి వస్తున్న కొత్తనోట్లు

చిల్లర కొరత తీర్చేందుకు రూ.200, రూ.50నోట్లు

ముంబయి,ఆగస్టు 23: అక్రమనగదు చెలామణి, నకిలీ కరెన్సీ నోట్లకు అడ్డుకట్టవేసేందుకు రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.200 నోట్లను ముద్రిస్తున్న అంశం ఇటీవలే వెలుగులోనికి వచ్చింది. ఈ కొత్త నోటు ఆగస్టు నెలాఖరులో లేదా సెప్టెంబరు తొలివారంలో చెలామణిలోకి వస్తుందని సమాచారం. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న కొందరు అధికార వర్గాలు ఈ సమాచారం వెల్లడించాయి. అయితే రూ.200 నోట్ల అందుబాటులో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు 50 కోట్ల నోట్లను ముద్రించినట్లు ఆర్థికశాఖ సమాచారం. రూ.100, రూ.500నోట్ల మధ్య మరో కరెన్సీ నోటు ఇప్పటివరకూ లేదు. దీనితో రూ.200నోటు మంచి ఆదరణ పొందుతుందని ఆర్‌బిఐఅంచనా. అంతేకాక రూ.200 నోట్లు అందరికీ అందుబాటులోకి తెచ్చేందుకు ఆర్‌బిఐ అన్నిచర్యలు తీసుకుంటున్నదని బ్యాంకింగ్ నిపుణులు చెపుతున్నారు. ప్రధానమంత్రి గత ఏడాది పెద్దనోట్ల రద్దు ప్రకటించిన తర్వాత చెలామణిలో కరెన్సీ నోట్లకు విపరీతమైన కొరత వచ్చినసంగతి తెలిసిందే. అలాగే మరో



సారి వెయ్యిరూపాయల నోట్లనుప్రవేశపెట్టే యోచనలేదని కూడా ఆర్‌బిఐ ప్రకటించింది. గత ఏడాది రూ.500, రూ.1000నోట్లు రద్దుచేసిన తర్వాత రూ.100 రూ.500మధ్యలో రూ.200 కరెన్సీనోటును తీసుకురావాలన్న డిమాండ్ భారీగా వినిపించింది. కేవలం ఎక్కువ విలువలున్న రూ.2000 నోట్లతో ఎక్కడచూసినా చిల్లర నోట్ల కొరత ఎదుర్కొంటున్నందున రూ.200నోట్లను చెలామణిలోకి తీసుకురావాలని చూస్తోంది. అలాగే మహాత్మాగాంధీ సిరీస్‌లో కొత్త రూ.50 నోట్లను కూడా ఈనెలలోనే తీసుకువస్తామని ఆర్‌బిఐ ప్రకటించింది. కొత్త ఫ్లోరోసెంట్ బ్లూరంగులో ఉన్న ఈనోట్లలో హంపి రథం వెనుకవైపు ఉంటుంది. 66మిల్లీమీటర్లు, 135 మిల్లిమీటర్ల పొడవుతో ఉంటుంది. మొదటిగా ముందువైపు 50అంకె ముద్రించి ఉంటుంది. హ్యాలోగుర్తు కూడా వెనుక,ముందు కూడా ముద్రిస్తారు. వాటర్ మార్క్ ఇతర అన్ని ఫీచర్లు ఒక్కటే. దేవనాగరి లిపిలో మహాత్మాగాంధీ చిత్రంమధ్యలో ముగ్రించి ఉంటుంది. నోట్ల ముందుకుడివైపు అశోక్ స్తంభం ముద్రిస్తారు. ఆర్‌బిఐ గవర్నర్ సంతకం ఆర్‌బిఐ చిహ్నాం ఈనోట్‌లో ఉంటాయి. నోట్లు ముద్రించిన సంవత్సరం వివరాలు వెనుకవైపు ఎడమపక్కన కనిపిస్తుంది.

స్టాక్‌మార్కెట్లకు జోష్!

రియాల్టీ, బ్యాంకింగ్ పిఎస్‌యుల మద్దతు

లాభాల్లో ముగిసిన మార్కెట్లు

ముంబయి,ఆగస్టు 23: స్టాక్ మార్కెట్లలో సెన్సెక్స్, నిఫ్టీ ఒకటిశాతం చొప్పున పెరిగాయి. రియాల్టీ, మెటల్, బ్యాంకింగ్, ప్రభుత్వరంగ సంస్థల స్టాక్స్‌లో కొనుగోళ్లు పెరగడం, అంతర్జాతీయ మార్కెట్ల మిశ్రమ ధోరణులు ఇందుకు ఊతం ఇచ్చాయి. 30షేర్ బిఎస్‌ఇ సూచి 276.16 పాయింట్లు పెరిగి 31,568.01 వద్ద ముగిసింది. 50షేర్ ఎన్‌ఎస్‌ఇ సూచి 86.95 పాయింట్లు పెరిగి 9852.5 పాయింట్లవద్ద నిలిచింది. రెండు సూచీలు కూడా వరుసగా రెండోట్రేడింగ్‌లో బలపడ్డాయి. వినియోగరంగ ఉత్పత్తుల సూచీ ఎఫ్‌ఎంసిజి మినహా ఇతర బిఎస్‌ఇ సూచీలన్నీ కూడా సానుకూలంగా ముగిసాయి. రియాల్టీ సూచి 3.48 శాతం, మెటల్ 1.81శాతం, బ్యాంకింగ్ 1.39 శాతం, పిఎస్‌యు 1.2శాతం పెరిగాయి. వినియోగరంగ ఉత్పత్తులసూచి మాత్రం 0.75 శాతం, ఎఫ్‌ఎంసిజి 0.04శాతం క్షీణించాయి. రియాల్టీ స్టాక్స్ డిఎల్‌ఎఫ్ 8శాతంపెరిగింది. ఆడిట్‌కమిటీ ప్రస్తుతం విధిగా బదిలీచేయాల్సిన ప్రాధాన్యతాషేర్లపై పరిశీలించి నివేదిక ఇస్తుంది. సింగపూర్ సావరిన్ వెల్త్‌ఫండ్ జిఐసికి నివేదిక ఇస్తుందని తేలింది. కేంద్రకేబినెట్ బ్యాంకుల విలీనాలకు సూత్రప్రాయంగా అంగీకారం తెలపడంతో బ్యాంకింగ్ సూచి కూడా పెరిగింది.



సెన్సెక్స్‌లో టాప్ ఐదు లాభాలుపొందిన సంస్థల్లో అదానిపోర్టులు 2.79 శాతం, భారతి ఎయిర్‌టెల్ 2.41శాతం, టాటాస్టీల్ 2.28శాతం, డా.రెడ్డీస్ 2.25శాతం, ఇన్ఫోసిస్ 1.98శాతంచొప్పున లాభపడ్డాయి. నష్టపోయిన సంస్థల్లో హిందూస్థాన్ యూనిలీవర్ 1.05శాతం, సన్‌ఫార్మా 0.45శాతం, ఐటిసి 0.28శాతం, పవర్‌గ్రిడ్ 0.21శాతం ఎంఅండ్‌ఎం 0.13శాతం చొప్పున క్షీణించాయి. ఇక ఫోర్టిస్ హెల్త్‌కేర్ షేర్లు 7.3శాతం పెరిగాయి. మంగళవారం ఒక్కరోజే 60.59 కోట్ల బ్లాక్‌డీల్‌లో ముగిసింది. గోల్డ్‌మాన్‌శాక్స్ కొనుగోలు రేటింగ్‌తో మరింత మద్దతునిచ్చింది. ఇన్ఫోసిస్ కూడా ట్రాక్‌లోనికి వచ్చి లాభాల్లోకి మళ్లింది. సంస్థాగత ఇన్వెస్టర్లు దేశీయ ఇన్వెస్టర్లతోపాటే కొనుగోళ్లు పెంచారు. మంగళవారం ఒక్కరోజే రూ.435 కోట్లు పెట్టుబడులు పెట్టారు. ఇక విదేశీ మార్కెట్లపరంగా డౌజోన్స్ పారిశ్రామిక సగటు 196.14పాయింట్లు పెరిగి 21,899.89గా నిలిచింది. స్టాండర్డ్ అండ్ పూర్ 500 24.14 పాయింట్లు లాభపడి 2452.51 పాయింట్లవద్ద నిలిచింది. నాస్‌డాక్ 84.35పాయింట్లు లాభపడి 6297.48వద్ద స్థిరపడింది. అంతర్జాతీయంగా చూస్తే ఆసియా స్టాక్స్ స్థిరంగా నిలిచాయి. వాల్‌స్ట్రీట్‌లో టెక్ షేర్లు, యూరోప్ మార్కెట్లలో మైనింగ్‌కంపెనీ షేర్లు మద్దతునిచ్చాయి. ఇక బిఎస్‌ఇలో మిడ్ క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు రెండూ కూడా ఒకటిశాతం చొప్పున పెరిగాయి.

ఎస్సార్‌స్టీల్‌పై టాటా, పోస్కోల ఆసక్తి!

ముంబయి, ఆగస్టు 23: ఎస్సార్‌గ్రూప్ తమ ఆస్తులను రష్యాకు చెందిన రాస్‌నెఫ్ట్‌కు విక్రయ ప్రక్రియను పూర్తిచేసిన తర్వాత వెనువెంటనే రూయా కుటుంబం అధీనంలోని మెటల్ బిజినెస్‌ను కూడా కొనుగోలు చేసేందుకు కొందరు ముందుకువస్తున్నారు. టాటాస్టీల్, పోస్కో సంస్థలు ప్రస్తుతం ఇబ్బందుల్లో ఉన్న ఎస్సార్ స్టీల్‌ను కొనుగోలుచేసేందుకు మరింతగా ఆసక్తి చూపిస్తున్నాయి. టాటాస్టీల్ ప్రాథమికంగా ఆసక్తిని చూపించింది. ఎస్టార్‌స్టీల్ ఆసంస్థ ఆస్తులను కొనుగోలుపై దృష్టిపెట్టింది. అంతేకాకుండా అంతర్జాతీయ వ్యూహాత్మకసంస్థలు పోస్కోవంటి భారీ సంస్థలు కూడా ఎస్సార్‌స్టీల్‌న ుకొనుగోలుకు ముందుకు వస్తున్నాయి. టాటాస్టీల్ ఇప్పటికే ఎస్సార్‌స్టీల్స్ ఐఆర్‌పి అల్వరెజ్ అండ్‌మార్షల్ ఇండియా వృత్తినిపుణులను సంప్రదించిందన్న వార్తలువెలువడ్డాయి. ఎస్సార్‌స్టీల్‌కు చెందిన దివాలా చట్టం, దివాలా, దివాలా నియమావళికింద కంపెనీ ఆస్తులను పరిష్కరించేందుకు ఆయన పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నేషనల్‌కంపెనీలా ట్రిబ్యునల్ ఎస్సార్ స్టీల్ దివాలాకేసును ఈనెలలోనే పరిష్కరించేందుకు నిర్ణయించింది. రిజర్వుబ్యాంకుపై ఎస్సార్ దాఖలుచేసిన పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు కొట్టివేసిన తర్వాత కంపెనీపై దివాలా చట్టాలను అమలుచేయాలని సూచించింది. బ్యాంకింగ్‌వ్యవస్థలో భారీగా పేరుకునిపోయిన అతిపెద్ద 12 రానిబాకీల ఖాతాల్లో ఎస్సార్ స్టీల్ ఒకటి. భారతీయ రిజర్వుబ్యాంకు వీటినుంచి రికవరీలకుమరింతగా చట్టాలకు పదును పెట్టింది. ఎస్సార్‌స్టీల్ బ్యాంకర్లకు రూ.45వేల కోట్లకుపైబడి చెల్లించాల్సి ఉంటుంది. బ్యాంకులు ఇప్పటికే రూ.31,671 కోట్లరుణాలను నిరర్థక



ఆస్తులుగా ప్రకటించాయి. ఎస్‌బిఐ ఆధ్వర్యంలో 22 బ్యాంకుల కూటమి ఈ బకాయిల్లో 93శాతం వాటా ఉంది. బోర్డు ఆమోదించిన పునర్వ్యవస్థీకరణ ప్యాకేజి అమలుకు సిద్ధం అవుతున్నతరునంలో ఆర్‌బిఐ నోటిఫికేసన్ జారీచేసిందని ఎస్సార్‌స్టీల్ తన పిటిషన్‌లో వాదించింది. గడచిన ఏడాదికాలంలో రూ.3467 కోట్లు చెల్లించామని, 4500 మంది ఉద్యోగులున్నారని, ఎలాంటి చర్యలు తీసుకున్నా కంపెనీ పాలన తీరుతెన్నుల్లో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని వివరించింది. అంతేకాకుండా కంపెనీని మూసివేసే పరిస్థితులు ఎదురవుతాయని కూడా వెల్లడించింది. ఎస్సార్‌స్టీల్ సమస్యల్లో ఉన్నప్పటికీ కంపెనీ నిర్వహణ మార్జిన్లు ఇతర కంపెనీలను ఆకర్షిస్తున్నాయి. ఎస్సార్‌గ్రూప్ ఆకర్షిస్తోంది. ఈవారంలోనే ఎస్సార్‌గ్రూప్ దీర్ఘకాలంగా జాప్యం జరుగుతూ వస్తున్న ఎస్సార్‌రాస్‌నెఫ్ట్ కూటమి 12.9 బిలియన్ డాలర్లు అంటే 83 వేల కోట్ల ప్యాకేజిప్రక్రియను పూర్తిచేసింది భారత్‌లోకి వచ్చిన అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదేనని అంచనా. దీనితో కంపెనీ గ్రూప్ రుణభారం 11 బిలియన్ డాలర్లమేర తగ్గించినట్లయింది. అందువల్లనే ఎస్సార్ స్టీల్‌పై భారీ ప్రాజెక్టుల దృష్టిసారించాయని చెప్పాలి.

ఐఎఫ్‌ఐటి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ప్రదర్శన

హైదరాబాద్,ఆగస్టు 23: పర్యావరణ సాంకేతికపరిజ్ఞానంపై మరింత అవగాహన పెంపొందించేందుకు ఐఎఫ్‌ఐటి ఆధ్వర్యంలో తొలి వాణిజ్యప్రదర్శన నిర్వహిస్తున్నట్లు మేస్సేముంచెన్ ఇండియా సిఇఒ భూపీందర్‌సింగ్ వెల్లడించారు. హైదరాబాద్ నగరం పరంగా ఆసియాలోనే శరవేగంగా విస్తరిస్తోందని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు అనువుగా ఉంటుందన్న లక్ష్యంతో తొలివాణిజ్య సదస్సుప్రదర్శనను ఇక్కడే ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవలికాలంలో భారత్ ఫార్మసీరంగం పలు ప్రధాన పర్యావరణ సవాళ్లు ఎదుర్కొంటున్నదన్నారు. తీసివేయలేని వ్యర్థాలు, కలుషిత నీరు, బయోమెడికల్ వ్యర్థాలు వంటి అంశాలను ఈ పరిశ్రమకు సవాల్‌గా నిలిచాయన్నారు భారత్‌లో టెక్నాలజీ పారిశ్రామిక సేవలందించేందుకు తమసంస్థట్రేడ్ ఫెయిర్ ఇక్కడినుంచే శ్రీకారం చుడుతున్నట్లు వివరించారు. ఇప్పటికే 18 దేశాల నుంచి 160కిపైగా ఎగ్జిబిటర్లు ఈట్రేడ్ ఫెయిర్‌లో భాగస్వాములవుతాన్నారు



ఐఎఫ్‌ఎటి భారత్‌ప్రోత్సాహకపర్యటన ఈనెల 30వ తేదీ గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోను, సెప్టెంబరు ఒకటవ తేదీ న్యూఢిల్లీలోను, సెప్టెంబరు 8వ తేదీ ముంబైలోను జరుగుతుందని భూపీందర్‌సింగ్ వెల్లడించారు. విద్యుత్ ఉత్పత్తి, ఇంధన సామర్థ్య టెక్నాలజీభూసార శుద్ధి తదితర రంగాలకు చెందిన పరిశ్రమలు ఉన్నాయి. భారత్ అంతర్జాతీయ శాస్త్రవేత్తలు పారిశ్రామిక నిపుణులతో సాంకేతికాంశాలపై నివేదికలు, ప్యానెల్‌చర్చలు ఆయా వర్గాల అనుభవాల పరస్పర మార్పిడి వంటి అంశాలు ఈ ట్రేడ్ ఫెయిర్‌లో అత్యంత ప్రోత్సాహ కార్యక్రమంగా ఉంటుంది. భారత్‌కు చెందిన పినాకీ బాదురి ఆధ్వర్యంలో విద్యుత్ ప్లాంట్లకోసం ఆధునిక నీటి వ్యర్థజలాల శుద్ధి వ్యవస్థనిర్మానంలో కొత్త టెక్నాలజీ ఉంది. కిశోర్‌పంప్స్ వ్యర్థజలాలయాజమాన్యం సీవేజ్‌పంపింగ్‌లో కొత్తశకం అనేఅంశాలపై ప్రసంగాలుంటాయి.

నెఫ్రోప్లస్‌తో ఇ-సహాయ్ ఒప్పందం

హైదరాబాద్, ఆగస్టు 23: నగరానికి చెందిన స్టార్టప్ కంపెనీ ఇ-సహాయ్ నెఫ్రోప్లస్ కంపెనీతో టైఅప్‌చేసుకుంది. ఈ ఒప్పందంద్వారా కంపెనీకి రవాణా భాగస్వామిగా వ్యవహరిస్తుంది. ఇసహాయ్ దేశంలోనే మొట్టమొదటి మెడికల్ ట్యాక్సీ అంబులెన్స్‌గా వ్యవహాటిస్తోంది. భారత్‌లో అతిపెద్ద డయాలిసిస్ నెట్‌వర్క్ ఉన్న నెఫ్రోప్లస్‌కు ఇసహాయ్ టైఅప్ వల్ల రవాణా సౌకర్యంమరింతమెరుగుపడుతుందని ఇసహాయ్ వ్యవస్థాపకులు భరద్వాజ్ వెల్లడించారు. ఈ భాగస్వామ్యం వల్ల సుమారు 2300 మంది రోగులకు ఎంతో మేలుజరుగుతుందని ఒక్క నగరంలోనే ఆరు నెఫ్రోప్లస్ కేంద్రాలు పనిచేస్తున్నట్లు వివరించారు. వచ్చేనెల్లోనే నెఫ్రోప్లస్ వైజాగ్‌లో సేవలు ప్రారంభిస్తోంది. కంపెనీ



మైఇండ్‌మెడ్‌టెక్ ఇన్నొవేషన్స్ సంస్థపరంగా ఇసహాయ్‌ని ఏర్పాటుచేసింది. ఈఏడాది జనవరిలోనే కార్యకలాపాలు ప్రారంభించి వైద్య అత్యవసర సేవలను ప్రారంభించింది. కంపెనీ వ్యవస్థాపకులు హరిభరద్వాజ్ మాట్లాడుతూ గడచినారునెలల్లో నెఫ్రోప్లస్ పైలట్‌ప్రాజెక్టుగా తీసుకుని మంచి సేవలు అందించినట్లు తెలిపారు. 99శాతం కస్టమర్ సంతృప్తి దక్కిందన్నారు. అందుబాటులో వైద్యరవాణాను తీసుకురావడం పట్ల నెఫ్రోప్లస్‌తోపాటు కస్టమర్లు కూడా హర్షం వ్యక్తంచేసారన్నారు. నెఫ్రోప్లస్ వ్యవస్థాపకులు సిఇఒ విక్రమ్ వుప్పాల మాట్లాడుతూ ఇసహాయ్ అంబులెన్స్ టెక్నాలజీ సేవలతో నగరంలో మరింతగా తమసేవలు విస్తరించే అవకాశం కలిగిందన్నారు రెండు సంస్థలకు ఈ మెడికల్ ట్యాక్సీసేవల్లసేవలుమరింత వృద్ధిచేసేందుకు వీలుకలుగుతుందని తమ నైపుణ్యం మరింత విస్తరించగలుగుతున్నామని వివరించారు.

టాటాసన్స్ అధ్యక్షుడిగా బన్‌మాలి అగ్రవాలా



ముంబయి, ఆగస్టు 23: టాటాసన్స్ అధ్యక్షుడిగా బన్‌మాలి అగ్రావాలా నియమితులయ్యారు. టాటా సన్స్ బోర్డు ఈమేరకు ప్రకటన వెలువరించింది. అగ్రావాలా మౌలికవనరులు, రక్షణరంగం, ఏరోస్పేస్ రంగాలకు ప్రాధాన్యం వహిస్తారు కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్‌కు రిపోర్టు చేస్తారు. అగ్రావాలా అంతకుముందు జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీకి దక్షిణాసియా సిఇఒ అధ్యక్షునిగా పనిచేసారు. 2013వరకూ కంపెనీలో పనిచేసిన అగ్రావాలా టాటాపవర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేసారు. బన్‌మాలి తన కొత్త బాధ్యతలను అక్టోబరు ఒకటవ తేదీ నుంచి చేపడతారని టాటాగ్రూప్ ప్రకటించింది.

పర్యాటక రంగానికి మధ్యప్రదేశ్ కేంద్రం

పర్యాటకమండలి అదనపు ఎండి శ్రీకాంత్ పాండే

హైదరాబాద్, ఆగస్టు 23: పర్యాటక రంగపరంగా మధ్యప్రదేశ్‌కు ఏటేటా మరింతగా యాత్రీకులు సందర్శనకు వస్తున్నారని ఐఎఎస్ అధికారి మధ్యప్రదేశ్ పర్యాటక మండలి అదనపు ఎండి శ్రీకాంత్ పాండే వెల్లడించారు హైదరాబాద్‌లో రోడ్‌షో నిర్వహించిన పర్యాటక మండలి వన్యప్రాణులు, తీర్థయాత్రలు, వారసత్వం, ఆహ్లాదం వంటి పర్యాటక ప్రాంతాలు ఎంతో ఆకర్షిస్తాయని ఆయన అన్నారు. బహుళ సంస్కృతులు, పలు మతాల జీవనశైలిలకు మధ్యప్రదేశ్‌ప్రాతినిధ్యం వహిస్తుందని, ఈ బహుళ తత్వం ఈప్రాంతానికి గర్వకారణమని అన్నారు. జల్‌మహోత్సవ్, సాహిత్య, సంగీత వేడుకలు, ఇతరఎన్నో ఆకర్షణలకు తోడుగా రోడ్‌షోలు పర్యాటకరంగానికి పటిష్టమైన పునాదులు వేసాయన్నారు. సాల్ వృక్షాలు, వెదురు పొదలతో 77,7-00 చదరపు కిలోమీటర్ల అటవీ విస్తీర్ణాన్ని కలిగి ఉండటంతోపాటు తొమ్మిది జాతీయ పార్కులు సాత్పురా వన్యప్రాణి సంరక్షణ కేంద్రం, నేషనల్ చంబల్ గడియల్ శాంచురీ లాంటి 25వ వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలతో ఖజురహో, భిమ్‌బెట్కా, సాంచి వంటి మూడు యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలాలతో మధ్యప్రదేశ్ ఎవరికైనా ఎన్నో అద్భుతాలు అందిస్తుందని అన్నారు. గ్వాలియర్,మండు లాంటి



అందమైన పురావస్తు స్థలాలు, ఇంద్రాసాగర్, గాంధీ సాగర్, తవ బార్గిలాంటి జలాశయాలు మరెన్నో సాంప్రదాయఉత్సవ్‌లు పర్యాటకులకుమరింత స్ఫూర్తినిస్తాయన్నారు. పెట్టుబడులకు కూడా మధ్యప్రదేశ్ అకర్షణీయ గమ్యస్థానంగా నిలిచిందన్నారు. భోపాల్‌ల అక్టోబరు 27-29వ తేదీవరకూ జరిగే ట్రావెల్ మార్ట్, ఇందిరాసాగర్ డామ్ వద్ద అక్టోబరు 15-జనవరి రెండవ తేదీవరకూ జరిగే జల్‌మహోత్సవ్‌లు ముఖ్యమైనవని అన్నారు. మండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఓంవిజయ్‌చౌదరి మాట్లాడుతూ విభిన్న సంస్కృతుల మేలుకలయిక మధ్యప్రదేశ్ అని ప్రతిఒక్కరూ సందర్శించాల్సిన ప్రాంతాలు ఎన్నో ఉన్నాయన్నారు.

రైల్వే బోర్డుకు కొత్త చైర్మన్‌గా లోహానీ

ఎయిరిండియా సిఎండికి దక్కిన అవకాశం
ఆదేశాలు జారీ చేసిన కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ
వరుస ప్రమాదాలకు బాధ్యత తనదేనంటూ మిట్టల్ రాజీనామా



న్యూఢిల్లీ, ఆగస్టు 23 : యుపిలో నాలు గురోజుల వ్యవధిలో రెండు రైలు ప్రమాదాలు చోటు చేసుకో వటంపై నైతిక బాధ్యతగా కేంద్ర రైల్వే మంత్రి సురేష్ ప్రభు రాజీనామా వ్యవహారం నడుస్తుండగానే, ప్రమాదాలకు తనది బాధ్యతంటూ రైల్వేబోర్డు చైర్మన్ ఎకె మిట్టల్ మంగళవారం తన పదవికి రాజీనామా చేయటంతో మిట్టల్ రాజీనామాను ఆమోదించిన కేంద్రప్రభుత్వం ఎయిరిండియా సిఎండిగా ఉన్న అశ్వనీ లోహానీని బోర్డు కొత్త చైర్మన్‌గా నియమించింది. ఈ మేరకు కేంద్ర రైల్వేమంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. గతంలో ఢిల్లీ రైల్వే డివిజన్‌లో డిఆర్‌ఎంగా బాధ్యతలు నిర్వహించిన లోహని, జాతీయ రైల్ మ్యూజియం సంచా లకునిగా, రైళ్ల ప్రత్యామ్నాయ ఇంధన ఏర్పా టు సంస్థ ప్రధాన కార్యనిర్వహణాధి కారిగానూ బాధ్యతలు నిర్వహించిన అనుభవముంది. ప్రపంచలోనే అత్యంత పురాతనమైన ఆవిరి ఇం జన్‌తో ఫెయిర్ క్వీన్ ఎక్స్‌ప్రెస్‌ని విజయవంతంగా నడిపించడంతో పాటు గిన్నిస్‌బుక్ రికార్డును భార తీయ రైల్వే శాఖ దక్కించుకోవటంలో ఆతని కృషి అనిర్వచనీయం. నాలుగు ఇంజనీరింగ్ డిగ్రీలు సొంత చేసుకున్న ఆయన మధ్యప్రదేశ్ పర్యాటకాభివృద్ధి, భారత పర్యాటక అభివృద్ధి సంస్థల పురోగమని, ఆవిరి ఇంజన్లతో రైళ్లను నడిపే విధానాలపై రాసిన పుస్తకాలు పేరెన్ని కగన్నవి. తాజా పరిణామాల నడుమ బాధ్యతలు స్వీకరిస్తున్న లోహనీ నేతృత్వంలో రైల్వేలు మరింత పురోగమిస్తాయని రైల్వే కార్మిక సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

రైల్వేలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి ప్రణాళిక

న్యూఢిల్లీ, ఆగస్టు 23 : రైల్వేశాఖ వచ్చే కొద్ది సంవత్సరాల్లో దాదాపు రెండులక్షల ఉద్యోగాల భర్తీకి ప్రణాళిక సిద్ధంచేస్తోంది. రైలుప్రమాదాలు, భద్రతపై పెరుగుతున్న ఆందోళన నేపథ్యంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీపై దృష్టిపెట్టింది. రైల్వేలో భద్రతా సంబంధిత ఉద్యోగాలే 16శాతంఖాళీగా ఉండడంతో రైల్వే ట్రాక్‌ల నియంత్రణ, పెట్రోలింగ్ కష్టంగా మారింది. దీంతో వీటిని భర్తీచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రపంచంలో నాలుగో అతిపెద్ద రైలు నెట్‌వర్క్ ఉన్న భారతీయ రైల్వే భద్రతా చర్యలు పెంచడానికి దాదాపు రెండు లక్షల ఉద్యోగులను నియమించుకోవాలని నిర్ణయించింది. భద్రత, నిర్వహణ విభాగంలో భారీగా పోలీసులను నియమించనుందని రైల్వే సీనియర్ అధికారి ఒకరు చెప్పారు. దీంతో రైల్వేశాఖలో మొత్తం ఉద్యోగుల సంఖ్య 15శాతం పెరిగి మొత్తం 1.5మిలియన్లకు చేరనుంది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో రైల్వేశాఖ రూ.15వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. 2016డిసెంబర్ నాటి గణాంకాల ప్రకారం రైల్వే ఉద్యోగాల సంఖ్య 1.3మిలియన్లు ఉండగా గ్రూప్ సి, డి విభాగాల్లో 2,25,823ఖాళీలు ఉన్నాయి. గత మూడు సంవత్సరాల్లో ప్రతి ఏటా సగటున 115రైలు ప్రమాదాలు జరుగగా 650మంది మరణించారు. ఈ ప్రమాదాలు ఎక్కువగా మానవరహిత రైల్వే క్రాసింగ్‌ల వద్దే జరుగుతున్నాయి.

ఆర్థికమంత్రిని కలిసిన ఇన్ఫోసిస్ కోఛైర్మన్



న్యూఢిల్లీ, ఆగస్టు 23: ఇన్ఫోసిస్‌లో నెలకొన్న అంతర్గతసంక్షోభం మార్కె ట్లలో షేర్ల పతనం తిరిగి నిలేకని రాకతో పెరుగుతున్న షేర్లు వంటి వాటిపై సమగ్రచర్చలు నివేదిక ఇచ్చేందుకుఇన్ఫోసిస్ కోఛైర్మన్ రవి వెంకటేశన్ ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీని కలిసారు. కంపెనీలో సిఇఒ విశాల్ సిక్కా రాజీనామా తర్వాత నెలకొన్న పరిణామాలు తదనం తరం ప్రమోటర్లకు బోర్డుయజామాన్యానికి నెలకొన్న వివాదాలువంటి వాటిపై వెంకటేషన్ మంత్రిని కలిసి మొత్తం వివరించినట్లు తేలింది. పరిష్కార కార్యాచరణను తీసుకున్న చర్యలను కూడా వాటాదారులకు ఎప్పటికప్పుడు వివరించినట్లు తెలిపారు. గడచిన శుక్రవారమే ఇన్ఫోసిస్ సహవ్య వస్థాపకులు సిక్కా రాజీనామా చేయడం, ప్రధానంగా తనపై వ్యక్తిగత ఆరోపణలు సంధిం చడమేనని చెప్పడం నారాయణమూర్తి తనకు కంపెనీ ముఖ్యమని ప్రకటించడం వంటి సంఘటనలు జరిగాయి. నారాయణమూర్తి కంపెనీలో సిఇఒకు నిర్ణయించిన వేతనప్యాకేజి, కొందరు ఉన్నతోద్యోగుల కు ఇచ్చిన వీడ్కోలు ప్యాకేజిలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తంచేయడం వంటి వాటి నేపథ్యంలో 2020 నాటికి 10 బిలియన్ డాలర్లున్న కంపెనీని 20 బిలియన్ డాలర్లకుచేర్చాలన్న సిక్కా లక్ష్యం నీరుగారిందన్న వాదనలు వినిపించాయి. ఇన్ఫోసిస్ ఇప్పటికే అనిశ్చిత వాణిజ్యవాతావరణంతోను,అనేకమంది సీనియర్లు నిష్క్రమించడంతోను అమెరికాలో వీసా ఆంక్షల ఫలితంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ప్రత్యేకించి రెండురోజుల్లోనే స్టాక్ మార్కెట్లలో 35 వేల కోట్ల ఇన్వెస్టర్ల సంపద కరిగిపోవడంపై స్టాక్‌ఎక్ఛేంజిలతోపాటు సెబీ వంటి సంస్థలు సైతం నిఘా ఉంచాయి. ఈలోపు ఇన్ఫోసిస్ సంస్థాగతంగా తమ కార్యాచరణను వివరించేందుకుగాను ఇన్ఫోసిస్ కోఛైర్మన్ రవివెంకటేశన్ ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీని కలిసి పూర్తి నివేదిక ఇచ్చినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

ఓజోన్ సేఫ్ ఎయిర్‌పోర్టుగా జిఎంఆర్



హైదరాబాద్, ఆగస్టు 23: జిఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు క్రమేపీ ఓజోన్ భద్రతా పూర్వక ఎయిర్‌కండిషనింగ్ విమానాశ్రయంగా రూపొందుతోంది. విమానాశ్రయం లో పల, కార్యాలయాల్లోను సహాయక భవంతుల్లోని అంతర్గత ఆధారిత ఎసి విభాగాల్లో సాంప్రదాయ ఎసియూనిట్‌ల మార్పిడి 80శాతంపూర్తిచేసినట్లు జిఎంఆర్ వెల్లడించింది. సుమారు ఐదుకిలోమీటర్ల చిల్డ్ వాటర్‌లెస్ నెట్‌వర్క్ ఇపటికేఓజోన్ సురక్షిత వాయువుపై ఆధారపడి ఉంది. టెర్మినల్, సహాయక భవంతుల్లో కార్యాలయ స్థలాల్లో 300 కన్నా ఎక్కువ ఎసి యూనిట్లు ఉన్న ఆర్‌జిఐఎ ఓజోన్ పొరకు హానికరమైన ఆర్22యూనిట్లకు హానికలిగించే సాంప్రదాయ ఎసి యూనిట్లనుంచి మారుతుందని 240 స్ప్లిట్ ఎసిల ను మార్పిడిచేయడంద్వారా జిఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంపనిలో80శాతం కంటే ఎక్కువ పూర్తిచేసిందని,హైదరాబాద్ విమానాశ్రయంలో కొత్తగా మార్చబడిన ఎసిలు ఇన్వర్టర్ టెక్నాలజీ, పర్యావరణ రక్షణ, గ్రీన్‌హౌస్ వాయువులను తగ్గించి ఇంధన సామర్థ్య మార్గాలను నిరూపించాయన్నారు. ఎయిర్‌పోర్టుకు రోజువారి 40వేలకంటే ఎక్కువ ప్రయాణీకులు వస్తుంటారని, టెర్మినల్ అంతటా ఎయిర్‌కండిషనింగ్‌నిర్వహించేందుకు 50శాతంకంటే ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్నట్లు జిఎంఆర్ వెల్ల డించింది. విమానాశ్రయంలో కొత్త ఇన్వర్టర్ ఆధారిత యూనిట్ల అమలుతో రోజువారి శక్తి వినియోగంలో 31శాతం తగ్గించగలుగుతామని సిఒ2 కంటే ఎక్కువ నాలుగు లక్షల కిలోల ఉద్గారాల వార్షిక తగ్గిం పునకు దోహదంచేస్తుందని ఎయిర్‌పోర్టు నిర్వాహకులు ఎస్‌జికె కిశోర్ వెల్లడించారు. పర్యావరణ భద్ర తకు జిహెచ్‌ఎల్ కట్టుబడి ఉందని, ఇన్వెర్టర్ ఆధారిత ఎసియూనిట్లు వల్ల ప్రభుత్వ లైన్‌లో తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయం ఓజోన్ క్షీణత హెచ్‌సిఎఫ్‌సి భారత్‌నుంచి దశలవారీగా భారత్‌యొక్క మిషన్ జిహెచ్‌ఐఎల్ పర్యావరణ జీవనోపాధిని నిలబెట్టుకోడానికి ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులో ఉన్న గ్రీన్ టెక్నాలజీలను చురుకుగా ఉపయోగిస్తున్నట్లు వివరించారు. ఆర్‌జిఐఎ 5మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ ఉంది. విమానాశ్రయం విద్యుత్‌డిమాండ్‌లో 15 శాతం విమానాశ్రయం కూడా 100శాతం లెడ్ దీపాలను వినియోగిస్తున్నట్లు కిశోర్ వెల్లడించారు.

నేటి నుంచే జియో4జి ఫోన్ ప్రీబుకింగ్



ముంబయి,ఆగస్టు 23: దేశం మొత్తం ఎదురు చూస్తున్న ఆర్‌జియో ఫోన్‌ప్రీబుకింగ్ తరుణం వచ్చేసింది. గురువారం నుంచి బుకింగ్స్ ప్రారంభం అవుతున్నాయి. గడచిన జులై 21వ తేదీ రిలయన్స్ 40వ వార్షికోత్సవ సర్వసభ్యసమావేశంలో జియోఫోన్ పేరుతో ఫీచర్‌ఫోన్‌ను ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. ఇండియా స్మార్ట్‌ఫోన్‌అని రిలయన్స్ అధినేత ముకేష్ అంబాని వెల్లడించారు. ఉచితంగానే ఇచ్చే ఫోన్ అయినా ఇందుకోసం రూ.1500 సెక్యూరిటీ డిపాజిట్ చేయాలని, మూడేళ్ల తర్వాత ఆ సొమ్మును తిరిగి వాపసు ఇస్తామని జియో ప్రకటించింది. ప్రకటించిన తేదీనుంచి ఫోన్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని అందరూ ఆసక్తితో చూస్తున్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ బుకింగ్స్ ప్రారంభిస్తున్నారు. బుకింగ్ సమయంలోనే సెక్యూరిటీ డిపాజిట్ మొత్తం కట్టాలా ఇంకా ఏమేం వివరాలు ఇవ్వాలి, ఎక్కడ బుక్‌చేసుకోవాలి అన్న సందేహాలనుకంపనీ నివృత్తిచేస్తోంది. ఫోన్ చేతికి అందిన తర్వాతమాత్రమే ర.1500 డిపాజిట్‌చేయాలి. ఆన్‌లైన్‌లో అయితే జియో ఔట్‌లెట్ లేదా జియోఫోన్లు విక్రయించే అధికారిక దుకాణాల్లో మాత్రమే బుకింగ్‌చేసుకోవాలి. బుకింగ్ సమయంలో ఆధార్‌కార్డు అవసరం. ఆధారనంబర్‌పై ఒక్కఫోన్ మాత్రమే ఇస్తారు ఆధార్ వివరాలు వ్యక్తిగత సమాచారం నమోదుచేసిన తర్వాత టోకెన్ నెంబరు ఇస్తారు. ఈ నెంబరు ఫోన్ డెలివరీ సమయంలో అవసరంవుతుంది. ఆన్‌లైన్‌లో బుకింగ్‌కోసం జియోడాట్‌కామ్, లేదా జియోఫ్రీఫోన్ ఆర్గ సైట్‌లోనికి వెళ్లాల్సి ఉంటుంది. ఫ్రీమొబైల్‌రిజిస్ట్రేషన్‌బటన్‌పై క్లిక్‌చేసి పేరు, వ్యక్తిగత వివరాలు, ఆధార్‌నెంబరు చిరునామా నమోదుచేయాలి. ముందువచ్చినవారికి ముందు అన్న పద్ధతిన ఫోన్ డెలివరీ అవుతుంది.సెప్టెంబరులో ఫోన్‌చేతికి వస్తుంది. ఫలానా తేదీనుంచి ఇస్తామని జియో ఇప్పటివరకూ అధికారికంగా ప్రకటించలేదు.

జైలు శశికళ సొంతమైంది

ఎసిబికి ఐపిఎస్ అధికారిణి రూప మరో నివేదిక
హోస్నూర్ ఎమ్మెల్యే ఇంటికి తరచూ వెళ్తున్న శశికళ
జైల్లో సిసి కెమేరా ఫుటేజ్‌లను పరిశీలించాలని వినతి
నకిలీ స్టాంపుల తెల్గీకి సకల సౌకర్యాలున్నట్లు ఆరోపణ



న్యూఢిల్లీ, ఆగస్టు 23: బెంగళూరులోని జైలు అధికారులు, రాష్ట్ర డిజిపి కలసి రాష్ట్ర హోంమంత్రి, హోమ్‌శాఖ కార్యదర్శిని తప్పుదోవ పట్టిస్తున్నారని కర్ణాటక ఐపిఎస్ అధికారిణి డి.రూపా ఆరోపించారు. అవినీతి, అక్రమాస్తుల కేసుల్లో అరెస్టయి బెంగళూరులోని పరప్పణ అగ్రహారం జైలులో శిక్ష అనుభవిస్తున్న అన్నాడిఎంకె పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శశికళపై ఆమె పలు ఆరోపణలు గుప్పించారు. శశికళ జైలుని తమ సొంత ఇంటిలా భావిస్తున్నారని, పదే పదే జైలు నుంచి బైటకు వెళ్లేందుకు, జైల్లో సకల సౌకర్యాలు అందించేందుకు పెద్ద ఎత్తున నిధులు చేతులు మారినట్లు తీవ్ర ఆరోపణ చేసారామె.

శశికళకు సాధారణ ఖైదీగా పరిగణించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ అయినా జైలు అధికారులు అవినీతికి పాల్పడి బయటకు పంపుతున్న వ్యవహారాన్ని ఎసిబి దృష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారామె. ఈ విషయమై బుధవారం ఆమె మరో నివేదికను ఎసిబి అధికారులకు అందించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. శశికళ శిక్ష అనుభవిస్తున్న జైలుకు సమీపంలో ఉన్న హుసూర్ శాసనసభ్యుడి ఇంటికి అనేక పర్యాయాలు వెళ్లారని, తన వ్యక్తిగత పనులు నిర్వహించుకుని తిరిగి జైలుకు చేరుకునేవారని, ఇందుకు జైలు ప్రధాన ద్వారం వద్ద ఉన్న సిసిటివి కెమేరాల ఫుటేజ్‌తో పాటు శాసనసభ్యుడి ఇంటి ముంగిట ఏర్పాటు చేసిన సిసి కెమేరాల చిత్రీకరణలను పరిశీలించి నిర్ధా రించుకోవచ్చని కోరినట్లు వివరించారామె. సాధా రణ ఖైదీగానే శశికళను పరిగణించాలంటూ కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా, అధికారులు మాత్రం ఆమెకు ఇతర మార్గాల నుంచి ప్రత్యేక భోజనం తెప్పించే ఏర్పాట్లు చేస్తున్నారని, ప్రము ఖులకు మించి వసతులు అందిస్తు వివరాలను నివేదిక రూపంలో ఎసిబికి అందజేసినట్లు చెప్పారామె. ఇందుకు కోట్ల రూపాయలు అధికారుల చేతులు మారినట్లు ఆరోపించారామె. అలాగే శశికళను పరామర్శించేందుకు వచ్చే సందర్శకులను సైతం ఎప్పటికప్పుడు అనుమతించడంతో పాటు శశికళతో సహా ఆమె సహచరిని యథేశ్చగా జైలు బైటకు వెళ్లేందుకు అనుమతిస్తున్నారని ఇందుకు జైలు గేటు 1, 2లలో ఉన్న సిసి కెమేరా ఫుటేజ్‌లని చూడవచ్చని చెప్పారు. గత వారం ఇదే అంశంపై సామాజిక మీడియాలోనూ వీడియోలు హల్ చల్ చేసిన విషయాన్ని రూపా ఎసిబి అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లు సమాచారం.

జైలు నియమావళిని ఉల్లంఘించిన విషయాన్ని మార్చి 4, 2017న డిజిపి దృష్టికి తీసుకు వచ్చానని, ఈ విషయమై ప్రభుత్వానికి విన్నవించానని, జైలులో శశికళ సాధారణ దుస్తులతో యథేచ్ఛగా తిరుగుతున్న వైనంపైనా ఆధారాలు సమర్పించినట్లు చెప్పారామె. అయితే ఈ విషయంలో ప్రభుత్వం వివరణలు కోరితే జైలు అధికారులు అసలు తమ జైలులో ఇలాంటి ఘటనలే జరగలేదంటూ తప్పుడు నివేదిక ఇచ్చినట్లు ఆరో పించారామె. ఇందుకు జైలు అధికారులు హోం మంత్రి, హోంశాఖ కార్యదర్శికి పంపిన జి1/ సిఆర్–88/ 2016–17 సంఖ్యగల లేఖ పూర్తిగా తప్పుదోవ పట్టించేలా ఉందని,ఈ విషయాన్ని ఎసిబికి కూడా తెలియజేసారని ఆమె ఆరోపించారు. ఖైదీలకు ఇచ్చే ఏకరీతి తెలుపు రంగుదుస్తులను శశికళ ధరించడంలేదని, రంగు రంగుల చీరలు, సల్వార్ కమీజ్‌లు ఆమె ధరిస్తున్నారని, సెల్‌లో అనేక దుస్తులు ఆమెకోసం సిద్ధంగా ఉన్నాయన్నారు. జైలు అధికారులు ఎలాంటి అవినీతికి పాల్పడకపోతే, జైల్లో శశికళకు అత్యాధునిక బెడ్, మంచం,టివి, ఫోన్‌కు అనుమతి ఇలా వివిఐపి సౌకర్యాలెందుకు అందిస్తున్నారని ప్రశ్నించారామె. ఎలాంటి కోర్టు అనుమతులు లేకుండా ఆరోగ్యకారణాలు చూపుతూ ఆమెనుఅధికారులు జైలునుంచి బయటకు పంపిస్తున్నట్లు ఆరోపించారు రూపా.

శశికళకు జైల్లో సకల సౌకర్యాలు అందించేందుకు గతంలో డిజిపి రెండు కోట్ల వరకు నిధులు అందుకున్నారని ఆరోపణలు చేసిన ఆమెను జైళ్ల శాఖ డిజిపి నుంచి కర్ణాటక ప్రభుత్వం బదిలీ చేయటంతో ప్రస్తుతం ట్రాఫిక్ విభాగ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న విషయం విదితమే.

తెల్గికి తలవంచిన అధికారులు: మరోవైపు శశికళతో పాటు నకిలీ స్టాంపుల కుంభకోణంలో దోషిగా నిరూపితమై, బెంగళూరు జైలులో శిక్ష అనుభవిస్తున్న అబ్దుల్ కరీం తెల్గీపైన కూడా ఐపిఎస్ అధికారిణి రూప దృష్టి పెట్టారు. ప్రస్తుతం ఇదే జైల్లో శిక్షఅనుభవిస్తున్న తెల్గిని జైలు అధికారులు రాజకుమారుడిని చూసినట్లు చూస్తున్నారని ఆరోపించారు. తెల్గి నుంచి కోట్ల రూపాయల ముడుపులందుకుని ఆతని సెల్‌లో ప్రత్యేక ఎల్‌సిడి టివి, ఎసి ఏర్పాటు చేయటంతో పాటు బయటనుంచి భోజనవసతి ఏర్పాటు చేసినట్లు తన వద్ద ఆధారాలను ఎసిబికి ఇచ్చినట్లు చెప్పారామె. జైలు అధికారులు అనధికారికంగా ఖైదీలకు ప్రత్యేక సేవలందిస్తుండటం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ను ఉల్లంఘించడమేనని, తెల్గి, శశికళల నుంచి డిజిపి సత్యనారాయణకు సైతం ముడుపులు అం దినట్లు ఆమె ఖరాఖండిగా చెప్పారు. అలాగే జైళ్ల వార్షిక నిర్వహణ కాంట్రాక్టు ప్రయివేటు కంపెనీకి అందించడంలోనూ, జైళ్లలో ఫోన్ జామర్స్ పని చేయకున్నా పెద్ద ఎత్తున నిధులు చెల్లించేందుకు సైతం అవినీతికి పాల్పడినట్లు ఆరోపించారామె. జైలును కనీసం మరమ్మతులు చేయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు నిబంధనలు ఉల్లంఘించి ఖైదీలు సెల్‌ఫోన్లు వినియోగించుకు నేందుకు అనుమతులిస్తున్నారని ఇది వారి అవి నీతికి పరాకాష్ట అని అన్నారు రూపా. ఈ అవినీతి పోలీసు అధికారులపై సెక్షన్ 13(1)(సి) క్రింద కేసులు నమోదు చేయాలని, అవినీతి నిరోధక చట్టం–1988 సెక్షన్13(2) ప్రకారం శిక్షించాలని ఎసిబిని కోరినట్లు చెప్పారు.

రైల్వే మంత్రి సురేష్ ప్రభు రాజీనామా డ్రామా

వరుస ప్రమాదాలపై ఆవేదనతో రాజీనామాకు సిద్ధం
ప్రధాని మోడీ వారించడంతో వెనక్కి తగ్గానంటూ ట్వీట్లు
రైల్వేలలో సంస్కరణల అమలు మరింత వేగవంతం

న్యూఢిల్లీ, ఆగస్టు 23 : వరుస రైళ్ల ప్రమాదాలకు బాధ్యత వహిస్తు పదవి నుంచి వైదొలుగుతున్నానంటూ కేంద్ర రైల్వే మంత్రి సురేష్ ప్రభు నడిపిన రాజీనామా డ్రామా ఎట్టకేలకు ముగిసింది. బుధవారం ఈ విషయమై ఆయన తన ట్విట్టర్ ఖాతాలో తన రాజీనామా విషయంపై వరుస ట్వీట్లతో వివరణలు ఇచ్చుకున్నారు. గత శనివారం ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో కళింగ ఉత్కల్ ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పిన ఘటనలో 23 మంది మరణించగా 70 మంది వరకు తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ విషాదం నుంచి తేరుకోకముందే ఉత్తరప్రదేశ్‌లోనే ఆరియాలో కైఫియత్ ఎక్స్‌ప్రెస్ రైలుప్రమాదానికి గురి అయిన ఘటనలో దాదాపు 100 మంది వరకు గాయాల పాలయ్యారు. కావటంతో తీవ్ర ఆందోళన చెందానని, నైతిక బాధ్యతగా పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించి, రాజీనామా లేఖను ప్రధానికి అందించేందుకు వెళ్లగా తనని తొందరపడవద్దంటూ ఆయన వారించడంతో వెనుదిరిగినట్లు చెప్పారు మంత్రి. రెండు దశాబ్దాలుగా రైల్వేలలో సంస్కరణలు లేక పోవటంతో తీవ్ర నష్టాల బాటలో పయనిస్తుంటే, తిరిగి రైల్వేలను పురోగమనానికి అనేక చర్యలు తీసుకున్నానని, తమ ప్రభుత్వ లక్ష్యాలలో ఒకటైన న్యూ ఇండియా నినాదానికి అనుగుణంగా రైల్వేలను ఆధునీకరిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు తను తీసుకున్న చర్యల కారణంగా రైల్వేల ఆధునీకరణ జరగటం ప్రారంభమైందని, గత మూడేళ్లగా పడిన కష్టానికి, దశాబ్దాలుగా మిగిలిన సమస్యలకు పరిష్కారాలు చూపగలిగానని, ఫలితం ఇప్పుడిప్పుడే కనిపిస్తూ, రైల్వేశాఖ లాభాల పట్టాలెక్కినట్లు చెప్పారు. దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదాలు తనని ఎంతో బాధిస్తున్నట్లు మంత్రి ట్వీట్టర్లో పేర్కొన్నారు. ఇక ముందుకు కూడా రైల్వేలలో సంస్కరణలు కొనసాగుతాయని, సామాన్యుడికి మరింత చేరువ చేయటంతో పాటు వేగవంతమైన ప్రయాణాన్ని, నిర్దిష్ట సమయాలలో పూర్తి చేసేలా సరికొత్త రైళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు ట్వీట్ చేశారు.



విదిల్చేది తక్కువ... పరుగులు పెట్టించమంటే ఎలా!

పెండింగ్ బిల్లులు రూ.2812కోట్లు -ఇదీ ప్రాజెక్టుల తీరు

హైదరాబాద్ ఆగస్టు 23, ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాల పనుల తీరు ఒక అడుగు ముందుకు, రెండడుగులు వెనక్కు అన్న చందంగా తయారైంది. పాలకులు ప్రతిరోజు తమ మాటల్లో పనుల వేగాన్ని జెట్ స్పీడ్‌లో చూపెడుతుంటే క్షేత్ర స్థాయిలో పనులు మాత్రం అదే స్పీడ్‌తో రివర్స్‌లో కనిపిస్తున్నాయి. ఇప్పుడు చేస్తున్న పని ఇలాగే ఉంటుందా, లేక మళ్లీ మార్పు లేమైనా చోటుచేసుకుంటాయా అన్న అనుమానాలతో కొన్ని, నిధులు సరిపడా రాక మరికొన్ని, కేటాయించిన నిధుల్లోనూ గుత్తేదార్లకు చెల్లింపులు లేక మరి కొన్ని పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రతి ఏటా రూ.25వేల కోట్లు సాగునీటి వనరుల పూర్తికే కేటాయిస్తామని స్పష్టం చేశారు. అంతే కాదు ప్రతి నెల క్రమం తప్పకుండా రూ.2 వేల కోట్లు ఇస్తామని చెప్పారు. కాని ఈ పనిని పూర్తి స్థాయిలో చేయలేక పోతున్నారు. గత ఆర్థిక సంవత్సరం మొదటి అర్థభాగంలో రూ.12.5వేల కోట్లు ఇవ్వాల్సి ఉండగా రూ.7వేల కోట్లు మాత్రమే ఇచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరం సైతం సేమ్ సీన్ రిపీట్ అవుతోంది. ఈ ఏడాది సాగునీటి రంగానికి 24,263కోట్లను ప్రభుత్వం కేటాయించింది. ఈ నిధులన్నీ ఖర్చు చేసి పనులు చేయించాలంటే కాంట్రాక్టర్లకు ప్రతి నెల రూ.రెండు వేల కోట్లు ఇవ్వాలి. దీనికి కనుగునంగా నిధులు విడుదల చేయాలి. అయితే కేటాయింపులకు తగ్గట్టు చెల్లింపులు ఉండడం లేదు. ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.2812కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో(చేసిన పనులకు చెల్లించాల్సినవి) ఉన్నట్లు నీటిపారుదల శాఖ సమాచారం. భూసేకరణ, పునరావాస పనులు, విద్యుత్ సరఫరా, రైల్వే, రోడ్డు క్రాసింగులు వంటి పనులు చేయించడానికి నీటిపారుదల శాఖ కసరత్తులు చేస్తోంది. ముఖ్యమంత్రితో సహా నీటి మంత్రి హరీష్ రావు ఎన్నో సమీక్షలు నిర్వహిస్తూ పనులను పరిగెట్టించే పని చేస్తున్నారు. అయితే ఆర్థిక శాఖ విడుదల చేస్తున్న నిధులను పరిశీలిస్తే లక్ష్యానికి తగ్గట్లుగా లేవు. ఆగస్టు 13వ తేది వరకు ఆర్థికశాఖ చెల్లించింది రూ. 3352 కోట్లు మాత్రమే. అంటే సరా సరి నెలకు వెయ్యి కోట్లు ఇచ్చింది. అంతకు మించి ఇవ్వలేకపోయిందంటే ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్ ప్రకారమే సగం చెల్లించే పరిస్థితిలో ఆర్థిక శాఖ ఉంది. చేసిన పనులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులే రూ.2812కోట్లు ఉంది. ఇక ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టుకే పెండింగ్ బిల్లులు ఎక్కువ ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈప్రాజెక్టు పనులకు ఇప్పటి వరకు రూ.1398 కోట్లు చెల్లించారు. ఇంకా చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు రూ.1212.75కోట్లు ఉన్నాయి. మిగిలిన ప్రాజెక్టులకు సంబంధించి కూడా చెల్లింపులు తక్కువగానే ఉన్నాయి. సీతారామా ఎత్తిపోతల పథకం పనుల్లో కొన్ని ఇటీవలే మొదలయ్యాయి. మరి కొన్ని ఒప్పంద దశలో ఉండడంతో దీనికి ఖర్చు నామమాత్రంగానే చేస్తున్నారు. పాలమూరు–రంగారెడ్డి రూ.30వేల కోట్లు విలువ చేసే 18 ప్యాకేజీల పనులకు ఒప్పందాలు జరిగాయి. అయితే కోర్టుకేసులు, హరిత ట్రిబ్యునల్ అను మతులు వంటి అనేక కారణాలతో దీనిపనులు కూడా లక్ష్యానికి తగ్గట్టుగా జరగడంలేదు. వచ్చే ఖరీఫ్ నాటికి పూర్తి చేసి నీరందించాలన్న లక్ష్యం పెట్టుకున్న ప్రాజెక్టుపనులకు చెల్లింపులు తక్కువగానే ఉన్నాయి ప్రాజెక్టులకు జరిగిన కేటాయింపులు, చెల్లింపులు, పెండింగ్ బిల్లులు రూ. కోట్లలో ఇలా ఉన్నాయి.

ప్రాజెక్టు పేరు	కేటాయింపు	చెల్లింపు	పెండింగ్
కాళేశ్వరం	6338.76	1398.47	1212.75
పాలమూరు	4028.99	464.53	323.58
దేవాదుల	1510.64	150.99	86.66
సీతారామా	1011	30.68	22.70
ఎస్‌ఎల్‌బిసి	897.75	146.32	275.59
ఎల్లంపల్లి	408.47	46.11	71.55
నెట్టెంపాడు	223.50	21.18	54.28
కల్వకుర్తి	1001	134.84	161.94
భీమా	219.50	16.66	14.47
ప్రాణహిత	800	40.82	67.01
డిండి	500	1.11	46.47
కంతన్‌పల్లి	505	17.77	000
మధ్యతరహా	817.05	64.33	44.27
చిన్న నీటిపారుదల	2258.47	386.79	146.50

గడువులోగా ఎస్సీల స్వయం ఉపాధి పథకాలు పూర్తి చేయాలి

అధికారులకు స్పెషల్ సిఎస్ అజయ్ మిశ్రా ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త : ఎస్సీలకు సంబంధించిన స్వయం ఉపాధి పథకాలను గడువులోగా పూర్తి చేయాలని ఎస్సీ అభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్లు, జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరె క్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధి పథకంలో ఇప్పటివరకు విడుదల చేసిన నిధులకు గ్రౌండింగ్ చేసి లబ్దిదారులకు అందజేయాలని సూచించారు.2014–15, 2015–16కు సంబంధించిన గ్రౌండింగ్ 15 రోజుల్లో పూర్తి చేయాలని, 2016–17కు సంబంధించిన స్వయం ఉపాధి పథకాలు సరైన ప్రణాళికతో నవంబర్ 2017లోగా 2017–18సంవత్సరానికి సంబంధించిన పథకాలు మార్చి 31లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. స్వయం ఉపాధిపథకాల గ్రౌండింగ్‌లో వెనుకబడిన నల్గొండ, ఖమ్మం, సూర్యాపేట, మహబూబ్‌నగర్ జిల్లాల అధికారులు నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలని ఆదేశించారు. 2014–15, 2015–16కు సంబంధించిన నిదులు లబ్దిదారుల ఖాతాల్లో పడిన తేదీ, గ్రౌండ్ అయిన తేదిల సమాచారం 15రోజుల్లో ఎండికి అందజేయాల్సిందిగా సూచించారు. 2017–18కి సంబంధించిన సమాచారం వారం రోజుల్లో ఓబిఎమ్‌ఎమ్‌ఎస్‌నందు అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఎంపికైన లబ్దిదారులకి బ్యాంకు సమ్మతి ఎంపిక సమయంలోనే ఇవ్వాలన్నారు. జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు ప్రతి నెల 15 యూ నిట్స్ తనిఖీ చేయాలని, గుడుంబా రిహాబిలిటేషన్ స్కీంనందు 1035 మంది లబ్దిదారులకు యూనిట్లను మంజూరు చేసి ఇప్పటివరకు 654 యూనిట్లను గ్రౌండ్ చేయడం జరిగందన్నారు. ఆగస్టు31నాటికి మొత్తం యూనిట్లు అందజే యాల్సిందిగా జెసీలకు ఆదేశించారు. భూమి కొనుగోలు పథకంకింద 2017–18లో గుర్తించిన 5,810.31 ఎకరాల వ్యవసాయ భూములకు మంజూరు ఉత్తర్వులు జారీ చేసి డిమార్కేషన్ చేసి నెల రోజుల్లోగా లబ్దిదారులకు అందజేయాల్సిందిగా సంయుక్త కలెక్టర్లను ఆదేశించారు. ఏడాదికి కావాల్సిన పంట ఖర్చు 5,380.39 ఎకరాలకు అందజేసినట్లు వెల్లడించారు. మిగిలిన భూములకు సెప్టెంబర్ 30 లోగా పంట ఖర్చు అందజేయాల్సిందిగా కోరారు. మంజూరు చేసిన భూములను వెంటనే డిమార్కేషన్ చేసి లబ్దిదారులకు అందజేయాలని, నీటి వసతి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. శిక్షణా కార్యక్రమాలకు సంబంధించి మహిళా ప్రాంగణాల ద్వారా కుట్టు శిక్షణలో ఎస్సీ నిరుద్యోగ మహిళలకు శిక్షణ చేపట్టాలన్నారు. జిల్లాల్లో నిరుపయోగంగా ఉన్న దుకాణ సముదాయాలు పరిశీలించి వాటిని ఉపయోగించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమద్ధీకరించాలి

చలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చిన ఉద్యోగ సంఘాలు

హైదరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అందరినీ రెగ్యులర్ చేయాలని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ విభాగాలకు చెందిన ఉద్యోగులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అయితే, సచివాలయం వెళ్లడానికి లిబర్టీ చౌరస్తా నుంచి బయల్దేరిన ఉద్యోగులను పోలీసులు జీహెచ్‌ఎంసీ వద్ద అరెస్టు చేశారు. తమను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేశారు. గ్రూప్–2 పరీక్ష ఇప్పటికే వాయిదా పడిందనీ, రాష్ట్ర హైకోర్టు నిలుపుదల చేసిన జీవో నెం.16పై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందితో నింపి తక్కువ వేతనాలు ఇస్తున్నారని ఆరోపించారు. కొత్త తెలంగాణలో కాంట్రాక్టు వ్యవస్థను పాతరేస్తాననీ, ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేస్తానని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ విస్మరించారని విమర్శించారు. కొత్త నియామకాల జాప్యంపై నిరుద్యోగ యువత ఆందోళన చెందుతున్నారనీ, అన్నదమ్ముల వలే కలసి పోరాడి ఉద్యోగాలు సాధించుకోవాల్సిన కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్‌ఉద్యోగులు ప్రభుత్వకుట్రలో భాగస్వాములు అవుతున్నారని పేర్కొన్నారు. క్రమబద్ధీకరణ సమస్యపై హైకోర్టునుంచి అభ్యంతరాలు వస్తున్నాయని చెబుతున్న ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఒకే రకం పనిచేస్తున్న ఇద్దరు కార్మికులకు వేర్వేరు వేతనాలు కాకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని దేశ అత్యున్నత న్యాయస్థానం గత ఏడాది ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరారు.కాగా, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల చలో సెక్రటేరియట్ కారణంగా భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తున్న ఉద్యోగులను అరెస్టు చేయడానికి ప్రయత్నించడంతో వారు ప్రతిఘటించారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రభుత్వం ఇప్పటికైనా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్‌చేసే చర్యలు చేపట్టాలని ఫెడరేషన్ నేతలు జె.వెంకటేశ్,పాలడుగు భాస్కర్, ఎం. పద్మశ్రీ, కుమార్, రాజేశ్వర్ సైదులు డిమాండ్ చేశారు.

ప్రతీరంగంలో మేనేజ్‌మెంట్ వ్యవస్థ చాలా గొప్పది

గవర్నర్ నరసింహన్

హైదరాబాద్ (నాంపల్లి), ఆగస్టు 23, ప్రభాతవార్త: ప్రతీ రంగంలోనూ మేనేజ్‌మెంట్ వ్యవస్థ చాలా ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను సంతరించుకొన్న గొప్ప వ్యవస్థ అని, ఆ వ్యవస్థ సక్రమంగా పనిచేసిననాడే అభివృద్ధి సాధ్య పడుతుందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల గవర్నర్ ఇ.ఎస్.ఎల్. నరసింహన్ అన్నారు. ద హైదరాబాద్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ (హెచ్.ఎం. ఎ) ఆధ్వర్యంలో బుధవారం రాత్రి రెడ్‌హిల్స్ ఎఫ్టాప్సీలోని కె.ఎల్. ఎన్. ప్రసాద్ ఆడిటోరియంలో హెచ్ఎంఎ 44వ వార్షిక అవార్డుల



బుధవారం హైదరాబాద్‌లో అవార్డు గ్రహీతలతో గవర్నర్ నరసింహన్

ప్రదానోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి గవర్నర్ ఇ.ఎస్.ఎల్.నరసింహన్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఆయా సంస్థల అభివృద్ధిలో మేనేజ్‌మెంట్స్ అత్యంత కీలకస్థానాన్ని ఆక్రమించు కొందని అన్నారు. అందులో మానవ వనరుల మేనేజర్లు సంస్థ ఉద్యోగుల మానసిక, సాంకేతిక, కళాత్మక ఆలోచనలను నిశితంగా అర్థంచేసుకొని ఉద్యోగులను ముందుకు నడిపించినప్పుడే మానవ వనరుల అధిపతులు, తద్వారా ఆయా సంస్థలు అభివృద్ధి దిశగా పయనిస్తాయని పేర్కొన్నారు. హెచ్ఎంఎ అందుకు తోడ్పడుతూ ఉత్తమ సేవలందిస్తున్న నిష్ణాతులు 44మందిని ఎంపికచేసి అవార్డులతో సన్మానించి మరింతగా తమ సేవలందించేందుకు ప్రోత్సహించడం ఎంతో అభినందనీయమని, అవార్డు గ్రహీతలను ఈ సందర్భంగా ఎంతగానో అభినందించారు. హెచ్ఎంఎ గౌరవా ధ్యక్షుడు కె.హరీష్ చంద్ర ప్రసాద్ మాట్లా డుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిర్వ హణా మార్గాలను పూరించడం తమ ప్రథమ లక్ష్యమన్నారు. ప్రొఫెషనల్ మేనేజ్ మెంట్ ద్వారా పురోగతిని సాధిస్తూ, సొసైటీని మెరుగు పరచడం, నిర్వహణ విధానాల వ్యాప్తి ద్వారా పురోగతులను సాధించడానికి, సంపదను పెంపొం దించడానికి మేనేజ్‌మెంట్ శిక్షణ, చర్చలు, సమావేశాల కోసం ఒక వేదికను అందించి నిర్వహణ మార్గాలను ఉద్దీపన చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎ 44వ వార్షిక అవార్డు లను అతిథుల చేతులమీదుగా ఆయా రంగాల్లో నిష్ణాతులైన వారికి ప్రదానం చేశారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం: నవీన్ మిట్టల్

హైదరాబాద్, అగస్టు 23 ప్రభాతవార్త: మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి నవీన్ మిట్టల్ అన్నారు. బుధవారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ల సంయుక్త కార్యా చరణ కమిటి (జెఎసి) ప్రతినిధులు నవీన్ మిట్టల్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెఎసి లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, కార్మికుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత నివ్వనున్నట్లు తెలిపారు. సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 28న మరోసారి సమావేశమవుదామని ఆయన జెఎసి నేతలతో అన్నారు. నవీన్ మిట్టల్‌తో కలిసిన వారిలో ఐఎన్‌టియుసి, ఎఐటియుసి, సిఐటియు, ఎఐయుటియుసి, ఐఎఫ్‌టియు, బిఎమ్ఎస్, హెచ్ఎమ్ఎస్ తదితర సంఘాల ప్రతినిధులు ఉన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ డా.టికె శ్రీదేవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాహుల్‌తో పిసిసి చీఫ్ ఉత్తమ్ భేటీ

హైదరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త: ఎఐసిసి ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీతో బుధవారం ఢిల్లీలో టిపిసిసి అధ్యక్షుడు ఉత్తమ్, ఎఐసిసి రాష్ట్ర ఇన్‌ఛార్జి రాంచంద్ర కుంతియా, సతీష్‌లు భేటీ అయ్యారు. ఈసం దర్భంగా ఇటీవల రాష్ట్రంలో చేపట్టిన కార్యక్రమాలు.. భవిష్యత్ కార్యాచరణపై రాహుల్‌తో వారు చర్చించారు.

తెలంగాణ భవన్ అభివృద్ధి పనులపై రెసిడెంట్ కమిషనర్ సమీక్ష

న్యూఢిల్లీ, ప్రభాతవార్త: దేశ రాజధాని ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రిన్సిపల్ రెసిడెంట్ కమిషనర్ అరవింద్ కుమార్ సమీక్షించారు. మౌలిక వసతుల కల్పన, స్వచ్ఛత, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చేలా వెంటనే తగు చర్యలు తీసుకవాలని వివిధ విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం తెలంగాణ భవన్‌లోని గోదావరి, శబరి, స్వర్ణముఖిలోని వివిధ బ్లాకులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న పనులను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అభివృద్ధి పనులకు అన్ని విధాలుగా సహకరిస్తున్న నేపథ్యంలో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ భవన్ గెస్ట్ హౌజ్‌కు చెందిన అన్ని గదుల పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ఔన్నత్యం, అభివృద్ధి ఉట్టి పడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్ గెస్ట్ హౌజ్‌కు చెందిన అన్ని గదుల పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ భవన్‌ను తనిఖీ చేసిన సందర్భంలో ప్రిన్సిపల్ రెసిడెంట్ కమిషనర్ అరవింద్ కుమార్‌తో పాటు అదనపు రెసిడెంట్ కమిషనర్ వేదాంతం గిరి, సహాయక కమిషనర్ జి.రామ్మోహన్, ఆర్అండ్‌బి డీఈ పూర్ణచందర్‌రావు పాల్గొన్నారు.

600 నిఘానేత్రాల నీడలో

తిరుమలకొండ



తిరుమల,ఆగస్టు 23 ప్రభాతవార్త: దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారికి సెప్టెంబరు 23నుంచి జరగనున్న సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవాలలో భక్తుల భద్రత, ఆలయ రక్షణ ధ్యేయంగా ఏడుకొండల్లో సిసికెమెరాల ఏర్పాటుజరిగింది. బ్రహ్మోత్సవాలను అడుగడుగునా రక్షణవలయంలో నిర్వహించేందుకు టిటిడి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులోభాగంగా బ్రహ్మోత్సవాల్లో 600కెమెరాలతో తిరుమలఅంతటా నిఘా వ్యవస్థను బలోపేతంచేస్తున్నారు. దీనికోసం అత్యాధునిక టెక్నాలజీతో వున్న సిసికెమెరాలను టిటిడి ఏర్పాటుచేసింది. తిరుమలలో జిఎన్‌సి టోల్‌గేట్ నుంచి శ్రీవారి ఆలయం వరకు భక్తుల సంచారం, రద్దీ ఎక్కువగా వుండే ప్రాంతాలను నిశితంగా పరిశీలించి ఎక్కడ ఏం జరుగు తుందనేది గమనించడానికి సిసికెమెరాలు దోహదపడుతాయి. ఈమేరకు మంగళవారం తిరుమలలో సిసి కెమెరాలు ఏర్పాటుపై సివిఎస్‌వో ఆకే రవికృష్ణ, విఎస్‌వో రవీంద్రారెడ్డి, సిబ్బంది పరిశీలించారు. ఈ అధునాతన కెమెరాలన్నీ త్వరలోనే పనిచేయడం ప్రారంభించనున్నాయి. వీటిని సెంట్రల్ కమాండెంట్ కార్యాలయానికి అనుసంధానం చేసి పూర్తిగా నిఘావలయంలో ఉంచనున్నారు. భక్తులు ఆర్టీసిబస్సులు దిగినా,ప్రైవేటు వాహనాల్లో కొండకు వచ్చినా ప్రతి ఒక్కరి కదలికలపై నిశిత పర్యవేక్షణ ఉంటుంది.

హుండీ ఆదాయం రూ.2.78కోట్లు

తిరుమల,ఆగస్టు 23 ప్రభాతవార్త: కలియుగ వైకుంఠం తిరుమలలో బుధవారం మధ్యాహ్నానికి భక్తులరద్దీ నామ మాత్రంగా వుంది. భక్తుల సంఖ్య తక్కువగా వుండటంతో వైకుంఠం-2లో 12 కంపార్టు మెంట్లునిండిపోయి దర్శనానికి 7గంటలుకేటాయిస్తున్నారు. సాయంత్రం 6గంటలవరకు సుమారు 45,171 వేలమంది భక్తులు స్వామివారిని మహాల ఘుదర్శనంలో దర్శించుకునేలా చూస్తున్నారు.భక్తులు సమ ర్పించిన కానుకల లెక్కింపుల్లో 2.78కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది.

టిటిడి ట్రస్టులకు రూ.13.25లక్షలు విరాళం: తిరుమలతిరుపతిదేవస్థానం చేపడుతున్న పలు అభివృద్ధి పనులు,సంక్షేమ కార్యక్రమాలకోసం అవసరమైన నిధులను దాతలు విరాళాల రూపంలో అందజేస్తు న్నారు. బుధవారం దాతలు టిటిడి ట్రస్టులకు 13.25లక్షల రూపాయలు డిడి రూపంలో అందజేశారు.



బుధవారం హైదరాబాద్‌లో సిఎం కెసిఆర్‌కు పుష్ప గుచ్ఛాన్ని అందజేసి అభినందనలు తెలియజేస్తున్న మంత్రి పోచారం, డిప్యూటీ సిఎం మహమూద్ అలీ, వ్యవసాయ కార్యదర్శి పార్థసారథి తదితరులు

వెనుకబడిన గ్రామాలపై ప్రత్యేక దృష్టిసారించండి

ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తిచేయండి: మంత్రి జూపల్లి



హైదరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త: ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను వేగంగా పూర్తిచేయాలని, వెనుకబడిన గ్రామాలపై ప్రత్యేక దృష్టిసారించాలని పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. బుధవారం గ్రామీణాభివృద్ధి కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామి పనులతో పాటు మరుగుదోడ్లు, ఇంకుడుగుంతలు, డంపింగ్‌యార్డులు, శ్మశానవాటికల నిర్మాణాలపై చర్చించారు. హరితహారంలో మొక్కలు నాటడంతో పాటు సంరక్షించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. గతంతో పోల్చిపే ఉపాధిహామి పనుల్లో వేగం పెంచగలిగామని, గత ఆర్థిక సంవత్సరంలో పూర్తిస్థాయిలో ఉపాధి నిధులను సద్వినియోగం చేసుకోగలిగామన్నారు. ఈ సంవత్సరం కూడా ఉపాధి పనులు ఆశించిన రీతిలో సాగుతున్నాయని తెలిపారు. అయితే పలు గ్రామాలు పూర్తిగా వెనుకబడ్డాయని, అలాంటి గ్రామాల గురించి శ్రద్ధ తీసుకుని యుద్ద ప్రాతిపదికన పనులను పూర్తిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతిమండలంలో వెనుబడిన రెండు గ్రామాల జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో డంపింగ్ యార్డులు, శ్మశానవాటికల ఏర్పాటు చేసే దిశగా సన్నందం కావాల్సిన అవసరం ఉందన్నార. దీనికోసం భూసేకరణ యుద్ద ప్రాతిపదికన పూర్తిచేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకవాల్సిన ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణానికి సంబంధించి సర్పంచ్‌లను ఎంపిడిఓలు సన్నద్దం చేయాలన్నార. ప్రజలు కోరుకున్న మొక్కలను గ్రామంలో అందుబాటులో ఉంచితే హరితహారం లక్ష్యాన్ని తేలికగా చేరుకోగలమని, ఆ దిశగా ప్రతి గ్రామంలో నర్సరీల ఏరా ్పటుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధిహామి, స్వచ్ఛ్‌భారత్ మిషన్ కింద చేపడుతున్న మరుగుదోడ్ల నిర్మాణంలో వేగం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే సంవతసర అక్టోబర్ 2లోగా స్వచ్ఛ్ తెలంగాణ సాధ్యం కావాలంటే, ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఉందనా న్నరు. ఉపాధికూలీల వేతనాలను ఎప్పటికప్పుడు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని, కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలనపై సంప్రదింపులు జరపాలని ముఖ్యకార్యదర్శి వికాస్‌రాజ్, కమిషనర్ నీతు ప్రసాద్‌లను ఆదేశించారు. ఈ సమావేశంలో అధికారులు వెస్లీ, రామారావుతో పాటు పలువురు పాల్గొన్నారు.

రూపన్‌వాలా కమిషన్‌ను తిరస్కరిస్తున్నాం

సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్



బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న దళిత్ స్టడీస్ వ్యవస్థాపకులు ఎం. లక్ష్మయ్య, ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య తదితరులు

హైదరాబాద్ (పంజాగుట్ట, ఆగస్టు 23, ప్రభాతవార్త: సెంట్రల్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల మృతిపై రూపన్ వాలా కమీషన్ ఇచ్చిన నివేదిక నిందితులను కేసు నుంచి తప్పించేందుకు ఇచ్చిన నివేదికలా ఉందని సెంట్రల్ ఫర్ దళిత్ స్టడీస్ ఆరోపించింది. ఈ మేరకు బుధవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దళిత్ స్టడీస్ వ్యవస్థాపకులు మల్లెపల్లి లక్ష్మయ్య, ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య, ఎస్సీ కమీషన్ ప్రతినిధులు కాకి మాధవరావులు మాట్లాడుతూ రోహిత్ మరణంపై అశోక్‌కుమార్ రూపన్‌వాలా తన పరిధిని దాటి విచారణ జరిపారని ఆరోపించారు. అసలు రోహిత్ మరణానికి కారాణాలేంటి, భవిష్యత్‌లో యూనివర్సిటీలో ఇలాంటి సంఘటనలు జరుగుకుండా ఏం చేయాలి అన్న అంశాలతో కేంద్ర ప్రభుత్వం విచారణ చేయమని ఆదేశించగా రూపన్‌వాలా కమీషన్ మాత్రం తన పరిధిని దాటి రోహిత్ వేముల కుల ప్రస్తావన తీసుకవస్తు రోహిత్ దళితుడు కాదని నివేదిక ఇవ్వడం అన్యాయం అన్నారు. రోహిత్ మరణానికి కారణమైన నిందితులను తప్పించేందుకే ఈ నివేదిక తయారైందన్న అనుమానాలు ఉన్నాయన్నారు. నిభందనల ప్రకారం వాస్తవాలపై విచారణ జరకుండా ఆర్ఎస్ఎస్ అనుభంద సంస్థలకు చెందిన ఒక వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేవలం కులాన్ని ప్రస్తావిస్తూ రూపన్‌వాలా కమీషన్ నివేదిక రూపొందించిందని వారన్నారు. 1993లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం కుల ధృవీకరణ పత్రం ఇచ్చే అధికారాన్ని కేవలం రెవెన్యూ శాఖే కలిగి ఉందంటూ చట్టం తయారుచేసిందన్న విషయాన్ని గుర్తుచేశారు. రూపన్‌వాలా ఇచ్చిన 12పేజీల నివేదికలో 11 పేజీలు రోహిత్ కులం గురించి మాత్రమే ఉందని అసలు అంశంపై ఒక్క పేజీలో మాత్రమే నివేదిక ఇవ్వడాన్ని చూస్తే ఎవరో చెప్పింది విని నివేదికను తయారుచేసినట్లు ఉందని ఆరోపించారు. అసలు రోహిత్ మరణం ఎందుకు జరిగింది, రోహిత్‌ను ఆ పరిస్థితికి ప్రేరేపించిన వ్యక్తులు ఎవరు అన్న వాస్తవాలపై విచారణ జరుపకపోవడం బాధాకరమన్నారు. ఈ క్రమంలో రూపన్‌వాలా ఇచ్చిన కమీషన్‌ను సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్‌తో పాటూ యావత్ దళిత జాతి తిరస్కరిస్తుందని వారు స్పష్టం చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం మరో కొత్త కమీషన్‌ను ఏర్పాటుచేసి నిష్పష్టపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రొఫెసర్ రత్నం, సిద్దోజి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఐబిపిఎస్ రిక్రూట్‌మెంట్‌కు మైనారిటీలకు ఉచిత శిక్షణ

హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త: బ్యాంక్ ప్రొబెషనరి ఆఫీసర్ రిక్రూట్‌మెంట్ కుగాను ఇనిస్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబిపిఎస్)కు ఆన్‌లైన్ ద్వారా రిజిస్టర్ చేసుకున్న మైనారిటీ అభ్యర్థులకు తెలంగాణ మైనారిటీ స్టడీ సిర్కల్ ఉచిత శిక్షణ ఇవ్వనుంది. ఇందుకు గాను ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఎస్.ఎ.షకూర్ కోరారు. ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బుద్దిస్ట్, పార్సీల అభ్యర్థులు ఉచిత శిక్షణకు అర్హులు. సెప్టెంబర్ 8వ తేదీ నుండి శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని ఇందుకు గాను సెప్టెంబర్ 6 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే రిక్రూట్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్న మైనారిటీ అభ్యర్థులు తమ దరఖాస్తుతో పాటు పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటోలు, ఐబిపిఎస్ అప్లికేషన్ జిరాక్స్ కాపీని స్టడిసర్కిల్‌లో సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు 040-23236113, 9059547211 కు సంప్రదించాలని సూచించారు.

సెప్టెంబరు 5న కెటిఆర్ ప్రారంభించనున్న

మూడు కి.మీల సైకిల్ ట్రాక్

టిఎస్ఎఫ్‌డిసి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి

హైదరాబాద్,ఆగస్టు 23 ప్రభాతవార్త: నగరంలోని కొత్తగూడకు చెందిన బొటానికల్ గార్డెన్‌లో వచ్చే నెల సెప్టెంబరు 9న మూడు కిలోమీటర్ల విస్తీర్ణంలో సైకిల్ ట్రాక్‌ను రాష్ట్ర ఐటి,మున్సిపల్ శాఖల మంతి కెటిఆర్ ప్రారంభించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర అటవి అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి వెల్లడించారు.బొటానికల్ గార్డెన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ గార్డెన్ ను అన్ని విధాల ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు.ఇందుకోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.కొత్తగూడతో పాటు సమీప ప్రాంతంలో ఉన్న ప్రజలు,ఐటి కంపెనీలలో పనిచేస్తున్న వారి కోసం సైకిల్ ట్రాక్ ఉపయోగపడుతుందన్నారు.గార్డెన్‌ను మరింతగా ఆధునీకరించే చర్యల్లో భాగంగా తాము ముందుకు సాగుతామని నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు.మొక్కలకు నీటి సరఫరా కోసం తక్కువ ఖర్చుతో నీటి వసతి కోసం కృషిచేయనున్నామని,ఇందుకోసం ప్రైవేటుగా నీటిని కొనుగోలు చేయనున్నట్లు ఆయన వివరించారు.రోజుకు 1.5 లక్షల నీటి వినియోగం అవుతుందన్నాని,నీటి బల్క్ సరఫరా ద్వారా వచ్చే ఖర్చును తగ్గించే విధంగా ముందుకు సాగుతున్నామన్నారు.నీటి స్టోరేజి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.బొటానికల్ గార్డెన్‌లో సందర్శకుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను వివరించారు.ఇంకా ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ అండ్ ఎండి చందన్ మిశ్రా,గార్డెన్ ఎడి రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారత్ బౌలర్లపై ముప్పేట దాడికి శ్రీలంక వ్యూహం

నేడే భారత్-శ్రీలంక రెండో వన్డే



కొలంబో: భారత్ చేతిలో సొంతగడ్డపై వరుస పరాజయాలు చవిచూస్తున్న శ్రీలంక గురువారం జరగనున్న రెండో వన్డేలో టాప్-4 బ్యాట్స్‌మెన్ తొలుత భారత బౌలర్లపై ముప్పేట దాడి చేయాలని...అలా అయితేనే జట్టు మెరుగైన స్కోరు చేయగలదని శ్రీలంక కెప్టెన్ ఉపుల్ తరంగ సూచించాడు. తొలి వన్డేలో టీమిండియా బౌర్ల ధాటికి 216 పరుగులకే శ్రీలంక కుప్ప కూలిపోయిన విషయం తెలిసిందే. ఆదిలోనే శ్రీలంక టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్‌చెలరేగితే...భారతబౌలర్లు లయతప్పుతారనేది తరంగ వ్యూహం కావొచ్చు. జట్టు భారీ స్కోరు చేయాలంటే టాప్ ఆర్డర్‌లోని కనీసం నలుగురు బ్యాట్స్‌మెన్‌లు చెలరేగాలి. ఇందులో కనీసం ఒకరైనా శతకం సాధించాలి. గత 10-15 ఏళ్లుగా శ్రీలంక జట్టులో ఇదే తరహా దూకుడైన ఆటని చూశాం. బ్యాట్స్‌మెన్ క్రీజులో కుదురుకున్న తర్వాత....బ్యాట్ ఝుళిపించాలి. తొలి వన్డేని ఉదాహరణగా తీసుకుంటే... మ్యాచ్‌లోని 25 ఓవర్ల వరకు మెరుగైన స్థితిలోఉన్నాం. కానీ...తర్వాత చెత్తషాట్లతో వరుసగా వికెట్లు సమర్పించుకున్నాం. కనీసం ఒకరైనా.... మ్యాచ్‌లో వెన్నముక తరహా ఇన్నింగ్స్ ఆడాలి. అప్పుడే 280-300 స్కోరు చేయగలం అని తరంగ వివరించాడు.

బిసిసిఐ పెద్దలకు సుప్రీం షోకాజ్‌లు

న్యూఢిల్లీ: లోథా కమిటీ ప్రతిపాదించిన సంస్కరణలను బోర్డులో అమలు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్న బిసిసిఐ పెద్దలకి సుప్రీంకోర్టు బుధవారం మొట్టికాయలు వేసింది. బిసిసిఐ తాత్కాలిక అధ్యక్షుడు సికె ఖన్నా, సెక్రటరీ అమితాబ్ చౌదరి, కోశాధికారి అనిరుధ్ చౌదరి తీరుపై విచారణ సమయంలో ఆగ్రహం వ్యక్తం చేసి సర్వోన్నత న్యాయస్థానం వారికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ ముగ్గురూ సెప్టెంబర్ 19న కోర్టుకి హాజరై ఎందుకు సంస్కరణలు అమలు చేయలేదో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. బిసిసిఐ పాలకుల కోసం సుప్రీం కోర్టు ప్రత్యేకంగా నియమించిన పాలకుల కమిటీ...బోర్డు తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ ఆగస్టు 16న ఓ నివేదిక సమర్పించింది. సంస్కరణల అములకి అడ్డుపడుతున్న బిసిసిఐ పెద్దలని పదవుల నుంచి తప్పించాలని ఈ నివేదికలో కోరినట్లు సమాచారం. ఈ ఏడాది ఆరంభంలో ఇలానే లోథా సంస్కరణల అమలుకి అడ్డుపడుతున్నారనే కారణంగా అప్పటి బిసిసిఐ అధ్యక్షుడు అనురాగ్ ఠాకూర్, కార్యదర్శి అజయ్ షిర్కేలను సుప్రీంకోర్టు పదవుల నుంచి శాశ్వతంగా తప్పించింది.

ప్రపంచ ఛాంపియన్‌షిప్

ప్రీ క్వార్టర్స్‌కు చేరిన సైనా



గ్లాస్కో: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత షట్లర్లు దూసుకుపోతున్నారు. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో సైనా నెహ్వాల్ 21-11,21-12 స్కోర్‌తో స్విట్జర్లాండ్‌కు చెందిన సబ్రినా జాక్వెట్‌పై విజయం సాధించి ప్రీ క్వార్టర్స్ ఫైనల్లోకి ప్రవేశించింది. 33 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో తొలి గేమ్‌లో ఆరంభం నుంచి సైనా తన హవాని కొనసాగించింది. తొలి గేమ్‌ని 21-11తో సొంతం చేసుకున్న సైనా...రెండో గేమ్‌లో కూడా అదే దూకుడుని ప్రదర్శించి 21-12తో మ్యాచ్‌ని సొంతం చేసుకుంది. మరో మ్యాచ్‌లో సాయి ప్రణీత్ థ్రిల్లింగ్ విజయాన్ని నమోదు చేశాడు. రెండో రౌండ్‌లో సాయ ప్రణీత్...ఇండోనేషియా క్రీడాకారుడు ఆంటోని గింటింగ్‌పై 14-21, 21-18, 21-19తేడాతో విజయం సాధించి ప్రీ క్వార్టర్ ఫైనల్‌కు చేరాడు.

పోలీసులకు సచిన్ రూ.15లక్షల సాయం!



న్యూఢిల్లీ: భారత క్రికెట్ దిగ్గజం, ఎంపి సచిన్ టెండూల్కర్ మహారాష్ట్రలోని ఓ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కి ఆర్థిక సాయం చేశాడు. సంగ్లీ జిల్లాలోని ఈ ట్రైనింగ్ సెంటర్‌లో నీరు లేకపోవడంతో శిక్షణలో ఉన్న పోలీసులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నట్లుతెలుసుకున్న సచిన్... తన ఎంపి నిధుల నుంచి రూ.15లక్షలను వాటర్ సప్లై ప్రాజెక్టు కోసం కేటాయించారు. ఈ విషయాన్ని పోలీస్ ట్రైనింగ్ సెంటర్ అధికారి సంజయ్ బుధవారం వెల్లడించారు. ఈ వాటర్ సప్లై ప్రాజెక్టు కోసం నిధులు అందజేయాలని చాలా మంది సెలబ్రిటీలకి మేము లేఖ రాశాం. కానీ...ఎవరి నుంచి సానుకూలంగా స్పందన రాలేదు. అయితే...సచిన్ టెండూల్కర్ మా సమస్య విని వెంటనే రూ.15లక్షలను ఎంపి నిధుల నుంచి కేటాయించారు. మా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఎప్పటికీ టెండూల్కర్‌కు రుణ పడి ఉంటుంది. అని సంజయ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఏడాదిలోనే ముంబయి రోడ్లపై వర్షంలో కూడా విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు సచిన్ టెండూల్కర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

టీ20ల్లో ఎట్టకేలకు సెంచరీ బాదిన అఫ్రిది



ఇస్లామాబాద్: పాకిస్తాన్ మాజీ ఆల్ రౌండర్ షాహిద్ అఫ్రిదీ 37ఏళ్ల వయసులో టీ20ల్లో తొలి సెంచరీ సాధించాడు. టీ20 బ్లాస్ట్‌లో హాంప్‌షైర్ తరుపున ఆడుతున్న అఫ్రిదీ.. క్వార్టర్ ఫైనల్లో 42బంతుల్లో శతకం బాదాడు. 10 ఫోర్లు, 7 సిక్సర్లు బాదిన అఫ్రిది 43 బంతుల్లో 101 పరుగులు చేశాడు. దీంతో హాంప్‌షైర్ జట్టు 8వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసింది. ఇతర ఆటగాళ్లు కూడా రాణించడంతో 101 రన్స్ తేడాతో డెర్బిషైర్‌పై విజయం సాధించింది. ఈ సీజన్‌లో అఫ్రిదీ చేసిన శతకమే...టీ20 బ్లాస్ట్‌ల్లో ఫాస్టెస్ట్ సెంచరీ కావడం విశేషం. గత ఏడు ఇన్నింగ్స్‌ల్లో 50 పరుగులు మాత్రమే చేసిన అఫ్రిదీ...క్వార్టర్ ఫైనల్లో సెంచరీ చేసి టచ్‌లోకి వచ్చాడు. ఈ మ్యాచ్‌లో 7 సిక్సర్లు బాదిన అఫ్రిదీ టీ20ల్లో 200 సిక్సర్లు కొట్టిన తొలి పాకిస్తానీ ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పాడు. టీ20ల్లో అత్యధికంగా సిక్సర్లు బాదిన ఆటగాడు క్రిస్ గేల్ అనే సంగతి తెలిసిందే. ఈ విండీస్ ప్లేయర్ టీ20ల్లో 752 సిక్సర్లు బాదాడు. టీ20ల్లో సెంచరీ చేయడానికి అఫ్రిధీ 222 ఇన్నింగ్స్‌లు ఆడాల్సి వచ్చింది. శతకం బాదడానికి ఇంత సుదీర్ఘ కాలం వేచి చూసిన ఆటగాడు అఫ్రిదీ మాత్రమే. 42బంతుల్లో సెంచరీ చేసిన షాహిద్... టీ20ల్లో పాకిస్తాన్ తరుపున రెండో ఫాస్టెస్ట్ సెంచరీని నమోదు చేశాడు. అహ్మాద్ షెహజాజ్ గతంలో 40 బంతుల్లో శతకం బాదాడు. టీ20ల్లో సెంచరీ సాధించిన పెద్ద వయస్కుడైన పాకిస్తానీ ప్లేయర్ అఫ్రిదీనే. ఓవరాల్‌గా ఆరోఆటగాడు కాలింగ్‌వుడ్ 41ఏళ్లవయసులో శతకం బాదాడు.

దబాంగ్ ఢిల్లీపై హార్యానా స్టీలర్స్ విజయం

లక్నో: ప్రో కబడ్డీ ఐదో సీజన్‌లో భాగంగా బుధవారం హార్యానా స్టీలర్స్-దబాంగ్ ఢిల్లీ కెసి జట్ల మధ్య జరిగిన పోరులో ఢిల్లీ జట్టుపై హార్యానా జట్టు 27-25తేడాతో విజయం సాధించింది. హార్యానా జట్టులో దీపక్ కుమార్ దహియా అత్యధికంగా 7 పాయింట్లు సాధించగా...ఢిల్లీ జట్టులో అబోల్‌ఫజల్ అత్యధికంగా 8పాయింట్లు సాధించాడు. హార్యానా జట్టు 16 రైడ్ పాయింట్లు, 8 టాకిల్ పాయింట్లు, 2 ఆల్ అవుట్ పాయింట్లు, ఒక అదనపు పాయింట్ సాధించగా...ఢిల్లీ జట్లు 14 రైడ్ పాయింట్లు, 9 టాకిల్ పాయింట్లు, 2 ఆల్ అవుట్ పాయింట్లు సాధించింది. మ్యాచ్ తొలి అర్ధభాగంలో హార్యానా స్టీలర్స్ జట్టు 17పాయింట్లు, మలి అర్ధభాగంలో 10 పాయింట్లు సాధించగా....ఢిల్లీ దబాంగ్ కెసి జట్లు మ్యాచ్ తొలి అర్ధభాగంలో 9పాయింట్లు, మలి అర్ధభాగంలో 16 పాయింట్లు సాధించడంతో 2 పాయింట్ల తేడాతో హార్యానా జట్టు విజయం సాధించింది.

అర్జున అవార్డు నా బాధ్యతను మరింత పెంచింది : పుజారా



న్యూఢిల్లీ: క్రీడా రంగంలో అద్భుత ప్రదర్శన కనబరిచినందుకు కేంద్ర ప్రభుత్వం క్రికెటర్ ఛటేశ్వర పుజారాకు అర్జున అవార్డు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు ద్వారా నాకు గొప్ప గౌరవం దక్కింది. అంతేకాదు నా బాధ్యతను మరింత పెంచింది. కష్టపడేవారికి తగిన గౌరవం దక్కుతుందని మరోసారి రుజువైంది. మరింత కష్టపడుతూ భవిష్యత్తులో రాణించే దిశగా ఈ అవార్డు నాకు ప్రేరణ కలిగించిందని పుజారా అన్నారు. ఇటీవల భారత్-శ్రీలంక మధ్య జరిగిన మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో పుజారా 309 పరుగులు సాధించిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన మాట్లాడుతూ గత ఏడాదిన్నరగా టెస్టుల్లో నా ప్రదర్శన పట్ల సంతృప్తి కరంగా ఉంది. భవిష్యత్తులోనూ ఇలానే కొనసాగాలని అనుకుంటున్నాను. 2015లో శ్రీలంకలో ఆడిన అనుభవం ఇప్పుడు కలిసి వచ్చింది. ఈ సిరీస్‌కి ముందు దేశవాళీ క్రికెట్ ఆడాను. అది కూడా ఉపయోగపడింది. ప్రస్తుత భారత టెస్టు క్రికెట్ జట్టు బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ఎంతో పటిష్టంగా ఉంది అని తెలిపారు. ఇప్పటివరకు 51 టెస్టులాడిన పుజారా 85 ఇన్నింగ్స్‌ల్లో 4,107 పరుగులు సాధించాడు. ఇందులో 13శతకాలు, 15 అర్ధశతకాలు ఉన్నాయి.

పర్యావరణం పరిరక్షించేలా బొటానిల్ గార్డెన్ కొత్త సొగసులు

సరికొత్త హంగులతో ప్రణాళిక సిద్ధం

హైదరాబాద్,ఆగస్టు 23 ప్రభాతవార్త: నగరంలోని కొత్తగూడకు చెందిన రిజర్వే అటవీ ప్రాంతంలోని బొటానికల్ గార్డెన్‌ను పర్యావరణ పరిరక్షణలో భాగంగా కొత్త సొగసులు సంతరించుకోబోతుంది. తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ-పర్యాటక రంగంలో కూడా ప్రవేశించింది.ప్రయివేటు వ్యక్తల భాగస్వామ్యంతో అటవీ,అటవీ యేతర భూభాగాల్లో పర్యాటకులకు అవసరమైన వసతులు కలుగజేసి పర్యావరణం,అడవులు,వన్యప్రాణుల సంరక్షణ పట్ల అవగాహణ కలుగజేసి ఆ దిశగా ప్రజలను ఆకర్షించే విధంగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఆ దిశగా అడుగులు వేస్తుంది.ఈ నేపథ్యంలో ప్రయివేటు వ్యక్తుల పెట్టుబడులతో పాటు అటవీ అభివృద్ధి సంస్థ కొత్త ప్రాజెక్టులను చేపట్టి పర్యాటకులకు కాలుష్య రహితమైన వాతావరణంలో ఆహ్లాదంతో పాటు విజ్ఞానాన్ని,అటవీ సంపదను సంరక్షించుకునే విధంగా అవగాహణ కలుగజేస్తూ నిధులు వెచ్చించి సౌకర్యాలు అందజేయడానికి ప్రణాళిక సిద్ధమైంది.ప్రస్తుతం కొత్తగూడ రిజర్వు ఫారెస్టు ప్రాంతం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ ఆధీనంలో 274 ఎకరాల మేరకు విస్తరించి ఉంది.దీన్ని నగరంతో వివిధ ప్రాంతాలకు చెందిన వారు సందర్శిస్తుంటారు.ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలతో పాటు వాకర్లతో అనునిత్యం బొటానికల్ గార్డెన్ సందడిగా ఉంటుంది.ఆర్యోగ్యాన్ని పరిరక్షణ కోసం ప్రజలు ఈ బొటానిల్ గార్డెన్ ఎంతగానో ఉపయోగపడుతుంది.

భారత ప్రభుత్వ అనుమతితో మరింత అభివృద్ధి

బొటానికల్ గార్డెన్‌ను మరింత అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం అటవీ పర్యావరణ శాఖ అనుమతినిచ్చింది.దీంతో పర్యావరణ పరిరక్షణ కోసం అధికారులు పలు కార్యాక్రమాలను చేపట్టనున్నారు.డక్కన్ పీఠభూమిగా పేరుగాంచిన కొత్తగూడ రిజర్వు ఏరియాలో ఉన్న బొటానికల్ గార్డెన్‌లో వేప,మద్ది,టేకు,తుమ్మ,తంగేడు మొక్కలతో పాటు ఇతర వృక్షజాతులు కూడా ఉన్నాయి.అడవి పందులు,నెమళ్లు,పాములు,కుందేళ్లు మొదలైన వన్యప్రాణులు,అనేక పక్షి జాతులు బొటానికల్ గార్డెన్‌లో ఉన్నాయి.మాధాపూర్ హై టెక్ సిటీ సమీపంలో ముంబయి ప్రధాన జాతీయ రహదారిపై ఉన్న ఈ గార్డెన్‌లో వర్షపాతం తక్కువగా ఉండటం,అత్యధికంగా జీవ సంబందమైన తాకిడి వంటి కారణాలతో కొన్ని వృక్ష జాతులు అంతరించిపోయాయి.కాగా పర్యావరణ-పర్యాటక ప్రాంతాలకు చెందిన అనువంశిక సంస్కృతిని కాపాడటంపై అవగాహణ శిబిరాలను నిర్వహించనున్నారు. సందర్శకులకు విజ్ఞానంతో పాటు వినోదము కూడా కల్పించే ఏర్పాట్లు చేస్తున్నారు.గార్డెన్‌లో పాలపిట్ట సైక్లింగ్ పార్క్ అభివృద్ధి కోసం కూడా వివిధ కార్యాక్రమాలను చేపట్టారు.సౌర శక్తి ద్వారా విద్యుత్ ఉత్పాదన...ఇంటర్ ప్రిటేషన్ సెంటర్ తో కూడి ఉన్న దృశ్య శ్రవణ కేంద్రం యొక్క షెడ్ వద్ద సౌర విద్యుత్ కోసం సౌర పలకాలు ఏర్పాటు చేయనున్నారు.దీని వల్ల బొటానికల్ గార్డెన్‌కు అవసరమైన విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు సందర్శకులకు సహజ సిద్ధమైన విద్యుత్ ఉత్పాదన పైన అవగాహణ కలుగుతుంది.భవిష్యత్తులో వృద్ధులు,దివ్యాంగుల సౌకర్యార్థం బ్యాటరీతో నడిచే వాహనాలను పార్కులో ప్రవేశపెట్టనున్నారు.3-డి నమూనాలు,కరపత్రాలు,పోస్టర్లు,స్టిక్కర్లతో చిన్నారులకు వన్యప్రాణులు,నేషనల్ పార్కులపై అవగాహణ కల్పిస్తారని టిఎస్ ఎఫ్‌డిసి చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి,ఎగ్జిక్యూటివ్ చైర్మన్ అండ్ ఎండి చందన్ మిశ్రా పేర్కొన్నారు.

విద్యార్థులు,సందర్శకులు ఎల్‌సిడి సౌకర్యం

అటవీ సంపద,వన్యప్రాణుల సంరక్షణ ప్రాముఖ్యత గురించి పాఠశాల విద్యార్థులకు,సందర్శకులకు ఎల్‌సిడి సౌకర్యం కల్పించనున్నారు. ఇందుకోసం వీడియో హాలును నిర్మించనున్నారు. పురణాలు,అంతరిక్షంలోని గ్రహాలు,ప్రాచీన విజ్ఞానాన్ని దృష్టిలోఉంచుకుని విశిష్టమైన పవిత్ర వృక్షాలతో పంచవటి వనం ఏరా ్పటుకు అధికారులు సమాయాత్తమవుతున్నారు.ఇక రోజ్ గార్డెన్,మూలికా వనం,సీతాకోకల వనం,ఎడారి వనాలను అభివృద్ధి చేయనున్నారు.సందర్శకులకు పచ్చిన బయళ్లను కూడా సిద్ధం చేసి సేవలందిస్తారు.కాటేజిలు,గుడారాలను కూడా భారత హరిత నిర్మాణం అనుసరించి నిర్మించనున్నారు.గిరిజనులు సేకరంచిన అటవీ ఉత్పత్తులతో తయారు చేసే ఔషదాలను,కళారూపాలను ప్రదర్శన,విక్రయానికై సదుపాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.బొటానిక్ గార్డెన్‌లో సందర్శకులకు వీలుగా చిన్న నీటి నిలువ కుంట నిర్మాణాన్ని తగురీతిలో చర్యలు తీసుకుని గతంలో ఉన్న బోటింగ్ సదుపాయాన్ని పునరుద్ధరించనున్నారు.ప్రస్తుతం క్షీణ దశలో ఉన్న పిల్లలపార్కును తొలగించి సందర్శకులు, విద్యార్థుల సంఖ్యను దృష్టిలో ఆధునీకరించనున్నారు.

వ్యక్తిగత కారణాలతో యుఎస్ ఓపెన్‌కు

అజరెంకా దూరం



సిడ్నీ: మాజీ నంబర్‌వన్, రెండు సార్లు ఆస్ట్రేలియన్ ఓపెన్ మహిళల గ్రాండ్ స్లామ్ సింగిల్స్ టైటిల్ విజేత విక్టోరియా అజరెండా (బెలారస్) ఆగస్టు 28 నుంచి ఆరంభమయ్యే యుఎస్ ఓపెన్ నుంచి తప్పుకుంది. గతేడాది డిఎంర్‌లో అజరెంకాకు బాబు జన్మించిన సంగతి తెలిసిందే. వింబుల్డన్ టోర్నీ అనంతరం ఆమె తన బాయ్ ఫ్రెండ్ బిల్లీ మెక్‌కీగ్ నుంచి విడిపోయింది. అయితే ఇప్పుడు కుమారుడు సంరక్షణ విషయంలో ఆమె మాజీ బాయ్‌ఫ్రెండ్ మధ్య వివాదం నడుస్తోంది. దీంతో కొని ్న న్యాయపరమైన సమస్యలను పరిష్కరించుకునే నేపథ్యంలో యూఎస్ ఓపెన్‌లో ఆడటం లేదని అజెరంకా ట్విట్టర్‌లో పేర్కొంది. ఈ ఏడాది జూన్‌లో అజరెంకా తిరిగి కోర్టులో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం అజరెంకా 204వ ర్యాంకులో కొనసాగుతోంది. యుఎస్ ఓపెన్‌లో అజరెంకాతో పాటు మొదటి బిడ్డకు జన్మనిచ్చేందుకు సిద్ధంగా ఉన్న సెరెనా విలియమ్స్ తప్పుకుంది. మరోవైపు పురుషుల సింగిల్స్ విభాగానికి వస్తే గాయాల కారణంగా టాప్-10లోని ముగ్గురు క్రీడాకారులు యుఎస్ ఓపెన్ నుంచి తప్పుకున్నారు.

ఆటగాళ్లలో ఆత్మస్థైర్యం కనిపించడం లేదు : జయవర్ధనే

పల్లెకెలె: ఓటమి భయమే శ్రీలంక క్రికెట్ జట్టు వరుస వైఫల్యాలకు కారణమని మాజీ క్రికెటర్ మహేల జయవర్ధనే అన్నారు. టీమిండియా టెస్టుల్లో వైట్‌వాష్‌కు ముందే వన్డే సిరీస్‌లో పసికూన జింబాబ్వే చేతిలో లంకేయులు 2-3 తేడాతో ఓడిపోయిన సంగతి తెలిసిందే. దంబుల్లా వన్డేలో భారీ స్కోరు చేసేలా కనిపించిన ఆతిథ్య బృందం 216 స్కోరు వద్దే కుప్పకూలింది. జట్టు ఆత్మ విశ్వాసం సన్నగిల్లింది. ఓటమి భయం పెరిగింది. ఆటగాళ్లు ఆత్మస్థైర్యంతో కనిపించడంలేదు. మధ్యలోనే చాప చుట్టేస్తున్నారు. త్వరగా దీనికి పరిష్కారం కనుక్కోవాలి. టెస్టు సిరీస్ ప్రదర్శన పట్ల వారంతా నిరాశలో ఉన్నారు. నంబర్ వన్ జట్టుతో తమను తాము నిరూపించుకోవడం లంక ఆటగాళ్లకు సవాలే అని జయవర్ధనే అన్నారు.

కెప్టెన్సీకి డివిలియర్స్ గుడ్‌బై



దక్షిణాఫ్రికా హిట్టర్ ఎబి డివిలియర్స్ వన్డే జట్టు కెప్టెన్సీ బాధ్యతల నుంచి అనూహ్యంగా బుధవారం తప్పుకున్నాడు. ఇటీవల ముగిసిన ఇంగ్లాండ్ పర్యటనతో పాటు ఛాంపియన్స్ ట్రోఫీలోనూ దక్షిణాఫ్రికా పేలవ ప్రదర్శనతో నిరాశపరిచింది. ఫిట్‌నెస్, గాయాల కారణంగా టెస్టు ఫార్మట్‌కి డివిలియర్స్ ఏడాది నుంచి దూరంగా ఉంటున్నాడు. గత కొన్ని నెలలుగా తన కెరీర్‌గురించి ఏవేవో వార్తలు రాస్తున్నారని... కానీ...నిర్ణయం తీసుకోవడానికి ఇదే సరైన సమయమని తాను భావిస్తున్నట్లు డివిలియర్స వెల్లడించారు. ఏడాది నుంచి నేను చాలా చాధ్యతలు తీసుకున్నాను. దీనివల్ల మానసికంగా, శారీరకంగా చాలా అలసిపోయాను. 2004 నుంచి మూడు ఫార్మట్లలోనూ సుదీర్ఘకాలంగా ఎడతెరపిలేని క్రికెట్ ఆడాను. ఇప్పుడు నాకు బంగారంలాంటి ఇద్దరు పిల్లలున్నారు. నా భార్య,పిల్లలతో ప్రశాంతంగా సమయం గడపాలని ఆశిస్తున్నా. దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డుతో నా కెరీర్ గురించి చర్చించాను. మరికొంత కాలం క్రికెట్‌ఆడతాను.

గత ఆరేళ్లుగా దక్షిణాఫ్రికా జట్టుకి కెప్టెన్‌గా పనిచేయడం గౌర వంగా భావిస్తున్నాను. టీ20, టెస్టుల్లో డుప్లెసిస్ ఇప్పటికే మెరుగైన కెప్టెన్‌గా నిరూపించుకు న్నాడు. అతనికి ఇవ్వకుండా ఒకవేళ కొత్త వ్యక్తిని వన్డే కెప్టెన్‌గా నియమించినా నా వంతు సహకారం అందిస్తా అని డివిలియర్స్ స్పష్టం చేశారు.

పెన్నాలో అడుగంటిన భూగర్భజలాలు

తగ్గిన వరిసాగు విస్తీర్ణం

తాడిపత్రి, ఆగస్టు 23 ప్రభాతవార్త: అనంతపురం జిల్లా పామిడి, శింగనమల, పెద్దపప్పూరు, తాడిపత్రి మండలాల పెన్నాపరివాహక ప్రాంత పరిధిలో భూగర్భజలాలు అడుగంటడంతో ఖరీఫ్‌లో బోరుబావుల కిందసాగుచేసే వరి పంట విస్తీర్ణం వేల ఎకరాల నుండి వందల ఎకరాల్లోకి పడిపోయింది. వివరాలు ఇలా వున్నాయి. జిల్లాలో పెన్నా పరివాహక ప్రాంతంలో పెన్నానదికి ఇరువైపులా రైతులు తమ పొలాల్లో బోరుబావులు వేసుకుని రబీలో వరి పంటను సాగుచేస్తుంటారు. ప్రతి మండలంలో దాదాపు వెయ్యి ఎకరాలకు పైగా బోర్ల కింద వరి పంటను సాగుచేస్తారు. పెన్నానది ప్రవహించక దాదాపు 6 సంవత్సరాలు కావస్తుండడంతో వున్న ఇసుకను అక్రమంగా రవాణా చేయడంతో పెన్నా నదిలో భూగర్భజలాలు అడుగంటిపోయాయి. అరకొరగా పడిన వర్షాలకు వచ్చిన నీరు భూమిలోకి ఇంకిపోకుండా ప్రవహించడంతో రైతుల కష్టాలు రెట్టింపుఅయ్యాయి. తాడిపత్రి మండలంలోని కోమలి, పెద్దపొలమడ, చిన్నపొలమడ, ఇగుడూరు, గంగాదేవిపల్లి, నందలపాడు, సజ్జలదిన్నె, హుసేనాపురం, వీరాపురం, వెలమకూరు, బోడాయిపల్లి, ఆలూరు, బొందలదిన్నె, వంగనూరు, అక్కన్నపల్లి గ్రామాల్లో ఎక్కువగా వరి సాగుచేస్తుంటారు. గతంలో పెన్నానదిలో నీరు సమృద్ధిగా వుండడంతో వేల ఎకరాల్లో వరి పంటను సాగుచేస్తుండేవారు. ప్రస్తుతం నది పూర్తిగా ప్రవహించకపోవడంతో తాడిపత్రి నుండి బొందలదిన్నె వరకు నదిని పూర్తిగా ఆక్రమించి పొలాలుగా సాగుచేసుకుంటున్నారు. పెన్నానది వంకలాగ దర్శనమిస్తోంది. రెవెన్యూ అధికారులు పలుమార్లు నోటీసులు పంపినీ ఖాతరు చేయడం లేదు. బొందలదిన్నెలో 180 ఎకరాల్లో సాగుచేసే రైతులు కేవలం 6 ఎకరాల్లో మాత్రమే ఈ ఏడాది సాగుచేస్తున్నారు రైతులు చేసేదేమి లేక వర్షం కోసం ఎదురుచూస్తూ పూజలు, భజనలు చేస్తూ వరుణదేవున్ని ప్రార్థిస్తున్నారు. పెన్నానది పరివాహక ప్రాంతంలో తాగడానికి కూడా నీరు లభ్యంకావడంలేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.